Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 131 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ సోమవారం 19-05-2025 పేజీలు :12 వెల : 2/-

## తెలుగు రాష్ట్రాల్లో జూన్ 1 నుంచి సినిమా థియేటర్లు బంద్...!



- అద్దె పద్ధతిలో థియేటర్లు నడపలేమని డిస్ట్రిబ్యూటర్లు స్పష్టీకరణ
- వసూళ్లలో వాటా (పర్సంటేజీ) విధానం అమలు చేయాలని డిమాండ్
- దిల్ రాజు, సురేష్ బాబుతో తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో ఎగ్జిబిటర్ల భేటీ
- నిర్మాతలకు లేఖ ద్వారా తమ నిర్ణయం తెలియజేయాలని తీర్మానం

**హైదరాబాద్:** తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని సినిమా ఎగ్జిబిటర్లు సంచలన నిర్ణయం తీసుకున్నారు. జూన్ 1వ తేదీ నుంచి థియేటర్లను నిరవధికంగా మూసివేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ప్రస్తుతమున్న అద్దె (రెంటల్) పద్ధతిలో థియేటర్లను నడపడం తమకు సాధ్యం కావడం లేదని, కేవలం సినిమా వసూళ్లలో వాటా

మిగతా 2లో

## భారత సైన్యానికి కీలక అధికారాలు అప్పగించిన కేంద్ర ప్రభుత్వం



2లో

- త్రివిధ దళాలకు అత్యవసర ఆయుధ కొనుగోలు అధికారాల మంజూరు సుమారు రూ.40,000 కోట్ల బడ్జెట్‌కు రక్షణ కొనుగోళ్ల మండలి ఆమోదం
- ఆయుధ నిల్వల భర్తీ, ఆధునిక ఆయుధాల సమీకరణే ప్రధాన లక్ష్యం పాక్‌తో ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్‌లో వ్యూహాత్మక విరామం నేపథ్యంలో ఈ నిర్ణయం
- 40 రోజుల్లో ఒప్పందాలు ఖరారు, ఏడాదిలోగా ఆయుధాల డెలివరీ పూర్తి

# ఘోర ప్రమాదం!



మంటల బారి నుంచి తన కన్నబిడ్డలను కాపాడుకునేందుకు ఓ తల్లి చివరిశ్వాస వరకు వారిని తన కౌగిలిలోనే పొదివిపట్టుకుంది. ఆ చివరి ఆలింగనంలోనే ఆ తల్లి, బిడ్డలు సజీవదహనమయ్యారు. హైదరాబాద్‌లోని చారిత్రక చార్మినార్ సమీపంలో రద్దీగా ఉండే మార్కెట్ ప్రాంతంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో వెలుగుచూసిన ఈ హృదయవిదారక దృశ్యం ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది. ఈ పెను విషాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17 మంది అగ్నికి ఆహుతయ్యారు, వీరిలో ఎనిమిది మంది చిన్నారులు, ఐదుగురు మహిళలు ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యల్లో పాల్గొన్న గాజుల వ్యాపారి జాహిద్, ఆ భయానక దృశ్యాన్ని వివరిస్తూ తీవ్ర ఆవేదనకు గురయ్యారు. "మంటలు ఎగిసిపడుతుండగానే మేము లోపలికి వెళ్లాం. ఒక గదిలో, ఆ తల్లి తన పిల్లలను మంటల నుంచి కాపాడేందుకు గట్టిగా హత్తుకుని ఉంది. ఆ కౌగిలిలోనే వారు కాలిపోయి కనిపించారు. ఆ దృశ్యం మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది" అని జాహిద్ కన్నీటిపర్యంతమయ్యారు. తాము 13 మందిని బయటకు తీసుకువచ్చామని, అయితే దట్టమైన పొగ కారణంగా ఏమీ కనిపించలేదని, గోడ పగలగొట్టి లోపలికి వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. చాలా మంది మంటల్లో కాలిపోగా, మరికొందరు పొగతో ఊపిరాడక మరణించారని ఆయన వివరించారు.

- చార్మినార్ సమీపంలో భవనంలో అగ్నిప్రమాదం, 17 మంది దుర్మరణం
- మృతుల్లో ఎనిమిది మంది చిన్నారులు ఉండటంతో తీవ్ర విషాదం
- హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో తరచూ అగ్ని ప్రమాదాలు
- ప్రమాదాల తర్వాత అధికారుల హామీలు నీటిమూటలేనని విమర్శలు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి, కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్

హైదరాబాద్ నగరంలో మరో పెను విషాదం చోటుచేసుకుంది. చారిత్రక చార్మినార్‌కు సమీపంలోని గుల్జార్ హౌజ్‌లో ఆదివారం ఉదయం ఓ భవనంలో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇటీవలి కాలంలో నగరంలో జరిగిన అతి పెద్ద అగ్ని ప్రమాదాల్లో ఇది ఒకటిగా నిలిచింది. ఈ దుర్ఘటన బహుళ అంతస్తుల భవనాల్లో అగ్నిమాపక భద్రతా ప్రమాణాల లోపాన్ని, అధికారుల నిర్లక్ష్యాన్ని మరోసారి కళ్ళకు కట్టింది.

**చిన్నారులు సహా 17 మంది సజీవ దహనం**

ఆదివారం ఉదయం గుల్జార్ హౌజ్‌లోని ఓ రెండంతస్తుల (Go2) భవనంలో అగ్ని ప్రమాదం సంభవించింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. మృతుల్లో ఎనిమిది మంది చిన్నారులు ఉండటం అందరినీ కలచివేసింది. ఇలాంటి అనేక ప్రమాదాల్లో మాదిరిగానే, ఈ భవనంలో కూడా గ్రౌండ్ ఫ్లోర్‌లో దుకాణాలు ఉండగా, పై అంతస్తుల్లో కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ విషాద ఘటనకు కేవలం రెండు రోజుల ముందు, చార్మినార్‌కు దగ్గరలోనే ఉన్న అఫ్జల్‌గంజ్‌లోని ఓ మూడంతస్తుల (Go3) భవనంలో కూడా అగ్ని ప్రమాదం సంభవించింది. అక్కడ కూడా కింద దుకాణాలు, పైన నివాసాలు ఉన్నాయి. అదృష్టవశాత్తూ, అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి ఎనిమిది మందిని, అందులో ఓ పసికందును కూడా సురక్షితంగా కాపాడటంతో ప్రాణ నష్టం తప్పింది. అది కూడా షార్ట్ సర్క్యూట్ వల్లే జరిగిందని అనుమానిస్తున్నారు.

**నగరంలో ఆగని అగ్నికీలలు..!**

హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలతో పాటు శివారు ప్రాంతాల్లో ఇటీవలి సంవత్సరాలలో వరుస అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రతి ప్రమాదం జరిగిన తర్వాత, అగ్నిమాపక భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై, నివాస ప్రాంతాల్లో అక్రమంగా వాణిజ్య సంస్థలు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రకటనలు గుప్పిస్తున్నప్పటికీ, పరిస్థితిలో మార్పు రావడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ఏడాది జూలైలో జియాగూడ ప్రాంతంలోని ఓ బహుళ అంతస్తుల భవనంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 10 ఏళ్ల బాలిక మృతి చెందగా, మరో ఐదుగురు గాయపడ్డారు. గ్రౌండ్ ఫ్లోర్‌లోని

మిగతా 2లో



## ఇజ్రాయెల్ దాడిలో 103 మంది బలి

**ఇజ్రాయెల్ :** దీర్ఘకాలిక దాడుల పీడిత గాజా స్ట్రిప్ మరోసారి ఇజ్రాయెల్ భీకర దాడులతో తల్లడిల్లింది. ఆదివారం తెల్లవారుజామున ఇజ్రాయెల్ సేనలు తమ సుదీర్ఘకాలపు టార్గెట్ ఖాన్‌యూనిస్‌పై జరిపిన దాడులలో కనీసం 103 మంది వరకూ దుర్మరణం చెందారు. పలు ఆసుపత్రులకు క్షతగాత్రులు రావడం, చికిత్స పొందుతూ వీరిలో కొందరు మృతి చెందడం జరిగిందని స్థానిక అధికారులు తెలిపారు. దాడుల క్రమంలో తమ టార్గెట్లు ఏమిటనేది కూడా గుర్తించనంత విచక్షణారహితంగా ఇజ్రాయెల్ ఇటీవలి కాలంలో వరుసగా వైమానిక ఇతరత్రా దాడులకు దిగుతోంది. ఈ క్రమంలో సాధారణ పౌరులు బాధితులు అవుతున్నారు. ప్రత్యేకించి ఉత్తర గాజాలో ఆదివారం పలు ప్రాంతాలు గాయాలతో తల్లడిల్లుతూ , సరైన చికిత్స లేకుండా రోదిస్తూ ఉన్న పౌరులు, అనేక ప్రాంతాలలో భౌతిక కాయాలు దిక్కులేకుండా పడి ఉన్నాయి. దీనితో ఈ అమానుష యుద్ధ పరిస్థితి నుంచి తమకు విముక్తి ఎప్పుడని జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ

మిగతా 2లో

## కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి కెసిఆర్ భరోసా



**హైదరాబాద్:** ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఉద్యమ అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి బిఆర్‌ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు తన సహాయాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. కిష్టయ్య కుమార్తె ప్రియాంక చదువుకు కెసిఆర్ ఆర్థిక సాయం అందిస్తున్నారు. వైద్యవిద్యలో ఆసక్తికనబరిచిన ప్రియాంకను ఇప్పటికే కెసిఆర్ ఎంబిబిఎస్ చదివించారు. ఎంబిబిఎస్ పూర్తిచేసుకుని పి.జి చేస్తున్న డా. ప్రియాంక చదువుకు కావలసిన ఆర్థిక సాయాన్ని కిష్టయ్య భార్యా పిల్లలకు కెసిఆర్ అందజేశారు. ఈ మేరకు ఆదివారం నాడు బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్‌ను ఎర్రవెల్లి నివాసంలో అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య

మిగతా 2లో

## మందు బాబులకు బిగ్ షాక్..

- భారీగా పెరిగిన మద్యం ధరలు..



2లో

## పేలుళ్లకు కుట్ర భగ్నం.. ఇద్దరి అరెస్టు



2లో



## తెలంగాణను ఈ విధంగా నెంబర్ వన్ చేయాలని చూస్తున్నారా?

- బీర్లు, బార్లను నమ్ముకొని కాంగ్రెస్ పాలన: హరీశ్
- ఎక్సైజ్ ఆదాయంలో 'తెలంగాణ రైజింగ్' ఇదేనా అని నిలదీత
- మద్యం ధరలు పెంచి ఖజానా నింపుకోవడమేనా మార్పు? అంటూ ఫైర్

2లో

# ఘోర ప్రమాదం!




ఫర్నిచర్ గోడౌన్‌లో చెలరేగిన మంటలు మూడు అంతస్తులకు వ్యాపించాయి.నవంబర్ 2023లో, హైదరాబాద్ నగర నడిబొడ్డున ఉన్న నాంపల్లిలోని ఓ భవనంలో సంభవించిన అగ్ని ప్రమాదంలో పది మంది మరణించగా, 12 మంది గాయపడ్డారు. ఎయిర్ కూలర్ల ఫైబర్ బాడీల తయారీకి ఉపయోగించే రసాయనాలను నిల్వ ఉంచిన గ్రౌండ్ ఫ్లోర్‌లో మంటలు మొదలయ్యాయి. పై మూడు అంతస్తులలో అద్దెకు ఉంటున్న ఆరు కుటుంబాలు మంటల్లో చిక్కుకున్నాయి.మార్చి 2023లో సికింద్రాబాద్‌లోని ప్రసిద్ధ స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో ఆరుగురు మరణించారు. కాంప్లెక్స్‌లోని 5వ అంతస్తులో మంటలు చెలరేగడంతో 13 మంది చిక్కుకుపోయారు. ఏడుగురిని కాపాడగలిగినప్పటికీ, నలుగురు మహిళలతో సహా ఆరుగురు పొగ పీల్చడం వల్ల ఊపిరాడక మృతి చెందారు.

జనవరి 2023లో సికింద్రాబాద్ మినిస్టర్స్ రోడ్‌లోని నల్లగుట్ట వద్ద ఓ బట్టల దుకాణంలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో ముగ్గురు కార్మికులు సజీవ దహనమయ్యారు. ఆరంతస్తుల వాణిజ్య భవనంలో రెండు రోజుల పాటు మంటలు చెలరేగాయి. భవనం బలహీనపడటంతో మున్సిపల్ అధికారులు తర్వాత దాన్ని కూల్చివేశారు. సెప్టెంబర్ 2022లో సికింద్రాబాద్‌లోని ఓ బహుళ అంతస్తుల కాంప్లెక్స్‌లోని హోటల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందగా, తొమ్మిది మంది గాయపడ్డారు. పాస్‌పోర్ట్ ఆఫీస్ సమీపంలోని ఐదంతస్తుల భవనం బేస్‌మెంట్‌లో ఉన్న ఈ-బైక్ షోరూంలో పేలుడు సంభవించడంతో రూబీ ప్రైడ్ లగ్జరీ హోటల్‌ను మంటలు చుట్టుముట్టాయి.

మార్చి 2022లో సికింద్రాబాద్‌లోని ఓ స్క్రాప్ గిడ్డంగిలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో బీహార్‌కు చెందిన పదకొండు మంది వలస కార్మికులు సజీవ దహనమయ్యారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో స్క్రాప్ మెటీరియల్ నిల్వ చేయగా, మొదటి అంతస్తులోని గదుల్లో కార్మికులు నిద్రిస్తున్నారు.

**హామీలు నీటిమూటలేనా?**

వరుస ప్రమాదాల నేపథ్యంలో, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం బహుళ అంతస్తుల భవనాల్లోని సెల్లార్లు లేదా గ్రౌండ్ ఫ్లోర్లలో అక్రమంగా దుకాణాలు, గోదాములు, వ్యాపార సంస్థలు నడుపుతున్న వారిపై, అగ్నిమాపక భద్రతా నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. అయినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి మారలేదని తాజా ఘటన నిరూపిస్తోంది.ఆదివారం నాటి దుర్ఘటన స్థలాన్ని సందర్శించిన రాజకీయ నాయకులు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. సికింద్రాబాద్ ఎంపీ, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ, అగ్ని ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అగ్నిమాపక భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించేలా చూడాలని పోలీస్, అగ్నిమాపక సేవలు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ), విద్యుత్ శాఖలను ఆయన కోరారు. నగరంలో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలుపరిచి, భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు

**ప్రాణాలు తీసిన మృత్యు దారి.. 17 మంది మృతులు వీరే..**

చార్మినార్ సమీపంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఏకంగా 17 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక బిల్డింగ్‌లో ప్రమాదం జరిగితే ఇన్ని ప్రాణాలు బలవ్వాల్సిందేనా.. బయటకు వచ్చే సరైన మార్గం లేకే వారంతా ప్రాణాలు కోల్పోయారా అంటే అవుననే అంటున్నాయి అక్కడి పరిస్థితులు..

చార్మినార్ సమీపంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఏకంగా 17 మంది ప్రాణాలు కోల్పోయారు. చార్మినార్‌కి దగ్గర గుల్జార్ హౌస్‌కి సమీపంలో ఉన్న భవనంలో ఈ ప్రమాదం జరిగింది. మృతుల్లో ఎనిమిది మంది చిన్నారులున్నారు.. వారిలో ఏడాదిన్నర చిన్నారి, ఏడేళ్ల చిన్నారి, నాలుగేళ్ల పిల్లలు ఆరుగురు ఉన్నారు. అయితే.. ఆ బిల్డింగ్‌కు వెళ్లడానికి ఒక సొరంగం నుంచి వెళ్లినట్లుగా ఉంటుంది మార్గం.

జీ ప్లస్ 2 బిల్డింగ్‌లో పైకి ఎక్కడానికి మెట్లు చాలా ఇరుకుగా ఉంటాయని పోలీసులు తెలిపారు. ఫైర్ డిపార్ట్మెంట్ అధికారిక ప్రకటన ప్రకారం.. ఉదయం 06:16 గంటలకు చార్మినార్‌లోని గుల్జార్ హౌస్ చౌరస్తాలోని %+%ం2 భవనంలో మంటలు చెలరేగాయని సమాచారం వచ్చింది.. మొఘల్‌పురా ఫైర్ సిబ్బంది అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకున్నారు.. భవనం %+%ం2 అంతస్తులను కలిగి ఉంది..

గ్రౌండ్ ఫ్లోర్‌లో చెలరేగిన మంటలు పై అంతస్తులకు వ్యాపించాయి.. అగ్నిమాపక సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్లు ఒకేసారి జరిగాయి.. మొదటి అంతస్తులో చిక్కుకున్న 17 మందిని అగ్నిమాపక శాఖ సిబ్బంది రక్షించి ఆసుపత్రికి తరలించామని.. ఫైర్ డీజీ నాగిరెడ్డి తెలిపారు. కిటికీలోంచి నలుగురిని బయటకు తీసుకొచ్చారు.. భవనం గోడ పగలగొట్టి లోపలికి వెళ్లారు ఫైర్ ఫైటర్స్.. అప్పటికే 17 మంది పొగతో ఊపిరాడక ఆపస్మారక స్థితిలోకి వెళ్లారు. స్పాట్‌లో ముగ్గురు.. ఆస్పత్రుల్లో 14 మంది మృతి చెందారు. అత్యంత ఇరుకైన దారే మృతులు పెరగడానికి కారణంగా మారింది.

**మృతులు వీరే..**

ప్రహ్లాద్ 70 సంవత్సరాలు
మున్నీ 70 సంవత్సరాలు
రాజేంద్ర మోడీ 65 సంవత్సరాలు
సుమిత్ర 60 సంవత్సరాలు
హామీ 7 సంవత్సరాలు
అభిషేక్ 31 సంవత్సరాలు
శీతల్ 35 సంవత్సరాలు
ప్రియాంష్ 4 సంవత్సరాలు
ఇరాజ్ 2 సంవత్సరాలు
అరుషి 3 సంవత్సరాలు
రిషబ్ 4 సంవత్సరాలు
ప్రథమ్ 18నెలలు
అనుయన్ 3 సంవత్సరాలు
వర్ష 35 సంవత్సరాలు
పంకజ్ 36 సంవత్సరాలు
రజని 32 సంవత్సరాలు
ఇద్దు 4 సంవత్సరాలు

మొత్తం 8 కుటుంబాల్లో 17 మంది మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. అగ్నిమాపక కేంద్రాల నుండి 12 ఫైర్ పరికరాలతో రెస్క్యూ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 11 వాహనాలు, 01 అగ్నిమాపక రోబో, 17 అగ్నిమాపక అధికారులు, 70 మంది సిబ్బంది మంటలను ఆర్పడంలో మరియు చిక్కుకున్న వారిని రక్షించడంలో పాల్గొన్నారు. మంటలను ఆర్పడానికి మొత్తం 2 గంటలు పట్టిందని ఫైర్ డిపార్ట్మెంట్ తెలిపింది. చిక్కుకున్న వ్యక్తులను రక్షించడానికి, మంటలను ఆర్పడానికి, వ్యాపించకుండా నిరోధించడానికి అధికారులు, సిబ్బంది తీవ్రంగా కృషి చేశామని పేర్కొన్నారు. అడ్వాన్స్‌డ్ ఫైర్ రోబోట్, బ్రోటో స్కైలిఫ్ట్ హైడ్రాలిక్ ప్లాట్‌ఫామ్‌ను ఆపరేషన్లలో ఉపయోగించారు..

అగ్నిప్రమాదానికి గల కారణం తెలియాల్సి ఉంది దర్యాప్తు చేస్తున్నాం, దెబ్బతిన్న ఆస్తి విలువ ఇంకా అంచనకు రాలేదని.. తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ టీం వెల్లడించింది.ప్రమాదం జరిగిన బిల్డింగ్‌కు వెళ్లడానికి ఒక సొరంగం నుంచి వెళ్లినట్లుగా ఉంటుంది మార్గం. జీ ప్లస్ 2 బిల్డింగ్‌లో పైకి ఎక్కడానికి మెట్లు చాలా ఇరుకుగా ఉంటాయి. ప్రమాద సమయంలో బాధితులను రక్షించడం రెస్క్యూ టీమ్‌కు చాలెంజింగ్‌గా మారింది. బయటకు చూస్తే నిర్మాణం ప్లస్ 1, కాని లోపల ఉన్నది మాత్రం జీ ప్లస్ 2. ఈ క్రమంలో వేగంగా లోపలకు వెళ్లేందుకు గోడకు రంధ్ర చేశారు ఫైర్ ఫైటర్స్.. ఫైర్ డీజీ నాగిరెడ్డి కూడా ఇదే విషయం స్పష్టం చేశారు. ఇరుకైన మార్గమే 17 మంది ప్రాణాలు బలిగొంది అన్నారు. బయటకే వెళ్లే మార్గం వెడల్పు కూడా ఉంటే ఇంత మంది చనిపోయే వారు కాదమో అన్నారు నాగిరెడ్డి. ప్రమాద సమయంలో బాధితులు తప్పించుకునే మార్గమే లేదన్నారు.

**హైదరాబాద్ అగ్నిప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి**

హైదరాబాద్ చార్మినార్ పరిధిలోని గుల్జార్హౌస్ వద్ద జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున ఎక్స్రేషియా ప్రకటించిన ప్రధాని, గాయపడ్డ వారికి రూ.50,000 అందిస్తామన్నారు. గాయపడ్డవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

**పాతబస్తీ అగ్నిప్రమాదంపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి**

హైదరాబాద్ పాతబస్తీలో జరిగిన అగ్ని ప్రమాదంపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆయన ట్వీట్ చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. మరోవైపు ఘటనా స్థలాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సందర్శించారు. ఆయన వెంట ఎంఐఎం ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ కూడా ఉన్నారు.

# భారత సైన్యానికి కీలక అధికారాలు అప్పగించిన కేంద్ర ప్రభుత్వం

పాకిస్థాన్‌తో ఇటీవలి ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతుండడం వంటి అంశాల నేపథ్యంలో... కేంద్ర ప్రభుత్వం సాయుధ బలగాలకు కీలక అధికారాలను అప్పగించింది. అవసరమైన ఆయుధాలు కొనుగోలు చేసేందుకు ఆర్మీకి ప్రత్యేక అధికారాలు ఇచ్చింది. సుమారు రూ.40,000 కోట్ల పరిమితితో అత్యవసర ఆయుధ సేకరణ (ఎమర్జెన్సీ ప్రొక్యూర్‌మెంట్ - ఈపీ) అధికారాలను త్రివిధ దళాలకు కల్పిస్తూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) కొద్ది రోజుల క్రితమే ఆమోదముద్ర వేసినట్లు అధికారులు వెల్లడించారు.

ఈ తాజా నిర్ణయం (ఈపీ-6) ద్వారా ఆర్మీ, వైమానిక దళం (ఐఏఎఫ్), నౌకాదళం తమ ఆయుధ నిల్వలను మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు, ఖాళీ అయిన వాటిని తిరిగి భర్తీ చేసుకోనున్నాయి. గతంలో తూర్పు లధఖ్‌లో చైనాతో సైనిక ఘర్షణల సమయంలో తొలి నాలుగు దఫాలుగా, ఉగ్రవాద నిరోధక కార్యకలాపాల కోసం ఐదో దఫా అత్యవసర కొనుగోలు అధికారాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ఆరో విడత అధికారాల కింద, సాయుధ దళాలు సాధారణంగా అనుసరించే సుదీర్ఘమైన సేకరణ ప్రక్రియలకు బదులుగా, వేగవంతమైన పద్ధతిలో ఒక్కొక్కటి రూ.300 కోట్ల విలువైన బహుళ ఒప్పందాలను ఖరారు చేసుకోవచ్చు. ఈ కొనుగోళ్లను మూలధన, రెవెన్యూ పద్దుల కింద చేపట్టే వెసులుబాటు కల్పించారు. "ఒప్పందాలను 40 రోజుల్లోగా ఖరారు చేయాల్సి ఉంటుంది, ఏడాదిలోగా ఆయుధాల డెలివరీ పూర్తి కావాలి. ఈ అధికారాలను త్రివిధ దళాల వైస్ చీఫ్‌లు వినియోగిస్తారు" అని ఓ అధికారి తెలిపారు.

ఈ అత్యవసర అధికారాలతో క్షిపణులు, సుదూర లక్ష్యాలను ఛేదించే ఆయుధాలు, నిఘా మరియు కచ్చితత్వంతో దాడులు చేయగల మందుగుండు సామగ్రి, కమికాజే డ్రోన్లు, డ్రోన్ వ్యతిరేక వ్యవస్థలు వంటి అధునాతన ఆయుధాలను, ఇతర మందుగుండు సామాగ్రిని సాయుధ దళాలు వేగంగా సమకూర్చుకోనున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన మొత్తం రక్షణ బడ్జెట్‌లో మూలధన, రెవెన్యూ సేకరణలపై ఒక్కొక్కదానిపై 15% పరిమితి ఉంటుందని తెలుస్తోంది. ఇటీవల పాక్ తో ఘర్షణల సమయంలో భారత వైమానిక దళ విమానాలు కచ్చితమైన దాడుల కోసం రష్యాతో కలిసి భారత్‌లో ఉత్పత్తి చేస్తున్న బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణులు, ఇజ్రాయెల్ తయారీ ఎయిర్-టు-గ్రౌండ్ క్రిస్టల్ మేజ్-2, రాంపేజ్ క్షిపణులు, స్పైస్-2000 ప్రెసిషన్ గైడెడ్ బాంబులు, ఫ్రెంచ్ తయారీ స్కాల్ప్ క్రూయిజ్ క్షిపణులు, హామర్ ఎయిర్-టు-గ్రౌండ్ ప్రెసిషన్ గైడెడ్ మందుగుండు సామగ్రిని ఉపయోగించాయి. అలాగే, ఇజ్రాయెల్ తయారీ హారోప్, హార్పీ కమికాజే డ్రోన్లను కూడా ఐఏఎఫ్ ప్రయోగించింది.

ఇదే రీతిలో, ఆర్మీ విభాగాలు స్కైస్ట్రైకర్ వంటి లాంచింగ్ మందుగుండు సామగ్రితో పాటు, ఎక్సాలిబర్ వంటి 'స్మార్ట్' ఎక్స్‌టెండెడ్ రేంజ్ ఆర్టిలరీ షెల్స్‌ను నిర్దిష్ట లక్ష్యాలపై ప్రయోగించాయి. బహుళస్థాయి గగనతల రక్షణ వ్యవస్థలో భాగంగా, ఇజ్రాయెల్‌తో కలిసి అభివృద్ధి చేసిన బరాక్-8 మధ్యశ్రేణి ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణులు, స్వదేశీ ఆకాశ్ క్షిపణులతో సహా అనేక రకాల ఆయుధాలను సాయుధ దళాలు వినియోగించాయని సమాచారం.

# మందు బాబులకు బిగ్ షాక్..

**హైదరాబాద్:** తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. మందుబాబులకు బిగ్ షాక్ ఇచ్చింది. మద్యం ధరలను ప్రభుత్వం భారీగా పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. మద్యం ధరలను పెంచుతున్నట్లు ఎక్సైజ్ శాఖ లిక్కర్ దుకాణాలకు సర్క్యులర్ జారీ చేసింది. ఫుల్ బాటిల్ పై రూ.40 మేర ధర పెంచుతున్నట్లు ఎక్సైజ్ శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. మందుబాబులకు బిగ్ షాక్ ఇచ్చింది. మద్యం ధరలను ప్రభుత్వం భారీగా పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. మద్యం ధరలను పెంచుతున్నట్లు ఎక్సైజ్ శాఖ లిక్కర్ దుకాణాలకు సర్క్యులర్ జారీ చేసింది. ఫుల్ బాటిల్ పై రూ.40 మేర ధర పెంచుతున్నట్లు ఎక్సైజ్ శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. క్వార్టర్ మద్యం బాటిల్‌పై రూ.10 మేర ధర పెరగగా.. హాఫ్ బాటిల్‌పై రూ.20 మేర ధర పెరిగింది. కాగా.. తెలంగాణ సర్కార్ ఇటీవలే బీర్ల ధరలు పెంచిన విషయం తెలిసిందే.. ఇప్పుడు తాజాగా.. లిక్కర్ ధరలను కూడా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయితే, కొన్ని బ్రాండ్లపై మాత్రమే ప్రభుత్వం ధరలు పెంచినట్లు తెలుస్తోంది..

పెరిగిన ధరలు ఈ రోజు అర్ధరాత్రి నుంచి అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. 2020లో అప్పటి ప్రభుత్వం.. స్పెషల్ ఎక్సైజ్ సెస్‌ను ప్రవేశపెట్టింది. దాని ప్రకారం మద్యం బాటిళ్లపై సెస్‌ను పెంచారు..

అయితే.. స్పెషల్ ఎక్సైజ్ సెస్‌ను ఎక్సైజ్ శాఖ మళ్లీ ఇప్పుడు పునరుద్దరిస్తూ చర్యలు తీసుకుంది.. ఈ కొత్త ఒప్పందం.. జులై 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. ఈ లోపే మద్యం ధరలు పెంచి డిస్టిలరీలు, డిస్ట్రిబ్యూటర్లు, సప్లై కంపెనీతో ఒప్పందాలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.అదనపు ఆదాయం రూ.350 కోట్లు మద్యం ధరల పెంపకం ద్వారా ఆబ్కారీ శాఖకు నెలకు రూ.350 నుంచి రూ.400 కోట్ల మేరకు అదనపు ఆదాయం సమీకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆబ్కారీ గణాంకాల మేరకు ఏడాదికి 369 లక్షల మద్యం కేసులు అమ్ముడవుతున్నాయి. ధరల పెంపుదల మద్యం విక్రయాలపై ఎలాంటి ప్రభావం చూపదని అధికారులు భావిస్తున్నారు.

**ఇటీవల పెరిగిన బీర్ల ధరలు..**

గత నెలరోజుల క్రితం ఆబ్కారీ శాఖ బీర్ల ధరలను రూ.30ల చొప్పున పెంచిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో ప్రతి నెల రూ.150 నుంచి రూ.200 కోట్ల మేరకు బీర్ల అమ్మకాలు జరుగుతున్నాయి. ఏడాదికి 561లక్షల కేసుల బీర్ల కేసులు అమ్మకాలు జరుగుతున్నాయి. ఇటీవల పెంచిన బీర్ల ధరల అమ్మకాలపై ఎలాంటి ప్రభావం చూకపోగా ఈసారి వేసవిలో అంచనాలకు మించి బీర్ల అమ్మకాలు జరిగాయని అధికారులు చెబుతున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో జూన్ 1 నుంచి సినిమా థియేటర్లు బంద్...!

(పర్సంటేజీ) పద్ధతిని అమలు చేస్తేనే థియేటర్లను కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ రోజు (ఆదివారం) హైదరాబాద్‌లోని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కార్యాలయంలో తెలుగు రాష్ట్రాల ఎగ్జిబిటర్ల ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, డి. సురేష్ బాబు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎగ్జిబిటర్లు తమ సమస్యలను, ఆర్థిక ఇబ్బందులను నిర్మాతలకు వివరించినట్లు సమాచారం. థియేటర్ల నిర్వహణ ఖర్చులు పెరిగిపోయాయని, అద్దె పద్ధతి వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఎగ్జిబిటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. "అద్దె ప్రాతిపదికన థియేటర్లను ఇకపై నడిపించలేం. మాకు పర్సంటేజీ రూపంలోనే వాటా కావాలి. అప్పుడే మాకు గిట్టుబాటు అవుతుంది," అని వారు తేల్చిచెప్పినట్లు తెలిసింది. ఈ మేరకు తమ డిమాండ్లను, నిర్ణయాన్ని వివరిస్తూ నిర్మాతలకు అధికారికంగా ఒక లేఖ రాయాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ నిర్ణయం అమల్లోకి వస్తే, జూన్ 1 నుంచి విడుదల కావాల్సిన పలు సినిమాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా చిత్రాల విడుదలకు ఇబ్బందులు తలెత్తవచ్చని పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఎగ్జిబిటర్ల నిర్ణయంతో తెలుగు సినిమా పరిశ్రమలో కొత్త చర్చ మొదలైంది. ఈ సమస్యకు నిర్మాతలు, ఎగ్జిబిటర్లు కలిసి ఎలాంటి పరిష్కారం కనుగొంటారో చూడాలి.

## ఇజ్రాయెల్ దాడిలో 103 మంది బలి

తెల్లవారుజామునే జబాలియా శరణార్థ శిబిరంపై దాడుల తరువాత భయానక పరిస్థితి ఏర్పడింది. అనేక మంది దాడులలో మృతి చెందారు. ఆకలి దప్పులు తీర్చుకోవడానికి, తలదాచుకోవడానికి ఇక్కడికి వస్తే తమకు ఇక్కడ కూడా దిక్కులేని స్థితి ఏర్పడిందని బాధితులు వాపోతున్నారు. తమతో పాటు తలదాచుకున్న వారి తలలు తెగిపడ్డాయి. మా కాళ్లు చేతులు విరిగి పడ్డామని ఓ ముసలి వ్యక్తి తెలిపారు. ఇప్పట్లో తమ బాధల నుంచి ఎప్పటికైనా విముక్తి దక్కుతుందా ? అనేది తమను కలిచివేస్తున్న ప్రశ్న అని చెప్పారు. తమకు బతుకు అనేది తాత్కాలికం అయ్యి, చావు ఎప్పుడు అయినా తరుముకుని వచ్చి , కబళించుకు వెళ్లే తంతు అయిందని తన పిల్లలు మృతి చెందగా బాధను దిగమింగుతూ ఓ నడివయస్సు మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ప్రాంతంలో ఇప్పటికీ తలదాచుకుంటూ వస్తున్న హమాస్ తీవ్రవాదుల పూర్తి ఏరివేత తమ టార్గెట్ అని ఇజ్రాయెల్ స్పందించింది. ఈ దాడులలో పౌరుల మృతి గురించి స్పందించలేదు. కాగా ఇజ్రాయెల్ ఇప్పుడు తమ ఆయుధ పొదిలోని అత్యంత శక్తివంతమైన సరికొత్త గిడియన్స్ ఛారియట్స్‌ను దాడికి వాడిందని వెల్లడైంది. ఈ ప్రత్యేక ఆయుధ వ్యవస్థ లక్షణాలు ఇతరత్రా వివరాలను ఇజ్రాయెలీలు వెల్లడించలేదు. ఇక ముందు తెలిసివస్తుందని ఓ సైనికాధికారి వ్యాఖ్యానించారు.

## తెలంగాణను ఈ విధంగా నెంబర్ వన్ చేయాలని చూస్తున్నారా?: హరీశ్ రావు

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మద్యం ధరలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ధ్వజమెత్తారు. బీర్లను, బార్లను నమ్ముకుని, మద్యం అమ్మకాల ద్వారా ఖజానా నింపుకోవడమే 'మార్పు' అని ప్రస్తుత ప్రభుత్వం చెబుతోందని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గాలికొదిలి, కేవలం ఎక్సైజ్ ఆదాయం పెంచుకోవడంపైనే దృష్టి సారించిందని, "ఎక్సైజ్ ఆదాయంలో 'తెలంగాణ రైజింగ్' అంటే ఇదేనా?" అంటూ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను అటకెక్కించి, ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. "గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై మద్యం విషయంలో నానా రాద్ధాంతం చేసిన కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు అధికారంలోకి రాగానే బీర్ల ధరలు 15% పెంచారు.

త్వరలో మద్యం ధరలు కూడా పెంచి, పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరవడానికి సిద్ధమయ్యారు. ఇదేనా మీరు తెస్తామన్న మార్పు?" అని హరీశ్ రావు నిలదీశారు.ఎన్నికల మేనిఫెస్టో 'అభయహస్తం'లో ఎక్సైజ్ విధానాన్ని పునఃసమీక్షించి, సవరణలు చేస్తామని, బెల్ట్ షాపులను పూర్తిగా రద్దు చేస్తామని ఇచ్చిన హామీలను ఆయన గుర్తుచేశారు. "ఎక్సైజ్ విధానాన్ని సమీక్షించడం అంటే ధరలు ఇష్టానుసారం పెంచడమేనా ముఖ్యమంత్రి గారూ? బెల్ట్ షాపులు రద్దు చేయకపోగా, కొత్తగా మైక్రో బ్రూవరీల ఏర్పాటుకు తెరలేపడం దేనికి సంకేతం?" అని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అవాస్తవాలు ప్రచారం చేసి, ఇప్పుడు ఆ లోటును మద్యం ద్వారా పూడ్చుకోవాలని చూడటం సిగ్గుచేటని హరీశ్ రావు విమర్శించారు. రాష్ట్రాన్ని 'తాగుబోతుల తెలంగాణ'గా మార్చి, మద్యం ద్వారా వచ్చే ఆదాయంలో తెలంగాణను నంబర్ వన్ చేయాలని చూస్తున్నారా? అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ జిల్లాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రతి 30 కిలోమీటర్లకు ఒకటి చొప్పున 100కు పైగా మైక్రో బ్రూవరీల ఏర్పాటుకు సిద్ధమవుతున్నారన్న వార్తలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది యువత భవిష్యత్తును నాశనం చేయడమేనని, ఇంతకంటే దిగజారుడు పాలన ఉండదని అన్నారు.

## కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి కెసిఆర్ భరోసా

కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు. కాగా అమరుడు కిష్టయ్య కుమారుడు రాహుల్ వివాహం నిశ్చయమైన విషయాన్ని తెలుసుకున్న కెసిఆర్ సంతోషం వ్యక్తం చేశారు. కిష్టయ్య కుటుంబానికి తన సంపూర్ణ సహకారం ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర సాధనకోసం జరిగిన పోరాటంలో తన ప్రాణాలను బలిదానం చేసిన కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబాన్ని అన్నీ తానై కెసిఆర్ ఆదుకుంటున్న విషయం తెలిసిందే.

## పేలుళ్లకు కుట్ర భగ్నం.. ఇద్దరి అరెస్టు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో భారీ పేలుళ్లను పోలీసులు భగ్నం చేశారు. విజయనగరానికి చెందిన సిరాజ్, హైదరాబాద్‌కు చెందిన సమీర్ నగరంలో పేలుళ్లకు కుట్ర పన్నారన్న సమాచారాని పసిగట్టిన తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ చేసిన ఆపరేషన్ విజయం సాధించింది.నగరంలో విధ్వంసాలకు కుట్ర చేసిన సిరాజ్ ఉర్ రెహ్మాన్ , సయ్యద్ సమీర్‌ను అరెస్ట్ చేశారు. వారి నుంచి పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు దుండగులను రహస్య ప్రాంతంలో విచారిస్తున్నారు. ఈ కుట్ర వెనుక ఉన్న అసలు సూత్రదారి ఎవరు?. అసలు కారణాల ఏంటి, ఉగ్రవాదులతో సంబంధాలున్నాయా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఏపీ, తెలంగాణలో ఉగ్రమూలాలు?తెలుగు రాష్ట్రాల్లోనూ ఉగ్రమూలాలు ఉన్నాయని ఇప్పటికే తేలింది. గతంలోనూ హైదరాబాద్‌లో ఉగ్రవాదులు పేలుళ్లు జరిపి విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే. దీంతో తాజాగా హైదరాబాద్‌లో పేలుళ్లకు కుట్ర చేస్తున్నారని తెలియడంతో నగర వాసుల్లో ఆందోళన మొదలైంది. ఈ ఇద్దరేనా.. ఇంకెవరైనా ఉన్నారా అనే ఆందోళన కొనసాగుతోంది. దీనిపై ఇంటిలిజెన్స్ ఆరా తీయాలని పలువురు కోరుతున్నారు. అయితే తెలంగాణ ఇంటెలిజెన్స్ విభాగం చాలా పటిష్టంగా, అలర్ట్‌గా ఉందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దుండగుల విచారణ తర్వాత పూర్తి వివరాలు వివరిస్తామని పోలీసులు తెలిపారు. అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# పరగడుపునే బెల్లం నీళ్లను తాగితే ఇన్ని ఉపయోగాలు ఉన్నాయా..?

బెల్లాన్ని సహజసిద్ధమైన పద్ధతిలో తయారు చేస్తారన్న విషయం అందరికీ తెలిసిందే. అందుకనే తీపి తినాలనుకునే వారు చక్కెరకు బదులుగా బెల్లం తింటే మంచిదని వైద్య నిపుణులు కూడా చెబుతుంటారు. అయితే రోజూ బెల్లం తినడం కష్టం అనుకునే వారు బెల్లాన్ని నీటిలో కలిపి కూడా తాగవచ్చు. ఈ విధంగా బెల్లం నీళ్లను తాగడం వల్ల కూడా మనకు ఎంతో మేలు జరుగుతుందని అంటున్నారు. చిన్న బెల్లం ముక్కను రాత్రి పూట ఒక గ్లాస్ నీటిలో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం పరగడుపునే ఆ నీళ్లను సేవించాలి. దంతాలను తోముకున్న తరువాతే ఈ నీళ్లను తాగాలి. ఉదయం బెల్లం నీళ్లను సేవిస్తే శరీరానికి శక్తి లభిస్తుంది. రోజంతా ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. నీరసం, అలసట ఉండవు.

**రోగాల నుంచి రక్షణ..**

బెల్లం నీళ్లను తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. జీర్ణాశయంలో ఎంజైమ్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. జీర్ణక్రియ మెరుగు పడుతుంది. మలబద్దకం తగ్గుతుంది. బెల్లం నీళ్లను



తాగడం వల్ల లివర్ శుభ్రంగా మారుతుంది. లివర్‌లోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. లివర్‌లోని కొవ్వు కరుగుతుంది. ఫ్యాటీ లివర్ ఉన్నవారు బెల్లం నీళ్లను తాగుతుంటే ఫలితం ఉంటుంది. బెల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌తో పోరాటం చేస్తాయి.

కణాలు దెబ్బ తినకుండా చూస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. బెల్లంలో అనేక యాంటీ ఆక్సిడెంట్లతోపాటు మినరల్స్ కూడా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది.

**రక్తహీనతకు ఔషధం..**

బెల్లంలో ఉండే ఐరన్, ఫోలేట్ మహిళలకు ఎంతో మేలు చేస్తాయి. వారిలో నెలసరి సమయంలో వచ్చే నొప్పులను తగ్గిస్తాయి. తీవ్ర రక్త స్రావం జరగకుండా చూస్తాయి. అలాగే ఈ నీళ్లను తాగడం వల్ల రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది.

బెల్లంలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ నీళ్లు ఎంతో మేలు చేస్తాయి. అలాగే బెల్లం నీళ్లను తాగితే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బెల్లం నీళ్లను తాగడం వల్ల లభించే మినరల్స్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మం కాంతివంతంగా మారి మెరిసేలా చేస్తాయి.

**రాత్రి కూడా తాగవచ్చు..**

బెల్లం నీళ్లను ఉదయం తాగడం వీలు కాదు అనుకునే వారు రాత్రి పూట భోజనం చేసిన తరువాత లేదా నిద్రకు ముందు తాగవచ్చు. అయితే బెల్లం శరీరంలో వేడిని పెంచుతుంది. కనుక బెల్లం నీళ్లను చల్లగా తాగితే మేలు. ఈ నీళ్లను తాగితే కొందరికి పడకపోవచ్చు. విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు ఈ నీళ్లను తాగకపోవడమే మంచిది. నాణ్యమైన బెల్లంతో తయారు చేసిన నీళ్లనే తాగాలి. బెల్లం క్వాలిటీగా లేకపోయినా కూడా అనారోగ్య సమస్యలు వస్తాయి. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారు పని ముగిసిన తరువాత బెల్లం నీళ్లను తాగితే శరీరానికి శక్తి లభిస్తుంది. మళ్లీ ఉత్సాహంగా మారుతారు. ఇలా బెల్లం నీళ్లను సేవించడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## హైదరాబాద్ పాత బస్తిలో ని అగ్ని ప్రమాదం పై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దిగ్భ్రాంతి.



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా...హైదరాబాద్ పాత బస్తీలోని గుల్జార్ హౌస్ సమీపంలో జరిగిన అగ్నిప్రమాదంలో 17 మంది మృతి చెందడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

మృతులలో చిన్న పిల్లలు, మహిళలు ఉండటం బాధాకరం. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన స్పీకర్ ప్రసాద్ కుమార్ , గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు..

## మున్సిపల్ ఉద్యోగ కార్మికులకు 2నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలి




.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... మున్సిపల్ కార్మికులకు రెండు నెలల జీతాలు చెల్లించాలని సి ఐ టీ యు జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ అన్నారు ఏరియర్స్ ఇవ్వాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలి. వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఈ ఎస్ ఐ దవాఖాన ఏర్పాటు చెయ్యాలి. పని ప్రదేశంలో గాయపడిన వారికి దవాఖాన ఖర్చులు ఇవ్వాలి, ప్రమాద వశాత్తూ చనిపోయినవారి కుటుంబాలకు 10లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలి ఇవ్వాలి. 60మంది కార్మికులకు ఏడాది జీతం ఇవ్వాలని,ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చెయ్యాలి అని ఆదివారం వికారాబాద్ మున్సిపల్ కార్మికులు పని ప్రదేశంలో నిరసన వ్యక్తం చేస్తూ ఆదివారం కరపత్రం విడుదల చెయ్యడం జరిగింది కార్మికులు పాల్గొన్నారు..

## పెండ్లింట విషాదం.. వరుడిని తీసుకొచ్చేందుకు వెళ్లిన వ్యాన్ బోల్తా.. నలుగురి పరిస్థితి విషమం



సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లాలో పెండ్లింట విషాదం నెలకొంది. పెండ్లి కొడుకుని వధువు ఇంటికి తీసుకొస్తుండగా జరిగిన ప్రమాదంలో 30 మంది గాయపడ్డారు. వారిలో నలుగురి పిరస్థితి విషమంగా ఉన్నది. ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం నేరడిగొండ (జీ)లో ఈ ఘటన చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరడిగొండ(జీ)కి చెందిన యువతికి జైనూర్ మండలం బూసిమెట్ట గ్రామ యువకుడితో పెండ్లి నిశ్చయమైంది. ఈ నెల 22న (గురువారం) వివాహం జరగాల్సి ఉంది. ఈ క్రమంలో శనివారం ఉదయం వరుడిని వధువు ఇంటికి తీసుకొచ్చేందుకు నేరడిగొండ(జి)కి చెందిన 30 మంది మినీ వ్యాన్‌లో బయలుదేరారు. పెండ్లి కొడుకుని తిసుకుని రాత్రి తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ క్రమంలో రాత్రి 11.15 గంటల సమయంలో వ్యానును డ్రైవర్ అతివేగంగా నడపడంతో గ్రామానికి కిలోమీటరు దూరంలో మూలమలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో అందులో ఉన్న 30 మంది గాయపడ్డారు. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. తీవ్రంగా గాయపడిన వారిలో నేరడిగొండ(జీ)కి చెందిన కుమ్ర ఈశ్వర్, గంగా ప్రసాద్ ఉన్నారు. క్షతగాత్రులను ఐదు 108 వాహనాల్లో ఆదిలాబాద్ రిమ్స్ దవాఖానకు తరలించారు. స్వల్ప గాయాలతో వరుడు ప్రమాదం నుంచి బయటపడ్డాడు.

## వాట్సాప్‌లో కొత్త అప్‌డేట్.. వినియోగదారులకు ఈ ప్రత్యేక ఫీచర్లు!

%ఔష్ఠ్యుఝజూజూ చీవష ఖజూఽ్ఘవ%: కొత్త అప్‌డేట్ వాట్సాప్ వెబ్ లాగా కొత్త, అద్భుతమైన డిజైన్‌ను కలిగి ఉంది. ఇప్పుడు విండోస్ యాప్‌కి "ఛానెల్స్" అనే కొత్త ట్యాబ్, "కమ్యూనిటీస్" అనే విభాగం జోడించింది. ఇది యాప్‌లను అమలు చేయడం, కంటెంట్‌ను నిర్వహించడం..

%వాట్సాప్ తన విండోస్ బీటా యాప్ వినియోగదారులకు కొత్త, మెరుగైన అనుభవాన్ని అందించడం ప్రారంభించింది. ఈ అప్‌డేట్‌లో కొత్త ఇంటర్‌ఫేస్, ఛానెల్‌లు, కమ్యూనిటీలు వంటి కొత్త లక్షణాలు జోడించింది. ఈ అప్‌డేట్ మే 16, 2025న విడుదలైంది. దీనితో ఇప్పుడు ఆధునిక డిజైన్, %ఔష్ఠ్యురాజూజూ% వెబ్ వంటి ఫీచర్లు %ఔఱఅఎశీఱం% యాప్‌లో కూడా అందుబాటులో ఉంటాయి. గతంలో ఈ సౌకర్యాలు మొబైల్, మాక్ వినియోగదారులకు మాత్రమే అందుబాటులో ఉండేవి.కొత్త అప్‌డేట్ వాట్సాప్ వెబ్ లాగా కొత్త, అద్భుతమైన డిజైన్‌ను కలిగి ఉంది. ఇప్పుడు విండోస్ యాప్‌కి "ఛానెల్స్" అనే కొత్త ట్యాబ్, "కమ్యూనిటీస్" అనే విభాగం జోడించింది. ఇది యాప్‌లను అమలు చేయడం, కంటెంట్‌ను నిర్వహించడం గతంలో కంటే సులభం చేస్తుంది.

## హైదరాబాద్ అగ్ని ప్రమాదం పై విచారణ కు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం...

హైదరాబాద్ అగ్ని ప్రమాదం పై విచారణ కు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం...సత్యమే వ జయతే వికారాబాద్ జిల్లా.. హైదరాబాద్ ఓల్డ్ సిటీలోని గుల్జార్‌హౌజ్‌లో జరిగిన భారీ అగ్ని ప్రమాదంపై ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు విచారణకు ఆదేశించారు. ఈ ప్రమాదానికి దారి తీసిన అసలైన కారణాలను లోతుగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా నివారణ చర్యలను చేపట్టాలని, ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

మంటల్లో చిక్కుకున్న వారిలో 17 మంది మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి గారు విచారం వ్యక్తం చేశారు. చనిపోయిన వారికి సంతాపం ప్రకటించారు. వారి కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

ప్రమాదం సమాచారం తెలిసిన వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి గారు అగ్నిమాపక శాఖ, పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు ఫోన్ లో మాట్లాడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. సహాయక




చర్యలను వేగవంతం చేయటంతో పాటు బాధితులకు మెరుగైన వైద్య సాయం అందించేందుకు అందుబాటులో ఉన్న మంత్రులు, అధికారులు వెంటనే ఘటన స్థలానికి వెళ్లాలని సీఎం గారు ఆదేశించారు.

సంఘటన స్థలానికి వెళ్లిన మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, ఐజీ నాగిరెడ్డి గారితో ఫోన్ లో మాట్లాడి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేలా ముఖ్యమంత్రి గారు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేశారు.

అక్కడున్న బాధిత కుటుంబీకులతో కూడా ముఖ్యమంత్రి గారు నేరుగా ఫోన్ లో మాట్లాడారు. ప్రభుత్వం తరపున తప్పకుండా ఆదుకుంటామని వారికి భరోసా ఇచ్చారు.

మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున 5 లక్షల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందించటంతో భారీ ప్రాణనష్టం తప్పిందని, అగ్నిమాపక సిబ్బంది కొంత మందిని ప్రాణాపాయ స్థితి నుంచి సురక్షితంగా బయటకు తీసుకురాగలిగారని ముఖ్యమంత్రి గారు అన్నారు. మంటల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు ఫైర్ టీమ్ తమ శక్తి యుక్తులు ప్రదర్శించిందన్నారు.

## మిషన్ భగీరథ వ్యవస్థను భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే

సత్యమేవజయతేబినారాయణఖేడ్‌నారాయణఖేడ్ మండలంలోని అబ్బేంద గ్రామంలో శుభకార్యానికి వెళుతున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డికి గ్రామ సమీపంలో రోడ్డు పక్కన మిషన్ భగీరథ (కెసిఆర్ నీరు)ద్వారా గ్రామానికి వెళ్లవలసిన త్రాగునీటి పైపు లీకేజీ జరిగి నీరు వృధాగా పోవడానికి గమనించి స్థానికులను అడగగా గత వారం రోజుల నుండి పైపు లీకేజేయి నీళు వృధాగా పోతున్నాయని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే ఒకవైపు త్రాగడానికి నీరు లేక ఇంటి అవసరాలకు వాడుకోవడానికి నీరు లేక గ్రామాలలో తండాలలో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్న వారికి నీరు అందివ్వకాపోగా ఈ లీకేజీ జరిగి వారం గడుస్తున్న దీని బాగు చేయకపోవడం ఈ అధికారులు ఎమ్మెల్యే నిర్లక్ష్యం గ్రామాలలో నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే చూస్తూ కూర్చుంటున్నారు.





గ్రిడ్డు డిప్యూటీ గారు ప్రమోషన్ పై వెళ్లి నెలలు కావస్తున్న కొత్త డిప్యూటీని అపాయింట్ చేసుకోకపోవడంతోని వీరికి ప్రజల పైన ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు అధికారులు స్పందించి లీకేజీ మరియు నియోజకవర్గంలోని నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు అనన్య..

సత్యమే వ జయతే వికారాబాద్ జిల్లా... నూతన చేవెళ్ల శంకర్పల్లి రోడ్డు లోని బాలాజీ ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు గడ్డం అనన్య

.: వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శుభం కన్వెన్షన్ హాల్లో జరిగిన గోధుమగూడ మాజీ సర్పంచ్ తుకారాం గారి కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌లి కూతురు గడ్డం అనన్య : వికారాబాద్ పట్టణం లోని సత్యభారతి ఫంక్షన్ హాల్లో జరిగిన పెద్దేముల్ తండా చందర్ నాయక్ కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు గడ్డం అనన్యధారూర్ మండలంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో జరిగిన ఔసుపల్లి సత్యనారాయణగౌడ్ కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు గడ్డం అనన్య మోమిన్పేట్ మండలం పల్లెగుట్ట తండాలో జరిగిన రతన్ సింగ్ గారి కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు లిశ్రీ గడ్డం అనన్య ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## పుచ్చలపల్లి సుందరయ్య జయంతి సభ పోస్టర్ ఆవిష్కరణ



సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నామని విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్. వినయ్ కుమార్ తెలిపారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజర్ రమణతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ సుందరయ్య స్మృతిలో ఆయన ఆశయాలను కొనసాగించడానికి 1987 సంవత్సరంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. విద్య, వైద్యం, నిరుద్యోగులకు ఉపాధి శిక్షణ వంటి వాటిలో కేంద్రం ద్వారా నిర్వహిస్తున్నామని వివరించారు. సుందరయ్య వర్ధంతిలో భాగంగా ప్రతి సంవత్సరం ఒక ప్రముఖుడి చేత ముఖ్యమైన అంశంపై స్మారక ఉపన్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తూ వస్తున్నామని, ఇందులో భాగంగా సోమవారం ఎస్వీకే ట్రస్ట్ అధ్యక్షుడు బీవీ రాఘవులు అధ్యక్షతన 'నేటి రాజకీయాలు–భగత్ సింగ్ ప్రాసంగికత' అంశంపై పంజాబ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ చమన్ లాల్ ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సభలో ట్రస్ట్ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కూడా ప్రసంగిస్తారని తెలిపారు. సభ అనంతరం భగత్ సింగ్ పై ఏకపాత్రాభినయం, నాటిక, సుందరయ్య పై రాసిన పాటలకు నృత్య ప్రదర్శన ఉంటుందని, ఆటలు వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఏడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ సర్కార్ విఫలం..



## కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు భాస్కర్ గౌడ్

సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల
రాజన్న సిరిసిల్ల : అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఏడాదిన్నర కాలం గడవకముందే అన్ని రంగాల్లో విఫలమైందని కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు నందగిరి భాస్కర్ గౌడ్ అన్నారు. కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్, రామన్న పల్లెలో కేటీఆర్ సేన గ్రామ కమిటీలను ఆయా గ్రామాల్లోని పార్టీ సీనియర్ నేతల సమక్షంలో ఆదివారం ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడారు. గత కేసీఆర్ సర్కార్ పాలనలో నిర్మాణ నిండుకుండల ఉండేదని, పంటలకు సాగునీళ్లు అందించారన్నారు. ఇప్పుడు గుడ్ మార్నింగ్ లో నీళ్లు లేవని, రైతులకు పంట పొలాలకు నీరు అందక ఎండిపోయాయని ఆరోపించారు. కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారంటీలు అమలు చేయక చతకిల పడ్డదన్నారు. కేటీఆర్ సేనను గ్రామ గ్రామాన తీసుకెళ్లి మరింత బలోపేతం చేస్తామన్నారు. గ్రామాల్లో సీనియర్ నాయకులు పార్టీ నేతలు సహకారంతో కేటీఆర్ సేనను పటిష్టం చేస్తామన్నారు.
రాబోయేది బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యేవరకు విశ్రమించకుండా పనిచేస్తామన్నారు. కేటీఆర్ ఆశయ సాధనాలతో పాటు కేటీఆర్ ఆలోచనకు అనుగుణంగా పనిచేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎక్కడికక్కడే అండగడతామన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రశ్నిస్తూనే ఉంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ సేన గ్రామ కమిటీల నియామకాని సహకరించిన పార్టీ నేతలకు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నూతన గ్రామ కమిటీలకు పార్టీ నేతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ సీనియర్ నేతలు కర్నె బాలయ్య, తాటిపాముల శ్రీనివాస్, సత్తు రాంరెడ్డి, పుర్మాని లక్ష్మారెడ్డి, మోతె మహేష్, సత్తు వెంకట రెడ్డి, తిరుపతి, మల్లయ్య, ఆత్మకూరి రంగయ్య యాదవ్, ఆత్మకూరి శ్రీనివాస్, ఆత్మ కూరి చంటి యాదవ్, శ్రీశైలం, మల్లయ్య, మందా టీ శ్రీనివాస్, సాయిరాం, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

**బస్వాపూర్, రామన్న పల్లె కేటీఆర్ సేన గ్రామ కమిటీలు**

బస్వాపూర్ కేటీఆర్ సేన గ్రామ శాఖ అధ్యక్షుడిగా పూర్మనీ ప్రశాంత్ రెడ్డి , ఉపాధ్యక్షుడుగా బాలసాని కమలాకర్ ,జనరల్ సెక్రటరీ గా ఎర్రోళ్ల భరత్ , సెక్రటరీ గా అన్నవేణి బాబు, కర్నె సురేష్, సోషల్ మీడియా ఇన్చార్జి గా బాలసాని ప్రశాంత్ ఎందుకయ్యా రు. అదేవిధంగా రామన్న పల్లె కేటీఆర్ సేన గ్రామ శాఖ అధ్యక్షుడిగా జక్కుల జలంధర్, ఉపాధ్యక్షుడు గా ఆత్మకూరు అనిల్, జనరల్ సెక్రటరీగా కోలాపురి ప్రభాకర్, సోషల్ మీడియా ఇన్చార్జిగా మందాటి తిరుపతి, ప్రధాన సలహాదారులుగా ఆత్మకూరి రమేష్, మేడుదుల శ్రీనివాస్ నియామకమయ్యారు. నూతన గ్రామ కమిటీలకు పార్టీ నేతల చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ప్రత్యేక అభినందన తెలిపారు.

# సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా.. హాజరైన 100 కంపెనీలు, 3000 మంది ఉద్యోగార్థులు





సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా.. హాజరైన 100 కంపెనీలు, 3000 మంది ఉద్యోగార్థులు

సత్యమేవ జయతే - గోదావరిఖని
గోదావరిఖని : సింగరేణి సంస్థ రామగుండం డివిజన్ 1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ఆధ్వర్యంలో గోదావరిఖని సింగరేణి జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ప్రోటోకాల్ పబ్లిక్ లిమిటేషన్స్ హర్కర వేణుగోపాల్, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ పాల్గొన్నారు.
రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలో ఆదివారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. సింగరేణి సంస్థ రామగుండం డివిజన్ 1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ఆధ్వర్యంలో గోదావరిఖని సింగరేణి జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ప్రోటోకాల్ పబ్లిక్ లిమిటేషన్స్ హర్కర వేణుగోపాల్ సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ పాల్గొన్నారు.
రాష్ట్రంలోని దాదాపు 100 కంపెనీలలో 3000 ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన జాబ్ మేళాలో 7000 మంది ఉద్యోగ అవకాశాల కోసం ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటర్వ్యూలు పూర్తయిన అభ్యర్థులకు అప్పటికప్పుడే ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన నియామక పత్రాలను అందజేశారు. వివిధ రంగాలకు చెందిన ఆయా కంపెనీలలో పని చేసేందుకు ఇంటర్వ్యూలకు వచ్చిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపికైన వారికి వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నియామక పత్రాలు ఇవ్వడం విశేషం.
ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టీ విక్రమార్కను పలుసార్లు జాబ్ మేళా నిర్వహించాలని కోరిన మేరకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించి పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేశారని ఆయన కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. సింగరేణి చైర్మన్ బలరాం మాట్లాడుతూ సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తికి పరిమితం కాకుండా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్లు రామగుండం డివిజన్ 1 2 3 జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నకిలీ డాక్టర్లు.. ఇద్దరిపై కేసు నమోదు

**విజిలెన్స్ అధికారి తనిఖీల్లో బయటపడిన బాగోతం**

**- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యులు**

**- డాక్టర్ పట్టా లేకుండానే జనాలకు ట్రీట్మెంట్ చేస్తున్న వైనం**



సత్యమేవ జయతే - నిజామాబాద్
నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గత కొంతకాలంగా మెడికల్ అధికారుల కండ్లుగప్పి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇద్దరు నకిలీ డాక్టర్ల బాగోతం బట్టబయలైంది. ప్రజలకు ప్రాణం పోసేవారు వైద్యులని ఒకపక్క జనాలు నమ్ముతుంటే, మరోపక్క మాత్రం జనాలను మోసం చేస్తూ ట్రీట్మెంట్ పేరుతో వారి వద్ద నుండి డబ్బులు దండుకోవడమే ఇద్దరూ నకిలీ వైద్యులు వృత్తిగా పెట్టుకున్నారు.
గత కొంతకాలంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఇలాంటి డాక్టర్ పట్టా లేకుండానే కంటి ఆసుపత్రిలో ఒకరు, ఫస్ట్ ఎయిడ్ పేరుతో మరొకరు డాక్టర్లుగా చలామణి అవుతున్న ఇద్దరు నకిలీ వైద్యుల బాగోతం ఎట్టకేలకు బయటపడింది. నిజామాబాద్ ఒకటవ టౌన్ ఎస్ హెచ్ ఓ బి. రఘుపతి తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ నగరంలోని బోధన్ బస్టాండ్ ప్రాంతంలో మహమ్మద్ సందాని అనే ఓ వ్యక్తి గత కొంతకాలంగా వైద్యుడిగా చలామణి అవుతూ ఫస్ట్ ఎయిడ్ హాస్పిటల్ నిర్వహిస్తున్నాడు.
అంతేకాకుండా జనాలకు ఇంజక్షన్లు చేయడం, చికిత్స చేయడంతో పాటు, గుల్కోస్లు సైతం పెడుతూ చికిత్సలు నిర్వహిస్తున్నాడు. శనివారం రోజు హైదరాబాద్ నుండి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి తనిఖీల నిమిత్తం వచ్చిన విజిలెన్స్ అధికారి మేకల రాజేష్ నిర్వహించిన సోదాల్లో ఇలాంటి డాక్టర్ సర్టిఫికెట్ లేకుండానే మహమ్మద్ సందాని జనాలకు ట్రీట్మెంట్ చేస్తున్నాడని గుర్తించారు. దీంతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్హెచ్ఓ తెలిపారు.
అలా గే నగరంలోని ఖలీల్ వాడి ప్రాంతంలో గల లయన్స్ కంటి దావఖానాలో సైతం విజిలెన్స్ అధికారి శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ హాస్పిటల్లో సైతం దొడ్డి ముంగటి సతీష్ అనే వ్యక్తి అస్తమాలజిస్ట్ పట్టా లేకుండానే రోగులకు వైద్యం చేస్తూ, ఇంజక్షన్లు ఇస్తున్నట్లు తనిఖీల్లో వెలుగు చూసినట్లు తెలిపారు. దీంతో సదరు నకిలీ వైద్యుడు పై సైతం ఒక డౌట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో నగరంలో ఇద్దరు నకిలీ వైద్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లుగా వన్ టౌన్ ఎస్హెచ్ఓ రఘుపతి వెల్లడించారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నకిలీ డాక్టర్లు.. ఇద్దరిపై కేసు నమోదు
విజిలెన్స్ అధికారి తనిఖీల్లో బయటపడిన బాగోతం
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యులు
- డాక్టర్ పట్టా లేకుండానే జనాలకు ట్రీట్మెంట్ చేస్తున్న వైనం
సత్యమేవ జయతే - నిజామాబాద్
నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గత కొంతకాలంగా మెడికల్ అధికారుల కండ్లుగప్పి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇద్దరు నకిలీ డాక్టర్ల బాగోతం బట్టబయలైంది. ప్రజలకు ప్రాణం పోసేవారు వైద్యులని ఒకపక్క జనాలు నమ్ముతుంటే, మరోపక్క మాత్రం జనాలను మోసం చేస్తూ ట్రీట్మెంట్ పేరుతో వారి వద్ద నుండి డబ్బులు దండుకోవడమే ఇద్దరూ నకిలీ వైద్యులు వృత్తిగా పెట్టుకున్నారు.
గత కొంతకాలంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఇలాంటి డాక్టర్ పట్టా లేకుండానే కంటి ఆసుపత్రిలో ఒకరు, ఫస్ట్ ఎయిడ్ పేరుతో మరొకరు డాక్టర్లుగా చలామణి అవుతున్న ఇద్దరు నకిలీ వైద్యుల బాగోతం ఎట్టకేలకు బయటపడింది. నిజామాబాద్ ఒకటవ టౌన్ ఎస్ హెచ్ ఓ బి. రఘుపతి తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ నగరంలోని బోధన్ బస్టాండ్ ప్రాంతంలో మహమ్మద్ సందాని అనే ఓ వ్యక్తి గత కొంతకాలంగా వైద్యుడిగా చలామణి అవుతూ ఫస్ట్ ఎయిడ్ హాస్పిటల్ నిర్వహిస్తున్నాడు.
అంతేకాకుండా జనాలకు ఇంజక్షన్లు చేయడం, చికిత్స చేయడంతో పాటు, గుల్కోస్లు సైతం పెడుతూ చికిత్సలు నిర్వహిస్తున్నాడు. శనివారం రోజు హైదరాబాద్ నుండి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి తనిఖీల నిమిత్తం వచ్చిన విజిలెన్స్ అధికారి మేకల రాజేష్ నిర్వహించిన సోదాల్లో ఇలాంటి డాక్టర్ సర్టిఫికెట్ లేకుండానే మహమ్మద్ సందాని జనాలకు ట్రీట్మెంట్ చేస్తున్నాడని గుర్తించారు. దీంతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్హెచ్ఓ తెలిపారు.
అలా గే నగరంలోని ఖలీల్ వాడి ప్రాంతంలో గల లయన్స్ కంటి దావఖానాలో సైతం విజిలెన్స్ అధికారి శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ హాస్పిటల్లో సైతం దొడ్డి ముంగటి సతీష్ అనే వ్యక్తి అస్తమాలజిస్ట్ పట్టా లేకుండానే రోగులకు వైద్యం చేస్తూ, ఇంజక్షన్లు ఇస్తున్నట్లు తనిఖీల్లో వెలుగు చూసినట్లు తెలిపారు. దీంతో సదరు నకిలీ వైద్యుడు పై సైతం ఒక డౌట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో నగరంలో ఇద్దరు నకిలీ వైద్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లుగా వన్ టౌన్ ఎస్హెచ్ఓ రఘుపతి వెల్లడించారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9 కి వాయిదా



సత్యమేవ జయతే - కోరుట్ల
కోరుట్ల : కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈనెల 20న జరుప తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9 తేదీకి వాయిదా వేసినట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు, ఐఎఫ్టియూ జిల్లా అధ్యక్షులు చింత భూమేశ్వర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎండి చౌదరి తెలిపారు. పట్టణంలోని సీ ప్రభాకర్ భవన్ లో కార్మిక సంఘాల నాయకుల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పహెల్గాంలో ఉగ్రదాడి తర్వాత భారత్ పాక్ మధ్య యుద్ధ వాతావరణం, తదనంతర రాజకీయ పరిణామాలు దృష్టిలో ఉంచుకొని సమ్మె వాయిదా వేసినట్టు తెలిపారు. కార్మిక సమస్యలు విన్నవించుటకు తగిన సమయం కాదనే ఉద్దేశంతో, దేశ భద్రతను దృష్టిలో ఉంచుకొని సమ్మె వాయిదా వేయడం జరిగిందన్నారు.
సమ్మె వాయిదా వేసిన ఈనెల 20న కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దుకై నిరసనలు ధర్నాలు, ఊరేగింపులు, సభలు, నిర్వహించాలని వారు కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు రామిల్ల రాంబాబు, దేశవేని నరసయ్య, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి టాపర్‌లుగా నిలిచిన విద్యార్థులను వైజాగ్ టూర్‌కి తీసుకెళ్లిన ప్రిన్సిపల్





సత్యమేవ జయతే - కరీంనగర్
కరీంనగర్ : పదవ తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బేగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అపూర్వ ప్రోత్సాహం అందించారు. పాఠశాలలో చదివిన ఇద్దరు విద్యార్థులు %-% పాగల రసీత (558 మార్కులు), శ్రీమంతులు లోహిత (557 మార్కులు) అత్యధిక మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్కా రాంకిషన్ రావు తన సొంత ఖర్చులతో ఆ ఇద్దరు విద్యార్థులను ఆదివారం విమానంలో వైజాగ్ తీసుకెళ్లారు. అక్కడ వారికి వివిధ పర్యాటక ప్రాంతాలను చూపించనున్నట్లు ఆయన తెలిపారు.
తమ గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన అందిస్తూ, పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయుడి చర్యను బేగంపేట గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రాంకిషన్ రావును గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించడం అభినందనీయమని వారు కొనియాడారు.

# ట్రాఫిక్ రూల్స్ పై పోలీస్ కమిషనర్ సీరియస్.. రూల్స్ అతిక్రమించిన వారి పై వినూత్న చర్యలు




సత్యమేవ జయతే - నిజామాబాద్
నిజామాబాద్ : నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య కమిషనరేట్ పరిధిలో ప్రతీ వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. ద్విచక్ర దారులు హెల్మెట్ ధరించడం, త్రిబుల్ రైడింగ్ చేయకూడదని, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, మితిమీరిన వేగంతో వాహనాలు నడిపే వారిని అదుపు చేయడంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయాలంటూ ఎప్పటికప్పుడు సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తున్నారు.
ఈ క్రమంలో శనివారం ఓ బైక్ పై ఇద్దరు యువకులు హెల్మెట్ ధరించకుండా మితిమీరిన వేగంతో నడుపుతూ వెళ్లడాన్ని పోలీస్ కమిషనర్ స్వయంగా చూసి, వారిని చేంజ్ చేయాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు. దీంతో ఆ బైకును వెంబడించి పట్టుకు వచ్చిన సిబ్బంది వారిని సిపి ముందు హాజరు పరిచినట్లు తెలిసింది. దీంతో సీపీ ఆదేశాల మేరకు ఇద్దరు యువకులు హెల్మెట్ ధర్మించి వాహనాలు నడపాలంటూ ప్ల కార్డు చేతిలో పట్టుకొని మూడు గంటల పాటు డ్యూటీ చేయాల్సిందిగా ఆర్డర్ వేశారు. దీంతో ఆదివారం రోజు మధ్యాహ్నం 12 గంటల నుండి మూడు గంటల వరకు ధర్నా చౌక్ లో ఒకరు, జిల్లా కోర్టు చౌరస్తా వద్ద మరొకరు ఇద్దరు యువకులు ప్లా కార్డులు పట్టుకొని రోడ్డు పక్కన నిలబడి ప్రచారం చేశారు. సిపి ఆదేశాల మేరకు నిబంధన అతిక్రమించిన వారి పై ఇలాంటి చర్యలు ఉంటాయని ట్రాఫిక్ సీఐ ప్రసాద్ వెల్లడించారు.

సత్యమేవ జయతే



## యాదవుల సంక్షేమాన్ని గాలికి వదిలిన కాంగ్రెస్ ప్రభుత్వం



సత్యమేవ జయతే - కరీంనగర్

కరీంనగర్ : రాష్ట్రంలో 16 శాతం జనాభా ఉన్న యాదవుల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు రాములు ఆరోపించారు. పెద్దపల్లి జిల్లాలో పర్యటించిన ఆయన పర్యటించారు. ముందుగా యాదవ యూత్ రాష్ట్ర నాయకుడు పెగడ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈదురుగాలులతో కురిసిన వర్షానికి కరెంటు తీగలు తెగిపడి 25 గొర్రెలు చనిపోయి ఆర్థికంగా నష్టపోయిన ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన వేల్పుల రాజ కొమురయ్యకు రూ.10 వేల పరిహారాన్ని అందజేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ లతా అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో యాదవులకు ఇచ్చిన హామీలను విస్మరించారని ఆరోపించారు.

ఏడాది గడుపుతున్న యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని తెలిపారు. అలాగే నామినేట్ పదవుల్లో యాదవులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఇతర కార్పొరేషన్ పదవుల కేటాయింపులో యాదవులను పట్టించుకోవడంలేదని తెలిపారు. యాదవులను పట్టించుకోకపోతే త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని తెల్చి చెప్పారు. వెంటనే యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.5 వేల కోట్ల నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు.

## త్వరగా ధాన్యం డబ్బులు రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ సత్య శారద



సత్యమేవ జయతే - వరంగల్ రూరల్

వరంగల్ రూరల్ :ధాన్యం కొనుగోలు ఓపిఎంఎస్ డేటా ఎంట్రీ వెంటవెంటనే పూర్తి చేసి ధాన్యం డబ్బులు రైతులకు త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. నెక్కొండ వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం కలెక్టర్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లులో ధాన్యం త్వరితగతిన అన్లోడ్ అయ్యేలా చర్యలు చేపట్టాలని డీఎంవోను ఆదేశించారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తాసిల్దార్ తో సమన్వయం చేసుకుంటూ హమాలీల సంఖ్యను పెంచుకొని త్వరగా ధాన్యాన్ని మిల్లులకు తరలించాలన్నారు.

వర్షాలు పడుతున్నప్పుడు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అందరూ చెప్పులు ధరించాలని ,చెట్ల కింద ఉండరాదని ధాన్యం తడవకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. కలెక్టర్ పర్యటనలో డీఈవో అనురాధ డీఎస్ఓ సురేఖ డి.ఎస్.జి.ఓ కిష్టయ్య, సివిల్ సప్లై డీఎం సంధ్యారాణి, ఏ డి ఆర్ డి ఓ రేణుకాదేవి, తాసిల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏవో నాగరాజు, ఏపిఎంలు శ్రీనివాస్, సుధాకర్, సిసి రవీందర్, ఏఈఓ వసంత, కొనుగోలు కేంద్రం ఇన్చార్జిలు సమత, సరిత, సతీష్ తోపాటు రైతులు హమాలీలు పాల్గొన్నారు.

## సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను గడువులోగా పూర్తి చేయండి : కలెక్టర్ సత్య శారద



సత్యమేవ జయతే – వరంగల్ రూరల్

వరంగల్ రూరల్ : సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ వరంగల్ నగరంలో కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులైన హాస్పిటల్ బ్లాక్లు, యుటిలిటి బ్లాక్, ధర్మశాల, కిచెన్, డైనింగ్, సెక్యూరిటీ, లాండ్రి, ఎక్విప్మెంట్, తదితర పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. పనులు 78 శాతం పనులు పూర్తయ్యాయని, అధికారులు కలెక్టర్ కు వివరించగా, సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని పనుల్లో మరింత వేగం పెంచి ఎట్టిపరిస్థితుల్లోనూ వచ్చే డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

వివిధ మెడికల్ విభాగాలను ఏర్పాటు చేయుటకు అవసరమైన స్థలం, మెడికల్ పరికరాలు ఎక్కడ అమర్చాలో సంబంధిత మెడికల్ విభాగాల అధిపతులు క్షేత్ర స్థాయిలో భవనంలో పరిశీలించి ఖరారు చేయాలని ఎంజిఎం పర్యవేక్షకులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్ అండ్ బి ఎస్ఈ నాగేంద్ర, ఎంజీఎం, కేఎంసీ సూపరింటెండెంట్లు కిషోర్, రాంకుమార్ రెడ్డి, టిజిఎంఎస్ ఐడిసి ఈఈ ప్రసాద్, డిఎం హెచ్ ఓ సాంబశివరావు, ఎల్ అండ్ టి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వడ్డీ వ్యాపారం చేస్తున్న కానిస్టేబుల్



**ఆస్తులు రిజిస్ట్రేషన్ చేయించుకుని బాకీలు ఇస్తున్న వైనం**

**- అధిక వడ్డీ వసూలు చేస్తూ, వేధింపులకు గురి చేస్తున్న ఖాకీ**

**- బాధితురాలి ఫిర్యాదు మేరకు కానిస్టేబుల్ పై కేసు నమోదు**

సత్యమేవ జయతే - నిజామాబాద్

నిజామాబాద్ : : ప్రజల ఆస్తులతో పాటు, వారికి రక్షణగా ఉండాల్సిన పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఓ కానిస్టేబుల్ వక్ర బుద్ధి బయటపడింది. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం చేస్తూ డబ్బులు అవసరం ఉన్న వారి దగ్గరికి స్వయంగా వెళుతూ వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయించుకుంటూ డబ్బులు అప్పుగా ఇవ్వడం వ్యాపారంగా పెట్టుకున్నాడు. అక్రమంగా వడ్డీ వ్యాపారం చేయడమే కాకుండా తన వద్ద డబ్బులు అప్పుగా తీసుకున్న వారి వద్ద నుండి ముక్కుపుండి మరి అధిక వడ్డీ వసూలు చేస్తూ లక్షల్లో లావాదేవీలు నడుపుతున్న ఓ సివిల్ కానిస్టేబుల్ వ్యవహార శైలి ఎట్టకేలకు బట్టబయలైంది. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.

**మెండోరా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న ఖాకీ**

మెండోరా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న కలివేరి గంగాధర్ (సీనియర్ కానిస్టేబుల్) గత కొన్ని సంవత్సరాలుగా అక్రమంగా చిత్తూరు నడపడంతో పాటు వడ్డీ వ్యాపారం సైతం కొనసాగిస్తున్నాడు. సదరు కానిస్టేబుల్ రూ.100 ఐదు శాతం చొప్పున అవసరం ఉన్నవారికి డబ్బులను బాకీలుగా ఇవ్వడమే వ్యాపారంగా కొనసాగిస్తున్నాడు. సదరు కానిస్టేబుల్ అవసరమున్న వారికి డబ్బులను ఊరికేనే ఇవ్వకుండా, వారికి సంబంధించిన ఆస్తులు ప్రాపర్టీలను తన పేరున రిజిస్ట్రేషన్ చేయించుకొని మరి అధిక వడ్డీకి డబ్బులు బాకీగా ఇస్తున్నాడు.

గత రెండేళ్ల క్రితం నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముండే ఓ మహిళకు డబ్బులు అవసరం ఉండడంతో విషయం తెలుసుకున్న సదరు కానిస్టేబుల్ నేరుగా ఆమె వద్దకు వెళ్లినట్లు సమాచారం. మీకు డబ్బులు అవసరం ఉన్నవి కదా నేను ఇస్తాను వడ్డీకి మీ దగ్గర ఉన్న రూ.20 లక్షల విలువ చేసే ప్లాటు తన పేరు మీద చేయాలంటూ తన పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిసింది. అనంతరం వడ్డీ పేరుతో సదరు మహిళను తరచూ ఇబ్బందులు పెడుతుండడంతో విసిగి వేసారి పోయిన బాధితురాలు శనివారం నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.

దీంతో కానిస్టేబుల్ గంగాధర్ పై రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై మహమ్మద్ ఆరిఫ్ కేసు నమోదు చేశారు. అలాగే మరొకరికి సైతం డబ్బులు అవసరం ఉండడంతో అధిక వడ్డీకి వారికి డబ్బులను బాకీగా ఇచ్చిన కానిస్టేబుల్ వడ్డీ కట్టాలంటూ వేధింపులకు గురిచేసినట్లు పోలీసుల దృష్టికి వచ్చినట్లు సమాచారం. దీంతో ఈ మరో సంఘటనలో సైతం కానిస్టేబుల్ గంగాధర్ పై సుమోటో కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## ఆర్ట్స్ కాలేజీలో నాయిని టీ10 క్రికెట్ లీగ్ ప్రారంభం



సత్యమేవ జయతే - హనుమకొండ

హనుమకొండ : విశాల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమకొండ ఆర్ట్సుఅండ్ సైన్స్కాలేజీ గ్రౌండ్స్లో నాయిని టీ-10 క్రికెట్ లీగ్ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కడియం కావ్య మ్యాచ్ను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకుని కాసేపు సరదాగా క్రికెట్ ఆడి అందరిని ఉత్సాహపరిచారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్రెడ్డి, కేఆర్ నాగరాజు, ప్రభుత్వ విప్ రాంచందర్నాయక్, మేయర్ గుండు సుధారాణి, ఫైనాన్స్కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కుడా ఛైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించి యథేచ్ఛగా వైన్ షాప్ అమ్మకాలు..! చర్యలు తీసుకోవాలని స్థానికుల

సత్యమేవ జయతే - మహబూబాబాద్

మహబూబాబాద్ : పట్టణ కేంద్రంలోని వైన్ షాప్ అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. సాధారణంగా వైన్ షాపుల అమ్మకాలు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే అమ్మకాలను కొనసాగించాలి. కానీ, అలా కాకుండా పట్టణంలోని బస్టాండ్ ఏరియాలో ఉన్న ఓ వైన్ షాప్ యజమాని ఉదయం ఎనిమిది గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు మద్యం అమ్మకాలను కొనసాగిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో రాత్రి సమయంలో వైన్ షాప్ పక్కన ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మద్యం ప్రియులు స్థానిక వాసులతో ఘర్షణకు దిగుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయాలను స్థానికులు అనేక మార్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలియజేసినా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా ఉండి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. మద్యం షాపు యజమాని ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న ఓ



అధికారితో సత్సంబంధాల వల్లనే యథేచ్ఛగా అమ్మకాలు కొనసాగుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఈ వైన్ షాప్ పైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ప్రజల మనిషి పుచ్చలపల్లి సుందరయ్య



సత్యమేవ జయతే - వరంగల్ రూరల్

వరంగల్ రూరల్ : పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కడియాల మనోహర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతిని సీపీఎం పార్టీ నల్లబెల్లి మండల కమిటీ నిర్వహిస్తుందని తెలిపారు. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించిన సుందరయ్య తన జీవితాన్ని ప్రజలకు అంకితమిచ్చిన గొప్ప నాయకుడన్నారు.

భూస్వామ్య, దోపిడీ వ్యవస్థను, దున్నేవాడికి భూమి నినాదంతో వెట్టిచాకిరి నిర్మూలన కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రముఖ పాత్ర నిర్వహించి రజాకార్లకు ఎదురొడ్డి పోరాడిన గొప్ప నాయకుడు అని ప్రశంసించారు. బడుగు, బలహీన వర్గాలతో పాటు కార్మిక, కర్షకుల కోసం అనునిత్యం పోరాడిన విప్లవ కమ్యూనిస్టు యోధుడు అన్నారు.

అలాగే ఉత్తమ పార్లమెంటేరియన్ సభ్యుడిగా నిత్యం ప్రజల కోసం పాటుపడుతూ ప్రజలే నా కుటుంబ సభ్యులు అని సంతానానికి కూడా దూరమై తన వంతు వ్యవసాయ భూమిని పేద ప్రజలకు పంచి ప్రజా పోరాటంలో ముందున్న నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. ఇంతటి మహనీయుడి వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్నందున అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో సీపీఎం మండల నాయకుడు బొడిగె సమ్మయ్య , తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు ఉపాధి కోసం శిక్షణ కార్యక్రమాలు



సత్యమేవ జయతే - చేర్యాల

చేర్యాల : గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో అభ్యసిస్తున్న విద్యార్థులతోపాటు గతంలో చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉపాధి కల్పన లక్ష్యంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ పి.మన్విచంద్ తెలిపారుచే.ర్యాలలో కొనసాగుతున్న జనగామ జిల్లా నర్మెట్టకు చెందిన తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకులంలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ పి.మన్విచంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి వర్షిణి ఉత్తర్వుల మేరకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు ఉచితంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఉంటుందన్నారు. 18 నుంచి 25 సంవత్సరాల వయస్సు కలిగిన విద్యార్థులు శిక్షణకు అర్హులన్నారు. ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులతోపాటు చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు నియమ నిబంధనల ప్రకారం శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ అనంతరం ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నామని తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ పూర్తి చేసిన, డిగ్రీ ఫైనలియర్ చదువున్న విద్యార్థులతోపాటు, చదువు మధ్యలో మానేసిన వారికి శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ పొందాలనుకునే విద్యార్థులు చేర్యాల గురుకులంలో ఈ నెల 19వ తేదీలోపు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

# మహిళలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించాలి : ఉప్పలపాటి శ్రీకాంత్

సత్యమేవ జయతే – మియాపూర్

మియాపూర్ : మహిళలు తమ ఆరోగ్యం పై మరింత శ్రద్ధ వహించాలని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుంటూ అనారోగ్యాల బారిన పడకుండా చూసుకోవాలని సూచించారు. మహిళా ఆరోగ్య వికాస్ తరంగిణి వింగ్ ఆధ్వర్యంలో గౌతమి విద్యా క్షేత్ర పాఠశాలలో ఆదివారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఇటీవలి కాలంలో మహిళలు క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారని ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా తగు సమయంలో గుర్తించలేక పోతుండడంతో ప్రమాదం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు క్యాన్సర్ నిర్ధారణ వైద్య పరీక్షలు చేయించుకొని వాటి బారిన పడకుండా ఉండాలని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కోరారు. ఈ వ్యాధిపై మహిళలలో మరింత అవగాహన కల్పించేలా స్వచ్ఛంద సంస్థల కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో విమలాదేవి, సుగుణ, మాధవి ప్రవీణ, మోహిని, పాపిరెడ్డి, చంద్ర ఓబుల్ రెడ్డి, సురేష్ కుమార్ రెడ్డి, అజయ్ కుమార్ రెడ్డి, శివ, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# జనాభా పెరుగుదలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు : ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

సత్యమేవ జయతే – కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ : పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సత్వర చర్యలు తీసుకుంటామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఇవాళ కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జయదర్శిని ఎంక్లేవ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మంచి నీటి సరఫరాను ఎమ్మెల్యేకేపీ వివేకానంద్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా, వెలుస్తున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా జయదర్శిని ఎంక్లేవ్ నందు నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించామన్నారు. రానున్న రోజుల్లో కూడా కాలనీలో మిగిలిపోయి ఉన్న అన్నీ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి అభివృద్ధి పరుస్తామన్నారు.

ఎప్పుడూ రుణపడి ఉంటా..

2023 సంవత్సరంలో జరిగిన ఎన్నికల ప్రచారాన్ని తాను మొదలుపెట్టింది ఇక్కడి నుండేనని, మీ అందరూ నన్ను నిండు మనసుతో ఆశీర్వదించి మెజార్టీతో గెలిపించినందుకు కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు.

అనంతరం వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. జయదర్శిని ఎంక్లేవ్ నందు మంచి నీటి సమస్య తీవ్రంగా ఉండేదని ఎమ్మెల్యే చొరవతో సమస్య పరిష్కారమైందన్నారు. మంచినీటి సమస్యను పరిష్కరింపచేసిన ఎమ్మెల్యేకు వెల్ఫేర్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ మున్సిపల్ ఛైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, నాయకుడు చింతల దేవేందర్ యాదవ్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండల్ రావు, వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ చిన్నా రెడ్డి, కోశాధికారి కృష్ణ కిషోర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ట్రబుల్.. నిర్మాణ దశలో నిలిచిన రోడ్లతో ప్రజల అవస్థలు



సత్యమేవ జయతే – రంగారెడ్డి

రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని గ్రామీణ ప్రాంత రోడ్లను అభివృద్ధి చేసేందుకు గత ప్రభుత్వం పెద్ద పీటవేసిన విషయం తెలిసిందే. పట్టణ రోడ్లను తలపించేలా గ్రామీణ రోడ్లు, లింకురోడ్ల అభివృద్ధికి గత బీఆర్ఎస్ సర్కార్ శ్రీకారం చుట్టింది. గ్రామీణ ప్రాంతాల రోడ్లు మీర్ఖాన్‌పేట నుంచి యాచారం వరకు నాలుగు లైన్ల రోడ్డుకు రూ.48కోట్లు, నందివనపర్తి నుంచి మేడిపల్లి వరకు 100 ఫీట్ల రోడ్డుకు రూ.29 కోట్ల నిధులను గత కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో భాగంగా కందుకూరు నుంచి యాచారం వరకు శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రధాన రహదారులను కలిపేలా నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణాన్ని చేపట్టింది. నందివనపర్తి నుంచి మేడిపల్లి వరకు ఫార్మాసిటీకి వేళ్లేందుకు 100 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులు చేపట్టింది. 14 కిలోమీటర్ల మేర రెండు రోడ్ల నిర్మాణానికి ఏకంగా రూ.77కోట్ల నిధులను మంజూరు చేసింది. ఇందులో కందుకూరు నుంచి మీర్ఖాన్‌పేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం గత బీఆర్ఎస్ హయాంలోనే పూర్తయ్యింది. ఔటర్ రింగ్‌రోడ్డును తలపించేలా రోడ్డు నిర్మాణం పూర్తయినప్పటికీ మీర్ఖాన్‌పేట నుంచి యాచారం వరకు నిర్మించే రోడ్డు నిర్మాణ పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో రోడ్డు గత కొన్ని నెలలుగా నిర్మాణ దశలోనే నిలిచి పోయింది. అటూ నందివనపర్తి–మేడిపల్లి రోడ్డు నిర్మాణం బ్రిడ్జిల నిర్మాణానికే పరిమితమైంది. ఈ రోడ్లకు మోక్షమెప్పుడో వేచి చూడాల్సందే మరీ.

– మీర్ఖాన్‌పేట–యాచారం రోడ్డుకు గ్రహనం

కందుకూరు మండలం మీర్ఖాన్‌పేట మైసమ్మ గుడి నుంచి నజ్దిక్ సింగారం, నందివనపర్తి మీదుగా యాచారం వరకు ప్రస్తుతం ఉన్న సింగిల్ రోడ్డును డబుల్‌రోడ్డుగా విస్తరించేందుకు గత ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చొరవతో రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు సైతం మంజూరు చేసింది. రూ.48కోట్ల నిధులతో చేపట్టిన మీర్ఖాన్‌పేట–యాచారం రోడ్డు పనులు మొదట్లో సాఫీగానే సాగాయి. రోడ్డు వెడల్పు పనులను వేగవంతంగా చేశారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లు, రాళ్లు తొలగించారు. రోడ్డు చదును చేసి వెడల్పు చేశారు. ఇంతలో ప్రభుత్వం మారడంతో ఆ రోడ్డు పనులు ఒక్కసారిగా అర్ధాంతరంగా నిలిచిపోయాయి. రోడ్డు వెడల్పులో భాగంగా ఉన్న బీటీ రోడ్డును తొలగించి చదును చేయడంతో మట్టి రోడ్డుగా మారింది. వర్షాలకు రోడ్డు మట్టి కొట్టుకుపోయి ఒక్కసారిగా దుమ్ము లేస్తున్నది. దీంతో ఆ రోడ్డుపై రాకపోకలు సాగించే ప్రయాణికులు దుమ్ము దూళితో నరకం చవిచూస్తున్నారు. వర్షానికి గంతలలో నీరు నిలవడంతో వాహనదారులు ఒక్క సారిగా జంకుతున్నారు. ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనదారులు సైతం అవస్థలు పడుతున్నారు. యాచారం నుంచి కందుకూరు త్వరగా చేరుకునే ప్రయాణికులు రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో గమ్యస్థానానికి సకాలంలో చేరుకోలేక పోతున్నట్లు వాపోతున్నారు. అప్పుడప్పుడు వాహనాలు అదుపుత తప్పి కింద పడటంతో తీవ్రగాయాల పాలవుతున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు. గత ఏడాదిన్నర కాలంగా ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డుపై స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించి అర్ధాంతరంగా నిలిచిన పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

– బ్రిడ్జి నిర్మాణాలకే పరిమితమైన నందివనపర్తి–మేడిపల్లి రోడ్డు

నందివనపర్తి నుంచి మేడిపల్లి మీదుగా హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటి వరకు రూ. 29కోట్లతో 100ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం ఉన్న సింగిల్ రోడ్డును 100ఫీట్ల రోడ్డుగా విస్తరించేందుకు సంకల్పించింది. రోడ్డు వెడల్పు పనులను సైతం ప్రారంబించారు. అయితే రోడ్డు మార్గంలో ఉన్న రెండు చిన్న కల్వర్టులను పెద్ద బ్రిడ్జిలుగా నిర్మించి వదిలేశారు. ఈ రోడ్డు సైతం బ్రిడ్జిల నిర్మాణానికే పరిమితమైంది. రోడ్డు నిర్మాణం సైతం మధ్యాంతరంగా నిలిచిపోవడంతో బ్రిడ్జిల వద్ద ప్రయాణికులు వాహనదారులు నిత్యం నానా అవస్థలు పడుతున్నారు. ఎదురుగా వస్తున్న వాహనం కనిపించకపోవడం, వర్షం కురిస్తే అక్కడ ఏర్పడిన గుంతల్లో నీరు నిలిచి చిన్న కుంటలను తలపించడంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తే నందివనపర్తి, మేడిపల్లి, బొల్లిగుట్టతండా, కొమ్మొనిబావి, గంటోనిబావి గ్రామాలకు చెందిన ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ప్రజలు బావిస్తున్నారు. నందివనపర్తి–మేడిపల్లి లింకు రోడ్డుకు మోక్షమెప్పుడోనని ప్రయాణికులు ఎదురు సైతం ఎదురు చూస్తున్నారు. రోడ్డును త్వరితగతిన పూర్తిచేయాలని నందివనపర్తి, మేడిపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

– పనుల నుంచి తప్పుకున్న కాంట్రాక్టర్

రోడ్డు నిర్మాణానికి సకాలంలో సరిపడా బిల్లులు రాకపోవడంతో రోడ్డు నిర్మాణానికి టెండర్ వేసిన కాంట్రాక్టర్ పనుల నుంచి తప్పించుకున్నాడు. అతనికి సుమారు రూ. 20కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో అతను పనుల నుంచి తప్పుకున్నట్లు తెలుస్తున్నది. దీంతో మరే కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టేందుకు ముందుకు రాకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పనులు నిర్మాణ దశలోనే నిలిచిపోయాయి. దీంతో ఈ పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయోనని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు. రోడ్డుపై ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

– డబుల్‌రోడ్డు పనులను పూర్తి చేయాలి..

యాచారం నుంచి మీర్ఖాన్‌పేట వరకు చేపట్టిన నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని నందివనపర్తి మాజీ సర్పంచ్ వర్త్యావత్ రాజునాయక్ డిమాండ్ చేశారు. గత కొన్ని నెలలుగా రోడ్డు విస్తరణ పనులు మద్యలో నిలిచిపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దుమ్ము, దూళి, అడుగడుగున గుంతలతో నిత్యం వాహనదారులు నరకం చూస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, సంబదదిత అధికారులు ఈరోడ్డుపై దృష్టి సారించాలి. గత ప్రభుత్వం గ్రామీణ రోడ్ల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసింది. అదే అభివృద్ధి పథాన్ని కొనసాగిస్తూ నిలిచిపోయిన రోడ్డు నిర్మాణ పనులను ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలి.

– నందివనపర్తి–మేడిపల్లి రోడ్డును నిర్మించాలి

నందివనపర్తి నుంచి మేడిపల్లి మీదుగా హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటికి 100 అడుగుల వెడల్పుతో నిర్మాణం చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని మేడిపల్లికి చెందిన పొద్దుటూరి రవీందర్‌గుప్తా అన్నారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా ఇప్పటికి కేవలం రెండు బ్రిడ్జిలు మాత్రమే నిర్మించి వదిలేశారు. రోడ్డుకు గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ నిర్మాణంలోనే పనులు నిలిచిపోవడం గమనార్హం. ప్రభుత్వం గ్రామీణ రోడ్లపై దృష్టి సారించి మేడిపల్లి–నందివనపర్తి లింకు రోడ్డును పూర్తి స్థాయిలో నిర్మించేందకు అన్ని విధాలుగా కృషి చేయాలి. లేదంటే ఆందోళన చేయాల్సి వస్తుందన్నారు.

# అంబాలలో కరెంటు మోటర్ల చోరీ.. ఆందోళనలో రైతులు



సత్యమేవ జయతే – వరంగల్ రూరల్

వరంగల్ రూరల్ : మండలంలోని అంబాల గ్రామ శివారులో వ్యవసాయ కరెంటు మోటర్లు గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. వ్యవసాయ పంటలు పూర్తికావడంతో ఎస్సారెస్పీ కాల్వకు ఏర్పాటుచేసిన వ్యవసాయ మోటర్లను శనివారం రాత్రి దుండగులు మోటర్లను పగలగొట్టి కాపర్ వైర్ ఎత్తుకెళ్లినట్లు చెప్పారు. సుమారు 15 కరెంటు మోటర్లు చోరీకి గురి కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కరెంట్ మోటర్ల చోరీతో తీవ్రంగా నష్టపోయామని, వెంటనే దుండగులను గుర్తించి పట్టుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. కరెంట్ మోటర్ల చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు.

# రైతును లాక్కెళ్లిన మొసలి.. చెరువులో ఉధృతంగా గాలింపు..24 గంటలు గడుస్తున్నా దొరకని జాడ



సత్యమేవ జయతే – నారాయణపేట

నారాయణపేట : నారాయణపేట జిల్లా కృష్ణ మండలం పరిధిలోని కూసుమూర్తి గ్రామ శివారులోని బీమా నదిలో మొసలి రైతును లాక్కెళ్లింది. నిన్నటి నుంచి నదిలో జాలర్లు వెతుకుతున్న ఇంకా జాడ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతు తిప్పన్న వరినారు మడి సిద్ధం చేసి మోటార్ ఆన్ చేశాడు.

ఫుట్‌బాల్ నుంచి నీరు మోటార్ కు రాకపోవడంతో ఫుట్‌బాల్‌లో ఏమైనా అడ్డు ఉందేమోనని చెత్త చేదారం తొలగించేందుకు, నదిలోకి దిగాడు. అక్కడే ఉన్న మొసలిని గమనించకపోవడంతో తిప్పన్నను పట్టుకుని నీటిలోకి లాక్కెళ్లింది. అక్కడే ఉన్న శివప్ప గౌడ వెంటనే గ్రామస్థులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో ఘటనాస్థలానికి చేరుకున్నారు. స్థానిక జాలర్లతో పాటు సమీప గ్రామాల్లోని జాలర్లతో సైతం గాలింపు చర్యలు మొదలు పెట్టినా ఇప్పటి వరకు ఆచూకీ లభించలేదు. స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం



సత్యమేవ జయతే – మహబూబానగర్

మహబూబానగర్ : రోడ్డు ప్రమాదంలో మరణించిన పద్మమ్మ కుటుంబాన్ని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదివారం మక్తల్ ప్రభుత్వాసుపత్రిలో పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొనగా ఆమె చనిపోయింది. పద్మమ్మ మరణానికి కారకులైన లారీ డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. జాతీయ రహదారిపై స్పీడును తగ్గించే విధంగా సంబంధిత అధికారులు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి, ప్రజల ప్రాణాలను కాపాడాలని సూచించారు.రోడ్డు ప్రమాదంలో మరణించిన పద్మమ్మ కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆదుకొని వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత హైవే అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విచారకమరని అన్నారు. హైవేపై స్పీడ్ నియంత్రణ సూచికలను ఏర్పాటుచేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే వెంట పట్టణ అధ్యక్షులు చిన్న హనుమంతు, మాజీ ఎంపీటీసీ ఆశ రెడ్డి, నాయకులు శంకర్, అశోక్, సాగర్ లతోపాటు తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులకు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత ఆశీర్వాదం



సత్యమేవ జయతే – యాదాద్రి భువనగిరి

యాదాద్రి భువనగిరి : యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని సింగారం మాజీ ఎంపీటీసీ పారుపల్లి సుమలతాలక్ష్మారెడ్డి సోదరుడి వివాహ వేడుకలు రాజాపేట చల్మెడి ఫంక్షన్ హాల్లో జరిగాయి. ఈ వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, చింతలపూరి వెంకటరామిరెడ్డి, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, రామిండ్ల నరేందర్, చెరుకు కనకయ్య, రెడ్డబోయిన రాజు, కర్ల కరుణాకర్ రెడ్డి, బొంగోని ఉప్పలయ్య, చింతల ఉప్పలయ్య, బోనాల వెంకటేష్, ఆకుల శ్రీశైలం తదితరులు ఉన్నారు.

సత్యమేవ జయతే



## బీఆర్ఎస్ కార్యకర్త మృతి పట్ల ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సంతాపం



సత్యమేవ జయతే - కొండాపూర్

కొండాపూర్ : కొండాపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన జంగిలి ప్రేమ్‌కుమార్ గంగారం గ్రామ శాఖ అధ్యక్షుడిగా పని చేస్తున్నారు. అయితే ప్రేమ్‌కుమార్ శనివారం అకస్మాత్తుగా మృతి చెందారు. ఆయన మృతి పట్ల సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రేమ్‌కుమార్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారని.. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా నిచ్చారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు చింతా సాయినాథ్ ప్రేమ్‌కుమార్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ప్రేమ్‌కుమార్ పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తమ కార్యకర్త మృతి చెందడం చాలా బాధాకరమని చింతా సాయినాథ్ పేర్కొన్నారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.

బీఆర్ఎస్ పార్టీ పరంగా కార్యకర్త కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీనిచ్చారు. చింతా సాయినాథ్ వెంట మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, మాజీ సర్పంచ్ నర్సింహులు, మాజీ ఎంపీటీసీ అర్చన అంజిరెడ్డి గ్రామస్తులు ఉన్నారు.

## భక్తులతో సందడిగా వర్గల్ ఆలయాలు





సత్యమేవ జయతే - వర్గల్

వర్గల్ : వర్గల్ భక్తుల రద్దీతో సందడిగా మారింది. వర్గల్ శ్రీ విద్యాసరస్వతీ ఆలయం, శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం, నాచగిరి శ్రీలక్ష్మి నృసింహస్వామి ఆలయాలు ఆదివారం ఆయాప్రాంతాలనుండి దేవదర్శనాలకోసం వచ్చిన భక్తులతో సందడిగా మారాయి. నాచగిరి నరసింహస్వామి క్షేత్రంలో భక్తులు పెద్దసంఖ్యలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఆచరించారు.

వర్గల్ శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో నేడు జరిగే విమాన రథోత్సవం సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేశారు. కాగా వేణుగోపాలస్వామిని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు దర్శించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షుడు అనిల్‌రెడ్డి తదితరులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

వర్గల్ మండల కేంద్రంలో వెలసిన అతిపురాతనమైన శ్రీ వేణుగోపాలస్వామి నవాహ్నిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం తెల్లవారు జామున 5 గంటలకు రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి రతోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, గీతాజ్ఞానమండలి సభ్యులు ఇప్పటికే తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు దేవతామూర్తులు పురవీధులలో వాహనసేవలో ఊరేగుతున్నారు.

## గుడుంబా తయారీ కోసం.. భారీగా బెల్లం, పట్టిక లారీ స్వాధీనం



సత్యమేవ జయతే - హుస్నాబాద్ హుస్నాబాద్ : మహారాష్ట్రలోని కేడ్గవా నుంచి హుస్నాబాద్‌కు గుడుంబా తయారీ కోసం తీసుకువస్తున్న బెల్లం, పట్టిక లారీని ఎక్సైజ్‌పోలీసులు పట్టుకున్నారు. ఈ లారీలో ఎనిమిది వేల కిలోల బెల్లం, 200 కిలోల పట్టికను గుడుంబా తయారీకొరకు తరలిస్తున్నట్లు సీఐ పవన్ తెలిపారు.

గుడుంబా తయారీ కోసం తీసుకువస్తున్న బెల్లం, పట్టిక లారీని ఎక్సైజ్‌పోలీసులు పట్టుకున్నారు. మహారాష్ట్రలోని కేడ్గవా నుంచి హుస్నాబాద్‌కు వస్తున్న లారీని శనివారం సాయంత్రం పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ పవన్ తెలిపారు. ఈ లారీలో ఎనిమిది వేల కిలోల బెల్లం, 200 కిలోల పట్టికను గుడుంబా తయారీకొరకు తరలిస్తున్నట్లు సీఐ పవన్ తెలిపారు.

పట్టణంలోని కవిత ట్రేడర్స్‌కు చెందిన వెంకటేశ్‌తోపాటు హుజురాబాద్, కరీంనగర్‌లకు చెందిన వ్యాపారుల కొరకు ఈ బెల్లం, పట్టికను తరలిస్తున్నట్లు లారీడ్రైవర్ వివరించినట్లు సీఐ చెప్పారు. బెల్లం, పట్టికను తరలిస్తున్న డ్రైవర్‌తోపాటు వ్యాపారులపై సైతం కేసులు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సీఐ పవన్ తెలిపారు.

ఈ లారీని పట్టుకునే విషయంలో ప్రత్యేకంగా కృషిచేసిన కానిస్టేబుల్ రాజును అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముర్ఫి, సీఐ పవన్‌లు అభినందించారు. టీంలో ఎక్సైజ్ ఎస్ఐ రూప, సిబ్బంది రాజమల్లారెడ్డి, ఖలీక్, రాజు, సతీశ్ తదితరులు ఉన్నారు.

# గురుకుల విద్యార్థులకు ఉపాధి కోసం శిక్షణ కార్యక్రమాలు



సత్యమేవ జయతే - చేర్యాల

చేర్యాల : గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో అభ్యసిస్తున్న విద్యార్థులతోపాటు గతంలో చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉపాధి కల్పన లక్ష్యంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ పి.మన్విచంద్ తెలిపారు.

చేర్యాలలో కొనసాగుతున్న జనగామ జిల్లా నర్మెట్టకు చెందిన తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకులంలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ పి.మన్విచంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి వర్షిణి ఉత్తర్వుల మేరకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు ఉచితంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఉంటుందన్నారు. 18 నుంచి 25 సంవత్సరాల వయస్సు కలిగిన విద్యార్థులు శిక్షణకు అర్హులన్నారు. ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులతోపాటు చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు నియమ నిబంధనల ప్రకారం శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ అనంతరం ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నామని తెలిపారు.పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ పూర్తి చేసిన, డిగ్రీ ఫైనలియర్ చదువున్న విద్యార్థులతోపాటు, చదువు మధ్యలో మానేసిన వారికి శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ పొందాలనుకునే విద్యార్థులు చేర్యాల గురుకులంలో ఈ నెల 19వ తేదీలోపు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

## చేనేత కార్మికులను గాలికొదిలి అందాల పోటీలు పెట్టడం సిగ్గు చేటు : సీతారాములు



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : జీవనోపాధి కరువై నేతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే ప్రభుత్వం అదేమీ పట్టించుకోకుండా అందాల పోటీలలో మునిగితేలుతుందని మాజీ ఎమ్మెల్సీ, చేనేత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు చెరుపల్లి సీతారాములు విమర్శించారు. మనసురాబాద్ డివిజన్ పరిధి సహరాస్టేట్స్ కాలనీలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘం సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో చేనేత కార్మికులు పొద్దంతా పనిచేసిన పూట గడవక ఆత్మహత్యలకు పాల్పడుతుంటే ఆదుకోక పోగా కోట్లు ఖర్చుచేసి రాష్ట్రంలో అందాల పోటీలు నిర్వహించటం ఏమిటని ప్రశ్నించారు.

చేనేత రుణాలు మాఫీచేస్తామని, నూలుపై సబ్సిడీ ఇస్తామని ప్రకటించి ఏడాది గడుస్తున్నా ఇప్పటికి అమలు కావడంలేదని అన్నారు. నూలుపై సబ్సిడీ వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేసి రుణ మాఫీ అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. 2024 ఆగస్టులో త్రిఫ్ట్ పథకం గడువు ముగిసినా ఇప్పటి వరకు త్రిఫ్ట్ పథకాన్ని పునరుద్ధరించలేదని తెలిపారు. జియో టాగ్ ఉన్న నేత కార్మికునితోపాటు ఇద్దరికి అనుబంధ కార్మికులకు కూడ త్రిఫ్ట్ పథకం వర్తింప చెయ్యాలని డిమాండ్ చేసారు.

చేనేత వస్త్రాలు టెస్కో ద్వారా కొనుగోలు చేయడంతో పాటు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, బడుగు శంకరయ్య, గుండు వెంకటనర్సు, గుర్రం నర్సింహా, సామలేటి రాజేందర్, చెన్న రాజేష్, చిదిరాల నారాయణ, పెంటయ్య, శేఖరయ్య, గజం శ్రీశైలం, గంజి రామచంద్రం పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి : ఎమ్మెల్యే తలసాని



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : అగ్నిప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం చార్మినార్ వద్ద గల గుల్జార్ హౌస్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకున్న విషయం తెలుసుకున్న వెంటనే ఆయన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. గాయపడిన వారికి ప్రభుత్వం మెరుగైన చికిత్స అందించాలని అన్నారు. ఈ ఘటన చాలా బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు.

భవిష్యత్ లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యాపారులు, ప్రజలు కూడా అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఇలాంటి ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై హై లెవెల్ కమిటీని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా శిథిలావస్థకు చేరిన భవనాల విషయంలో కూడా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన చెప్పారు.

## పార్కుల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే మాగంటి



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పార్కుల అభివృద్ధికి కృషి చేస్తానని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. ఆదివారం వెంగళరావునగర్ డివిజన్ సిద్దార్థనగర్ లో రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన పార్కు పునర్నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాగంటి మాట్లాడుతూ పార్కు అభివృద్ధికి నిధులు మంజూరు చేశామని పేర్కొన్నారు. కాలనీ వాసులు ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపేలా పార్కును సుందరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ దేదీప్య విజయ్, ఏ.ఈ అవినాష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శేఖర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీ కష్టార్జితాన్ని కాపాడుకోలేకపోతున్నారా.. ఈ మనీ హ్యాక్స్ గురించి తెలుసుకోవాల్సిందే..



ఖర్చుల భారం మిమ్మల్ని కలవరపెడుతోందా? సంపాదించిన ప్రతి పైసాను ఎలా పొదుపు చేయాలో దిక్కుతోచడం లేదా? అయితే, ఆర్థిక నిపుణులు చెబుతున్న కొన్ని ఆచరణాత్మక సూచనలు మీకోసం. మీ కష్టార్జితాన్ని కాపాడుకోవడానికి, ఆర్థికంగా స్థిరపడటానికి ఈ సులువైన మార్గాలు తప్పక ఉపయోగపడతాయి. ఈ సాధారణ చిట్కాలను అనుసరించడం ద్వారా ప్రతి ఒక్కరూ తమ డబ్బును సమర్థవంతంగా ఆదా చేసుకోవచ్చు ఆర్థికంగా స్థిరమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చు.సంపాదించిన ప్రతి రూపాయి విలువైనదే. అయితే, పెరుగుతున్న ఖర్చులతో డబ్బును ఆదా చేయడం చాలా మందికి సవాలుగా మారుతోంది. ఈ నేపథ్యంలో, ఆర్థిక నిపుణులు డబ్బు ఆదా చేయడానికి కొన్ని సులభమైన మార్గాలను సూచించారు. వాటిని పాటిస్తే మీ కష్టార్జితాన్ని సమర్థవంతంగా నిర్వహించవచ్చు.

ఖర్చులపై ఓ కన్నేయండి:

మొదటిగా మీరు ఎక్కడ, ఎంత ఖర్చు చేస్తున్నారో తెలుసుకోవడం చాలా ముఖ్యం. దీని కోసం మీ నెలవారీ ఖర్చుల జాబితాను తయారు చేసుకోండి. అనవసరమైన ఖర్చులను గుర్తించి వాటిని తగ్గించుకునే ప్రయత్నం చేయండి.

బడ్జెట్ రూపొందించుకోండి:

మీ ఆదాయం, ఖర్చులకు అనుగుణంగా ఒక బడ్జెట్‌ను రూపొందించుకోవడం ఆర్థిక ప్రణాళికలో ముఖ్యమైన భాగం. దీని ప్రకారం ఖర్చు చేస్తే డబ్బును ఆదా చేయవచ్చు.

ఆటోమేటిక్ పొదుపు:

ప్రతి నెలా కొంత మొత్తాన్ని ఆటోమేటిక్‌గా మీ పొదుపు ఖాతాకు బదిలీ చేసేలా ఏర్పాటు చేసుకోండి. ఇది మీరు అనుకోకుండానే డబ్బు ఆదా చేయడానికి సహాయపడుతుంది.

రుణాలను తగ్గించుకోండి:

అధిక వడ్డీ రేట్లు ఉండే రుణాలను వీలైనంత త్వరగా చెల్లించడానికి ప్రయత్నించండి. దీనివల్ల వడ్డీ రూపంలో పోయే డబ్బును ఆదా చేసుకోవచ్చు.

షాపింగ్‌లో తెలివిగా ఉండండి:

ఆన్‌లైన్ లేదా నేరుగా షాపింగ్ చేసేటప్పుడు ధరలను పోల్చి చూడటం, డిస్కౌంట్‌లు మరియు ఆఫర్‌ల కోసం చూడటం మంచిది. అవసరం లేని వస్తువులను కొనకుండా ఉండటం కూడా పొదుపునకు మార్గం.

యూటిలిటీ బిల్లులపై దృష్టి:

విద్యుత్, నీరు వంటి యుటిలిటీ బిల్లులను తగ్గించడానికి ప్రయత్నించండి. అవసరం లేనప్పుడు లైట్లు, ఫ్యాన్లు ఆపివేయడం, నీటిని పొదుపుగా వాడటం వంటి చిన్న చిన్న చర్యలు కూడా పెద్ద మొత్తంలో డబ్బు ఆదా చేయడానికి సహాయపడతాయి.

ఆహార వ్యర్థాలను తగ్గించండి:

ఆహారాన్ని వృథా చేయకుండా ప్లాన్ చేసుకోవడం వల్ల డబ్బు ఆదా అవుతుంది. మిగిలిన ఆహారాన్ని తిరిగి ఉపయోగించడం లేదా అవసరమైన మేరకే వండుకోవడం మంచిది.

ఆర్థిక నిపుణులు సూచించిన ఈ సాధారణ చిట్కాలను అనుసరించడం ద్వారా ప్రతి ఒక్కరూ తమ డబ్బును సమర్థవంతంగా ఆదా చేసుకోవచ్చు ఆర్థికంగా స్థిరమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చు.

# ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యం కూడా.!

ఏ పంట వేసిన కేవలం జీవనోపాధి కోసం మాత్రమే, ఏ ఆహారం తీసుకున్నా ఆరోగ్యం కోసం మాత్రమే. ఆరోగ్యమే ఆనందం. ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యానికి పునాది మాత్రం రసాయన రహిత సేంద్రియ పంటలే. హరిత విప్లవం నుంచి నేటి వరకు ప్రపంచాన్ని పట్టి పీడించే రసాయన పద్ధతులపై క్రమంగా విముఖత పెరుగుతుంది. ప్రపంచమంతా నేడు సేంద్రియ జపం చేస్తోంది. సకల అనర్థాలకు మూలమైన రసాయన ఎరువులు, పురుగుమందులకు దూరంగా ఉంటూ ప్రకృతి పర్యావరణ విధానాలకు ఆదరణ చూపుతున్నారు. రసాయనక సాగులో ఉన్న లోపాలను గుర్తించి ప్రకృతి బాట పట్టిన రైతులు ఎందరెందరో. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఆరోగ్య సంక్షోభం, అనార్యోగం. కాలుష్యం అనేది నాణ్యమైన ఆహార ఉత్పత్తుల కొరత వంటి అంశాలు ఎంతో మందిని ప్రకృతి వ్యవసాయం వైపు నడిపిస్తున్నాయి.



**ఆరోగ్యమే మహాభాగ్యం**

జనాభా వేగంగా పెరుగుతుంది. జనాభా ఆహార అవసరాలు తీర్చేందుకు పెద్ద ఎత్తున ఆహార పంటల సాగు చేస్తున్నారు. అయినా ఒక్కసారి వరదలు, కరువు, చీడపీడల వల్ల పంట నష్టం తప్పడం లేదు. ఇలాంటి సమయంలో కూరగాయలు, ధాన్యం ధరలు పెరిగిపోయి జనం గగ్గోలు పెడుతున్నారు. అనారోగ్యాలకి కారణమయ్యే మందుల పంటలు వద్దనుకునే వారికి పరిష్కారం మిద్దె తోట. ఇది ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యానికి వరం కూడా. ఒకప్పుడు చిరు దివ్వెగా మొదలైన మిద్దెతోట నేడు కాంతి పుంజమై ప్రకాశిస్తోంది. నగరవాసులు అంతా ఒకర్ని చూసి మరొకరు స్ఫూర్తి పొంది మిద్దె తోటలను విస్తరింప చేస్తున్నారు.తోట పని మాకు చేత కాదు, మావల్ల కాదన్న వారు కూడా మేము సైతం అంటూ ముందుకు వస్తున్నారు. నేడు ప్రతి నగరంలో డాబా సేద్య దారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. సొంతింటి పంటకు మించిన మాధుర్య వంట లేదంటే పంటలు పండిస్తున్నారు. ఇంటికి కావాల్సిన పండ్లు కూడా పండిస్తూ ఇంటి పంట రుచులు ఆస్వాదిస్తున్నారు. ఒకప్పుడు గ్రామాల్లో వేసే మిద్దె తోటలు ఇప్పుడు పట్టణాలకు కూడా పాకాయి. ఉన్న కొద్దిపాటి స్థలంలోనే ఆకుకూరలు, పండ్లతోటలు వేస్తూ లాభాలు పొందడమే కాకుండా ఆరోగ్యాన్ని పొందుతున్నారు.

**డాబాలపై సేంద్రియ సాగు**

కూరగాయలు కొనడానికి అయ్యే ఖర్చులు తగ్గించుకోవడం, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పెరటి తోటల పెంపకమే మార్గం. పట్టణ ప్రాంతాలలో పోషక పదార్థాల నిచ్చే కూరగాయలను పెంచి అందరికి ఆదర్శం అవుతున్నారు. పెరుగుతున్న జనాభాను, పోషకాహార లోపాన్ని, కూరగాయల ధరలను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన తాజా కూరగాయల్ని, ఆకుకూరల్ని, పండ్లను అందుబాటులోకి తెచ్చేందుకు ఇంటి దివ్యవరం. పెరటి తోటల పెంపకం%ిా% డాబా పైన సేంద్రీయ పద్ధతిలో కూరగాయలను పండించుకొని తాజా ఆహారాన్ని కొంతవరకు పొందవచ్చు.

గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లోని డాబాలపై సేంద్రియ సాగు ద్వారా టి అవసరాలకు సరిపడే కూరగాయలు పండించుకోవచ్చు. అంతే కాదు ఖాళీ స్థలం ఎక్కువగా ఉంటే లక్షల్లో ఆర్జించవచ్చు. టెర్రస్ గార్డెన్ గురించి చాలా మందికి తెలుసు. కానీ భవనాలపై చిన్న చిన్నగా ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఇంటిల్లిపాదికీ కావాల్సిన కూరగాయలు పండ్లు పండించుకోవచ్చు. ఎలాంటి పురుగు మందులు, రసాయనాలతో పనిలేకుండా సేంద్రియ పద్ధతిలో ఆరోగ్యకరమైన ఉత్పత్తులను తీయవచ్చు. కేవలం వ్యవసాయ పొలాల్లోనే కాదు, ఖాళీ జాగాలో, ఇంటి పైకప్పు పైన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు సాగు ద్వారా ధరలను కూడా నియంత్రించవచ్చని వ్యవసాయ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఇంటి పైకప్పుపై కనీసం వంద చదరపు అడుగుల స్థలంలో కూడా ఏటా 300 కిలోల కూరగాయల దిగుబడి తీయవచ్చని పరిశోధనల ద్వారా తేలింది.

**వ్యవసాయ భూములపై ఒత్తిడి తగ్గించాలి**

పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలను తీర్చేందుకు సాగు భూములపై ఒత్తిడి పెంచుతున్నారు. దీంతో భూములు సారాన్ని కోల్పోతున్నాయి. మరోవైపు పట్టణాలు వేగంగా విస్తరించడంతో సాగు భూమి తగ్గిపోతుంది. వీటికి తోడు ఎల్ నినో, లానినో ప్రభావంతో వరదలు, కరువు పరిస్థితులు వెంటాడుతున్నాయి. వీటిని అధిగమించి ఆహార అవసరాలు తీర్చుకోవాలంటే పెరటి సేద్యం, మిద్దె సేద్యం తప్పనిసరి, పట్టణాల్లో, గ్రామాల్లో ఏ కొద్ది ఖాళీ స్థలం ఉన్న అందులో సేంద్రియ పద్ధతిలో కూరగాయలు సాగు చేసుకోవాలి.

ఖాళీ స్థలాలు అందుబాటులో లేకుంటే ఇంటి పై కప్పులపై కూరగాయల సాగు చేపట్టవచ్చు. విశ్రాంత ఉద్యోగులు, గృహిణులే కాదు, వారాంతంలో ఉద్వయోగులు గార్డెన్ లో పని చేయడం ద్వారా ఆరోగ్యంతోపాటు, ఇంటికి కావాల్సిన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు పండించుకోవచ్చు. ఎక్కువ ఖాళీ స్థలం, ఇంటి పై కప్పు అందుబాటులో ఉంటే నెలకు కనీసం రూ.10 వేల నుంచి లక్షల్లో ఆర్జించవచ్చు.

**పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు**

పట్టణాల్లో నివసించే వారికి గ్రామాల్లో లాగా అంతగా ఖాళీ స్థలం ఉండదు. అయితే ఉన్న స్థలంలోనే పెరటి తోటల పెంపకాన్ని చేపట్టవచ్చు. దీనివల్ల ఆహ్లాదకరమైన వాతావరణం తో పాటు, రసాయనాల ప్రభావం లేని కూరగాయలను పొందవచ్చు. పరిసరాల ప్రాంతాల్లో ఉన్నటువంటి ఖాళీ స్థలాల్లో పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు చేస్తున్నారు. కూరగాయల పెంపకం పై బడి పిల్లలకు అవగాహన కల్పించడంతో పాటు పిల్లలు మధ్యాహ్న భోజనానికి అవసరమయ్యే కూరగాయలను పండించవచ్చు.

**ఏడాది పొడవునా కల్తీ లేని కూరగాయలను తినవచ్చు.**

రోజురోజుకు కూరగాయల రేట్లు పెరుగుతున్న నేపథ్యంలో పెరటి తోట సాగు విధానం అందరికీ అనుకూలంగా ఉంటుంది.. పెరటి తోటల పెంపకంలో ఎట్టి పరిస్థితిలోనూ విషపూరితమైన రసాయన మందులు వాడరాదు. పెంపకంలో చిన్న చిన్న పద్ధతులు పాటించడం ద్వారా మంచి దిగుబడి తో పాటు నాణ్యమైన కూరగాయలను పొందవచ్చు.పెరటి తోటల పెంపకం వలన ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఏడాది పొడవునా కూరగాయలు పొందవచ్చు.కల్తీ లేని కూరగాయలను ఇంట్లోనే తక్కువ ఖర్చుతో పొందవచ్చు. అధిక పోషక విలువలు కలిగిన తాజా కూరగాయలు లభిస్తాయి..కుటుంబ సభ్యులకు, చిన్న పిల్లలకు మొక్కల పై ఆరోగ్యం పైన పోషక విలువలు కలిగిన ఆహార నియమాలపై అవగాహన పెంచవచ్చు. పెరటి మొక్కల పెంపకం వలన మానసిక ఉల్లాసమే కాక, శారీరక వ్యాయామానికి కూడా ఉపయోగపడుతుంది.

**అసలు ఏం చేయాలి**

సాగుచేసే పెరటి తోటల విషయంలో చాలా శ్రద్ధ తీసుకోవాలి. ముందుగా పశువుల ఎరువు వేసి నేలను చదును చేయాలి. తర్వాత పాదులు తీసుకుని విత్తనాలను సరైన దూరంలో విత్తుకోవాలి. విత్తిన వెంటనే తేలికపాటి నీటి తడులు ఇవ్వాలి. ఐదారు రోజులకు ఒకసారి నీటి తడులు ఇవ్వాలి. వేడి వాతావరణం లేకుండా చూసుకోవాలి. ఎప్పటి కప్పుడు కలుపు సమస్య లేకుండా ఎండ, సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. తోటలకు నీటి వసతి దగ్గర ఉండే విధంగా చూసుకోవాలి. విత్తనాలు విత్తేటప్పుడు సరైన దూరం పాటించాలి.టమాటా మొక్కలు నాటిన వెంటనే కర్రలతో లేదా స్టేకింగ్‌తో ఊతం ఏర్పాటు చేయాలి. జాతి కూరగాయలైన కాకర, బీర, సొర వంటి వాటికి పందిర్లు పాకించాలి. ఇంటి పైకప్పుపై నేరుగా మట్టి పోసి సాగు చేయడం సాధ్యం కాదు. అందుకే కుండీలు ఏర్పాటు చేసుకోవాలి. లేదా పాలిథిన్ షీట్ కవర్ వేసుకుని చిన్ని చిన్న గదులు తయారు చేసుకోవాలి. వర్షపు నీరు, మొక్కలకు పోసిన నీడి తడి ఇంటి పైకప్పుకు చేరకుండా జాగ్రత్తలు పాటించాలి. ఇంకా కొంచెం పెట్టుబడి పెట్టగలిగితే షేడ్ నెట్, పాలీహౌస్ ఏర్పాటు చేసుకోవచ్చు. ఇలాంటి ఏర్పాట్లు చేసుకుంటే ఏడాదంతా కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు దిగుబడి తీయవచ్చు. మీ ఇంటి అవసరాలకే కాదు. మీ కాలనీ లోని అందరి అవసరాలు తీర్చవచ్చు. డబ్బు కూడా సంపాదించవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో టెర్రస్ గార్డెన్ చేసే వారికి రాయితీపై పరికరాలు కూడా అందజేస్తున్నారు.

# భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!

విదేశీ పంటలను కూడా భారతదేశంలో రైతులు విస్తారంగా సాగుచేస్తున్నారు. లాభాలు వచ్చే ఏపంటైనా సరే రైతులు తమకున్న కమతంలోనే సాగు చేస్తు దిగుబడులను పొందుతు మార్కెట్ లో లాభాలను చవిచూస్తున్నారు. ఇండోనేషియా, సింగపూర్ దేశాలకే పరిమితమైన చెకుర్మనీస్, ప్రస్తుతం భారత్‌లో కూడా సాగు చేస్తున్నారు.

దీన్ని శాశ్వత ఆకు కూరగా పిలుస్తారు. ఇది అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుని అధిక దిగుబడినిస్తుంది. దీనిలో అనేక పోషకాలు ఉండటంతో ఔషధాల తయారీతో కూడా దీనిని వాడుతున్నారు. ఈపంటను కేరళలలో పెంచుతున్నారు. దీనిని పెరటి మొక్కగా కూడా పెంచుతారు. కంటి సమస్యల నివారణకు, జ్వరం తగ్గడానికి దీనిని ఎక్కువగా వాడుతారు.



**ఒక్కో మొక్క రూ.25**

చెకుర్మనీస్ మొక్క విదేశాలలో బాగా విస్తరించింది. అంతేకాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని దేశ విదేశాలకు ఈమొక్క బాగా పాకింది. దీనిలో విటమిన్ %ఖ% ఎక్కువగా ఉంటటం వల్లన ఇది కంటి సమస్యలను నివారిస్తోంది. దీని ఆకులతో పశువుల మేతగాను, కోళ్లకు మేతగాను దీనిని వాడుతున్నారు. అంతేకాకుండా సలాడ్, సూప్ గా వాడుతున్నారు. చెకుర్మనీష్ మొక్క అన్ని రకాల నేలల్లో పెరుగుతుంది. ఇది కొంతవరకు నీడను తట్టుకోగలదు. కాండం కటింగ్ ద్వారా మరియు తాజా విత్తనాల ద్వారా కూడా వేస్తారు.

**వ్యవసాయంలో రక్షక పంటల ప్రాముఖ్యత.!**

ఈమొక్కలు వెంకటరామన్నగూడెం, హార్టీకల్చర్ రీసెర్చ్ స్టేషన్, డా. వై.యస్.ఆర్. హార్టీకల్చర్ యూనివర్సిటీలో అందుబాటులో ఉన్నాయి. ఒక్కో మొక్కను రూ. 25/-కు విక్రయిస్తున్నారు. వరుస నుండి వరస దూరం 30 సెం.మీ. మరియు మొక్క నుండి మొక్క మధ్య దూరం 10-15 సెం.మీ ఉండాలి. ఒక మొక్కకు వార్షిక దిగుబడి 3 కిలోల ఆకులు మరియు హెక్టారుకు 30 టన్నుల ఆకులను సంవత్సరంలో పండించవచ్చు.

## వేరుశనగ కాయలను నిల్వఉంచేటప్పుడు

# రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు.!



భారతదేశంలో పండించే ముఖ్యమైన నూనగింజల్లో వేరుశనగ ప్రధానమైనది. ప్రస్తుతం అనేక ప్రాంతాలలో వేరుశనగ కోతలు ప్రారంభమైనాయి. కొన్నిచోట్ల వేరుశనగ కోతలు పూర్తయ్యాయి. కోతలు పూర్తయిన తర్వాత సరైన జాగ్రత్తలు పాటిస్తేనే ఈవిత్తనాన్ని రాబోయే ఖరీఫ్ లో విత్తనం కోసం వాడుకోవచ్చు. లేదంటే విత్తనం పుచ్చు పట్టి పనికి రాకుండా పోతుంది.

ఈబాధల నుండి విముక్తి పొందాలంటే రైతులు వేరుశనగ కోతలు మొదలుకొని నిల్వ చేసేంతవరకు తగు జాగ్రత్తలు పాటించాలి. వేరుశెనగను 70- 80% మొక్కల ఆకులు, కొమ్మలు, పసుపు వర్ణం గా మారి, కాయ డొల్ల లోపలి భాగం నిలువుగా మారినప్పుడు కోయాలి. కోత సమయంలో నేలలో తగినంత తేమ ఉండాలి.

**కోత తర్వాత జాగ్రత్తలు**

కోసిన పంటను తగిన తేమ వచ్చేవరకు మొక్కనుండి కాయలు వేరు చేయుటకు ముందు ఎండబెట్టాలి. ఇది రెండు విధాలుగా చేయవచ్చు, కాయలు పైభాగానికి వచ్చినట్లు వేరుశనగ మొక్కలను చిన్న చిన్న కుప్పలుగా వేయాలి.

లేదా మొక్కలను కర్రలకు కట్టి కాయలు పక్కకు వచ్చేటట్లు చేసి ఎండబెట్టవచ్చు. కాయలలో ఎక్కువ తేమశాతం ఉండే ఎండలో ఆరబెట్టకుండా తేమని 7-8 శాతానికి తీసుకురావాలి. ఇందుకుగాను వేడి గాలిని వదిలి పరికరాన్ని ఉపయోగించడం వలన కాయలను ఎక్కువ ఎండలో ఎండబెట్టుకోకుండానే తేమను తగు శాతానికి తీసుకురావచ్చును. కాయలను కదిలిస్తే ఘళ్ళుమని శబ్దం వచ్చినప్పుడు కాయలు బాగా ఎండినట్లు అర్థం.

**వేరుశనగలో రసం పీల్చు పురుగుల సమగ్ర యాజమాన్యం.!**

కాయలు పూర్తిగా ఎండక ముందే వర్షం వస్తే, వర్షం ఆగిన తర్వాత కాయలు మరల ఎండబెట్టాలి. లేదంటే శిలింద్రం త్వరగా ఆశిస్తోంది. రబీ కాలంలో పీకేటప్పుడు వాతావరణ ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే ఎక్కువగా ఉంటుంది.

అలాంటప్పుడు కాయలను నేరుగా ఎండలో ఆరబెట్టకూడదు. నీడలో అరబెట్టాలి. ఎండబెట్టేటప్పుడు వేరే రకాల కాయలు కలవకుండా చూసుకోవాలి. విత్తనం కోసం ముదిరిన కాయలను నిల్వ చేసుకోవాలి.

**గాలి వెలుతురు బాగా ఉండాలి.**

కాయలను నిల్వ చేయడానికి శుభ్రమైన లోపల పాలిథీన్ లైనింగ్ ఉన్న గోనెసంచులను వాడాలి. కాయలను నింపిన సంచులను గాలి వెలుతురు బాగా ఉన్న గదిలో ఉంచాలి. బస్తాలను నేరుగా నేలపై పెట్టుకుండా ఒక అడుగు ఎత్తు చెక్క బల్లను పరిచి వాటి మీద మూటలను ఒకదానిపై ఒకటి పది బస్తాలు చొప్పున ఒక వరుసలో ఉంచాలి. కాయలు ఎక్కువ కాలం మొలకెత్తే శక్తిని కోల్పోకుండా ఉండాలంటే నిల్వ చేసే ఉష్ణోగ్రత తక్కువ ఉండాలి కాయలను నెలకొకసారి పరిశీలించి పురుగు ఉధృతిని బట్టి క్రిమిసంహారక మందులను కొట్టాలి.

## వానాకాలంలో పశువుల్లో

# తర్వగా వచ్చే వ్యాధులు.!



పశువులకు సోకే వ్యాధుల్లో గొంతు వాపు ప్రమాదకరమైనది. ఈవ్యాధిని గురక వ్యాధి అని కూడా పిలుస్తారు. వర్షాకాలంలో పశువులకు సూక్ష్మజీవుల వలన సంక్రమిస్తుంది. ఇది పశువుల్లో తొలకరి వర్షాలు పడినప్పుడు కలుషితమైన నీరు మేత ద్వారా రోగనిరోధక శక్తి తగ్గి వ్యాధులు వ్యాధి బారిన పడతాయి. వర్షాకాలంలో వ్యాధి ఎక్కువగా దున్నలు గేదెలలో వస్తోంది. నీరసంగా ఉన్న పశువులకు వ్యాధి త్వరగా సోకుతోంది. పల్లపు ప్రాంతాలలో వర్షపు నీరు నిలిచే ప్రాంతాలలో ఈవ్యాధి ఎక్కువగా వస్తుంది. ఇది అంటువ్యాధి ఇతర పశువులకు సోకుతుంది. ఈవ్యాధి పాడిపశులకు సోకితే రైతు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఈవ్యాధి పాశ్చరెల్లా ముల్లోసిడా అనే సూక్షజీవి వల్లన వస్తుంది. ఈ సూక్ష్మజీవి ప్రధానంగా ఉష్ణ దేశాల్లో వ్యాపించి ఉంటుంది.

**పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా వ్యాధి**

రాష్ట్రంలో ఈసూక్ష్మజీ వ్యాప్తి చెందినందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున తగు జాగ్రత్తగా వ్యవహరించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ప్రాంతాలలో పాడి గేదెలు ఆవులు వ్యాధి బారిపడినట్లు చెప్తున్నారు. ఎనిమిది నెలల నుంచి రెండేళ్లలోపు ఉన్న పశువులకు వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గొంతు వాపు వ్యాధి బారిన పశువులను మిగతా పశువులతో కలిపి ఉంచితే వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఒకే పాకలో ఉంచకుండా వాటిని వేరు చేయాలి. వ్యాధి సోకిన పశువు తిన్న గడ్డిని ఆర్యోగ్యకరమైన పశువు తిన్నడం వల్లన ఈవ్యాధి సోకే ఆవకాశం ఉంటుంది. వ్యాధి సోకిన పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ఒక ప్రాంతం నుంచి వేరొక ప్రాంతానికి పశువులను రవాణా చేసినప్పుడు వ్యాధి సోకుతుంది.

**భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!**

**ప్రతి ఏటా టీకాలు వేయించాలి..**

వ్యాధికారక సూక్ష్మజీవులు పశువుల శరీరంలోనికి ప్రవేశించిన రెండు నుంచి ఐదు రోజుల్లోపు వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. జర్వం తీవ్రత 14 డిగ్రీల వరకు ఉంటుంది. చర్మం వదులుగా ఉన్న చోట ద్రవం చేరి గొంతు బాగా ఉబ్బి ఉంటుంది. చేతితో గట్టిగా ఒత్తితే గుంట మాదిరిగా ఏర్పడుతోంది. కళ్ళ నుంచి నీరు ముక్కు నుంచి ద్రవం కారుతోంది. పశువులకు శ్వాస తీసుకోవడం కష్టం అవుతుంది. ముక్కు నుంచి రసపూరితమైన ద్రవాలు కారుతూ ఉంటాయి. ఊపిరితిత్తులు శ్వాస వాహికలో పుండ్లు ఏర్పడి చీము చేరుతోంది. విపరీతంగా దగ్గు వస్తోంది. పశువు ఆయాస పడుతూ శ్వాస పిలుస్తోంది. శ్వాస మరీ కష్టమై నాలుక బయటకు తీస్తోంది. ఒక్కోసారి వ్యాధి సోకిన పశువు లక్షణాలు 24 గంటల్లోపు మృత్యువాత పడే అవకాశం ఉంటుంది. ప్రయోగశాలలో రక్త పరీక్ష చేయించి బైపోలర్ గ్రామ్ నెగిటివ్ బ్యాక్టీరియాని గుర్తించడం వలన వ్యాధిని నిర్ధారిస్తారు. పశువు చనిపోయిన తర్వాత శవపరీక్ష చేసి కూడా వ్యాధిని నిర్ధారించవచ్చు. వర్షాకాలం ముందు జూన్, జూలైలో పశుసంవర్ధక శాఖ ప్రభుత్వం వారు ఉచితంగా అందించే వ్యాధినిరోధక టీకాలు వేయించాలి. ఆతర్వాత ప్రతి ఏటా వ్యాధి నివారణ కోసం టీకాలు వేస్తూ ఉండాలి.

సత్యమేవ జయతే



# మీ థైరాయిడ్ పనితీరును మెరుగు పరచడానికి 3 యోగా ఆసనాలు

ఆరోగ్యకరమైన జీవనశైలి థైరాయిడ్ వ్యాధితో బాగా జీవించడానికి మీకు సహాయపడుతుంది. థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరిచేందుకు మరియు మీ జీవక్రియను పెంచడానికి ఈ యోగా ఆసనాలను మీ దినచర్యలో చేర్చడానికి ప్రయత్నించండి. దాదాపు ప్రతి మూడవ భారతీయుడు ఏదో ఒక రకమైన థైరాయిడ్ రుగ్మతతో బాధపడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. బరువు పెరగడానికి మరియు హార్మోన్ల అసమతుల్యతకు థైరాయిడ్ సమస్యలు ప్రధాన కారణాలలో ఒకటి. ఈ పరిస్థితి పురుషులతో పోలిస్తే మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. థైరాయిడ్ రుగ్మతలు నిరపాయమైన గోయిటర్ (విస్తరించిన గ్రంథి) నుండి ప్రాణాంతక క్యాన్సర్‌కు చికిత్స అవసరం లేదు. ఆరోగ్యకరమైన జీవనశైలి, ఇందులో మంచి పోషణ, క్రమమైన వ్యాయామం, థైరాయిడ్ వ్యాధితో బాగా జీవించడంలో మీకు సహాయపడుతుంది. వాస్తవానికి, మీ దినచర్యకు యోగా జోడించడం మీ థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో మరియు మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రధానంగా రెండు రకాల థైరాయిడ్ రుగ్మతలు ఉన్నాయి – హైపోథైరాయిడిజం (తగినంత థైరాయిడ్ హార్మోన్లు లేకపోవడం) మరియు హైపర్ థైరాయిడిజం (అధిక థైరాయిడ్ హార్మోన్లు కలిగి ఉండటం). ప్రధాన కారణాలలో ఒకటి మన దైనందిన జీవితంలో ఒత్తిడి. థైరాయిడ్ గ్రంథి మీ శరీరంలోని దాదాపు అన్ని జీవక్రియ ప్రక్రియలను ప్రభావితం చేసే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. అత్యంత సాధారణ థైరాయిడ్ సమస్యలు థైరాయిడ్ హార్మోన్ల అసాధారణ ఉత్పత్తిని కలిగి ఉంటాయి. థైరాయిడ్ రుగ్మతలు నిరపాయమైన గోయిటర్ (విస్తరించిన గ్రంథి) నుండి ప్రాణాంతక క్యాన్సర్‌కు చికిత్స అవసరం లేదు. థైరాయిడ్ రుగ్మతల లక్షణాలు రాత్రి 8 నుండి 10 గంటలు నిద్రపోయాక లేదా రోజూ ఒక ఎన్ఎపి తీసుకోవలసిన అవసరం వచ్చిన తరువాత అలసట బరువు పెరగడం లేదా బరువు తగ్గలేకపోవడం మూడ్ స్వింగ్స్, ఆందోళన లేదా నిరాశ హార్మోన్ల అసమతుల్యత – పిఎంఎస్, క్రమరహిత కాలాలు, వంధ్యత్వం తక్కువ సెక్స్ డ్రైవ్ కండరాల నొప్పి, కీళ్ల నొప్పులు, కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ లేదా స్నాయువు చల్లని చేతులు మరియు కాళ్ళు పొడి లేదా పగుళ్లు చర్మం, పెళుసైన గోర్లు మరియు అధిక జుట్టు రాలడం మలబద్ధకం పేలవమైన ఏకాగ్రత లేదా జ్ఞాపకశక్తి తక్కువ మెడ వాపు, గురక లేదా గొంతు వాయిస్ థైరాయిడ్ రుగ్మతలకు కారణాలు మీ రక్తంలో థైరాయిడ్ హార్మోన్ల స్థాయిలను పరీక్షించడం ద్వారా హైపర్ థైరాయిడిజం మరియు హైపోథైరాయిడిజం నిర్ధారణ అవుతుంది. థైరాయిడ్ ద్వారా స్రవించే హార్మోన్లను కొలుస్తారు, అలాగే థైరాయిడ్-స్టిమ్యులేటింగ్ హార్మోన్ (టిఎస్హెచ్), పిట్యూటరీ గ్రంథి విడుదల చేసే రసాయనం, థైరాయిడ్‌లో హార్మోన్ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. హ్యెపర్ థ్యెరాయిడిజం అన్ని రకాల హైపర్



థైరాయిడిజం థైరాయిడ్ హార్మోన్ల అధిక ఉత్పత్తి కారణంగా ఉంది, అయినప్పటికీ ఈ పరిస్థితికి అనేక కారణాలు ఉన్నాయి: టాక్సిక్ అడెనోమాస్ సబ్-అక్యూట్ థైరాయిడిటిస్ అధిక అయోడిన్ వినియోగం హ్యెపోథ్యెరాయిడిజం హైపోథైరాయిడిజం యొక్క కారణాలు: హషిమోటో యొక్క థైరాయిడిటిస్ థైరాయిడ్ గ్రంథిని తొలగించడం అయోడైడ్ అధిక మొత్తంలో బహిర్గతం లిథియం ఎక్కువ కాలం చికిత్స చేయకపోతే, హైపోథైరాయిడిజం మైక్సెడెమా కోమాకు కారణమవుతుంది, ఇది అరుదైన కానీ ప్రాణాంతక స్థితి, దీనికి తక్షణ హార్మోన్ చికిత్స అవసరం. థైరాయిడ్ రుగ్మతలకు యోగా థెరపీ మీ థైరాయిడ్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే కొన్ని యోగాసనాలు క్రింద ఉన్నాయి. ప్రతి భంగిమ / ఆసనాన్ని 10 సెకన్ల పాటు ప్రాక్టీస్ చేయండి మరియు 5 సెట్లను పునరావృతం చేయండి. ఉష్ట్రసనా థైరాయిడ్ రుగ్మతలకు ఉష్ట్రసనా భంగిమ యొక్క నిర్మాణం: యోగా చాప మీద మోకాలి మరియు పండ్లు మీద చేతులు ఉంచండి. అదే సమయంలో, చేతులు నిటారుగా ఉండే వరకు మీ వెనుకభాగాన్ని వంపు మరియు అరచేతులను మీ కాళ్ళపైకి జారండి. మీ మెడను వక్రీకరించవద్దు లేదా వంచుకోవద్దు కానీ తటస్థ స్థితిలో ఉంచండి. ఈ భంగిమలో కొన్ని శ్వాసల కోసం ఉండండి. ఊపిరి పీల్చుకోండి మరియు నెమ్మదిగా ప్రారంభ భంగిమకు తిరిగి రండి. మీ చేతులను ఉపసంహరించుకోండి మరియు మీరు నిటారుగా ఉన్నప్పుడు వాటిని మీ తుంటికి తీసుకురండి. లాభాలు ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరం ముందు భాగంలో విస్తరించి తెరుస్తుంది. ఇది వెనుక మరియు భుజాలను కూడా బలపరుస్తుంది. ఇది తక్కువ వెన్నునొప్పి శరీరాన్ని ఉపశమనం చేస్తుంది. ఇది వెన్నెముక యొక్క వశ్యతను మెరుగుపరుస్తుంది మరియు భంగిమను కూడా మెరుగుపరుస్తుంది. ఇది రుతు అసౌకర్యాన్ని అధిగమించడానికి సహాయపడుతుంది. హలాసనా థైరాయిడ్ వ్యాధికి హలాసనా భంగిమ యొక్క నిర్మాణం: మీ వెనుకభాగంలో పడుకోండి. మీ అరచేతులను మీ శరీరం పక్కన నేలపై ఉంచండి. మీ ఉదర కండరాలను ఉపయోగించి, మీ కాళ్ళను 90 డిగ్రీల పైకి ఎత్తండి. మీ అరచేతులను నేలమీద గట్టిగా నొక్కండి మరియు మీ కాళ్ళు మీ తల వెనుకకు పడటానికి అనుమతించండి. మీ కాలి వెనుక అంతస్తును తాకేలా చేయడానికి మీ మధ్య మరియు దిగువ వెనుకభాగాన్ని నేల నుండి ఎత్తడానికి అనుమతించండి. అరచేతులు నేలపై చదునుగా ఉంటాయి, కాని ఒకరు మోచేయి వద్ద చేతులు వంచి, అరచేతులతో వెనుకకు మద్దతు ఇస్తారు. ఆసనాన్ని కొద్దిసేపు చేయండి. లాభాలు ఇది మలబద్ధకం మరియు కడుపు రుగ్మతలను తొలగిస్తుంది. శరీర కొవ్వును తగ్గించడానికి హలసానా సహాయపడుతుంది. థైరాయిడ్, కిడ్నీ, ప్లీహము మరియు ప్యాంక్రియాస్ వంటి అవయవాలు ప్రేరేపించబడతాయి. ఇది అధిక రక్తపోటును సాధారణీకరిస్తుంది. రుతు రుగ్మతలతో బాధపడుతున్న మహిళలకు ఇది సహాయపడుతుంది. ఇది జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది, అందువల్ల ఈ భంగిమను క్రమం తప్పకుండా అభ్యసిస్తున్న విద్యార్థి తన విద్యా పనితీరులో ఎంతో ప్రయోజనం పొందుతాడు. రివర్స్ రక్త ప్రవాహం చర్మాన్ని పోషకంగా మరియు యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. కండరాల ఫైబర్స్ మరియు గర్భాశయ వెన్నుపూస, థొరాసిక్ వెన్నుపూస మరియు వెనుక భాగంలో కటి వెన్నుపూస బలోపేతం అవుతాయి. ఇది మీ వెనుకభాగాన్ని సరళంగా మరియు బలంగా ఉంచడానికి సహాయపడుతుంది. సలహా : లుంబగో, మెడ నొప్పి, స్పాండిలైటిస్ మరియు అధిక రక్తపోటు ఉన్నవారు ఈ భంగిమను పాటించకూడదు. సర్వంగాసన థైరాయిడ్ సమస్యలను నయం చేయడానికి సర్వంగాసన భంగిమ యొక్క నిర్మాణం: మీ వెనుకభాగంలో పడుకోవడం ద్వారా ప్రారంభించండి. మీ చేతులు మీ శరీరం పక్కన ఉంచండి. మీ కాళ్ళను నేల నుండి శాంతముగా ఎత్తండి మరియు ఆకాశానికి ఎదురుగా ఉన్న అడుగులతో నేలకి లంబంగా ఉంచండి. నెమ్మదిగా మీ కటిని ఎత్తండి మరియు నేల నుండి వెనుకకు. మీ ముంజేతులను నేల నుండి తీసుకురండి మరియు మద్దతు కోసం మీ అరచేతులను మీ వెనుక భాగంలో ఉంచండి. మీ భుజం, మొండెం, కటి, కాళ్ళు మరియు కాళ్ళ మధ్య సరళ రేఖను సాధించడానికి ప్రయత్నించండి. మీ గడ్డం మీ ఛాతీతో తాకడానికి ప్రయత్నించండి మరియు మీ చూపులను మీ పాదాలపై కేంద్రీకరించండి. లాభాలు సర్వంగాసన సిర్సాసన యొక్క అనేక ప్రయోజనాలను అందిస్తుంది మరియు ప్రదర్శించడం సులభం. స్టేజ్ 1 మరియు స్టేజ్ 2 థైరాయిడ్ సమస్యలతో బాధపడేవారికి ఈ ఆసనం మంచిది. ఇది కోర్ బలాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. ఇది సమతుల్య భావాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది రివర్స్ రక్త ప్రవాహానికి సహాయపడుతుంది, తద్వారా ముఖానికి మెరుగైన రక్త సరఫరా మరియు చర్మాన్ని పోషించడం మరియు శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. ఇది మెడ, భుజం మరియు వెనుకకు బలం మరియు వశ్యతను ఇస్తుంది. సలహా : మణికట్టు, మెడ లేదా భుజం సమస్య ఉన్న అభ్యాసకులు ఈ ఆసనాన్ని చేయకుండా ఉండాలి. మహిళలు రుతుస్రావం లేదా గర్భధారణ సమయంలో ఈ ఆసనం చేయకుండా ఉండాలి. విస్తరించిన థైరాయిడ్, కాలేయం లేదా ప్లీహము, గర్భాశయ స్పాండిలైటిస్, స్లిప్డ్ డిస్క్ మరియు అధిక రక్తపోటు లేదా ఇతర గుండె జబ్బులతో బాధపడుతున్న ప్రాక్టీషనర్లు ఈ ఆసనాన్ని చేయకుండా ఉండాలి. వివిధ సాగతీత, మెలితిప్పిన మరియు కుదించే యోగా ఆసనాలు థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరుస్తాయి మరియు ఆరోగ్యకరమైన జీవక్రియను అభివృద్ధి చేసే థైరాక్సిన్ను విడుదల చేయమని శరీరానికి చెబుతాయి. యోగా ఆసనాలు మంచి ఆరోగ్యం కోసం తక్కువ వ్యాయామం. అయితే, మీరు ఏదైనా యోగా కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు వైద్యుడిని సంప్రదించాలి.



# ఈ ప్రయోజనాలు తెలిస్తే మీరు రోజుకో గుడ్డు తినకుండా ఉండరు..

మనం ఆహారంగా తీసుకునే ప్రతి పదార్థంలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలుంటాయి. అయితే, కొన్ని రకాల ఆహార పదార్థాల్లో ఎక్కువ ఆరోగ్య ప్రయోజానాలున్న పోషకాలుంటే, మరికొన్ని రకాల ఆహార పదార్థాల్లో తక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటాయి. ఇక అధిక ప్రయోజనంగల పోషకాలున్న ఆహార పదార్థాల విషయానికి వస్తే.. కోడిగుడ్డు ముందు వరుసలో ఉంటుంది. మనం రోజుకొక ఉడుకబెట్టిన కోడిగుడ్డు తింటే ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలుంటాయి. మరి అవేంటో తెలుసుకుందాం..

**గుడ్డుతో లాభాలివే..**

1. కోడిగుడ్ల ద్వారా శరీరానికి రకరకాల పోషకాలు లభిస్తాయి. శరీరానికి కావాల్సిన సాచురేటెడ్ ఫ్యాట్స్, పాలీ అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్, మోనో అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. అదేవిధంగా పొటాషియం, విటమిన్, కాల్షియం, ఐరన్, విటమిన్, విటమిన్-6, విటమిన్-12, మెగ్నీషియం గుడ్డులో పుష్కలంగా లభిస్తాయి. అందుకే అంతే స్థాయిలో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.
2. కోడిగుడ్డు మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. గుడ్డు సొనలో ఉండే కోలిన్ అనే పోషక పదార్థం మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.
3. కోడిగుడ్డులోని ఐరన్‌ను శరీరం వేగంగా గ్రహిస్తుంది. ఈ ఐరన్ గర్భిణులు, బాలింతలకు బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి గర్భిణులు, బాలింతలు ప్రతిరోజు ఉడుకబెట్టిన కోడిగుడ్డు తీసుకోవాలి.
4. గుడ్డులో ఉండే పోషక విలువలవల్ల ఇది మహిళల్లో రొమ్ము కాన్సర్ రాకుండా నిరోధించడంలో కూడా తోడ్పడుతుంది.
5. జుట్టు, గోర్లు ఆరోగ్యంగా ఉండేందుకూ గుడ్డు ఉపయోగపడుతుంది. గుడ్డులోని విటమిన్-%ూ% కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది.
6. గుడ్డులో పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల అవి ఎముకలు గట్టిపడటానికి తోడ్పడుతాయి.
7. నరాల బలహీనత ఉన్నవారు కూడా ప్రతిరోజూ క్రమం తప్పకుండా గుడ్డును తీసుకోవడంవల్ల ప్రయోజనం ఉంటుంది. అంతేగాక గుండె రక్తనాళాలకు కూడా కోడిగుడ్డుతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



# టీలో చక్కెరకు బదులుగా బెల్లంను చేర్చుకుంటే కలిగే లాభాలివే..!



చాయ్ ప్రియులు సాధారణంగా రోజుకు 5 కప్పుల కన్నా ఎక్కువగానే చాయ్ తాగుతుంటారు. అయితే చాయ్ తాగినప్పుడల్లా అందులో ఉండే చక్కెర శరీరంలోకి వెళ్లి అధికంగా క్యాలరీలు చేరేలా చేస్తుంది. దీంతో బరువు అధికంగా పెరుగుతారు. అయితే టీలో చక్కెరకు బదులుగా బెల్లంను చేర్చుకుంటే అధిక బరువు ముప్పు నుంచి తప్పించుకోవడంతోపాటు పలు ఆరోగ్యకర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. మలబద్ధకంతో బాధపడేవారికి బెల్లం ఎంతో మేలు చేస్తుంది. టీలో బెల్లంను చేర్చడం వల్ల జీర్ణ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. జీర్ణ ప్రక్రియ వేగంగా జరుగుతుంది. బెల్లంలో ఉండే ఐరన్‌తో రక్తహీనత సమస్య నుంచి బయట పడవచ్చు. దీంతోపాటు శరీరంలోని అవయవాలకు రక్త సరఫరా పెరుగుతుంది. టీలో బెల్లంతోపాటు కొద్దిగా అల్లంను కూడా చేర్చుకుంటే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, దగ్గు, అలర్జీలు తగ్గుతాయి. బెల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో ఏర్పడే ఫ్రీ ర్యాడికల్స్ చేసే నష్టాన్ని తగ్గిస్తాయి.

# వర్షాకాలంలో మొక్కజొన్నతో ఆరోగ్యానికి మేలు

ఎంజాయ్ చేయడం ఎవరికి మాత్రం ఇష్టముండదో చెప్పండి..రెయినీ సీజన్‌లో అన్ని వయసుల వారు అమితంగా ఇష్టపడే పాపులర్ స్ట్రీట్‌ఫుడ్ మొక్కజొన్న అనే అందరూ చెప్పేస్తారు. వర్షాకాలంలో వేడివేడిగా మొక్కజొన్నను (%ఎముశ్రీష్ట్రం ాఖుఎన%) ఎంజాయ్ చేయడం ఎవరికి మాత్రం ఇష్టముండదో చెప్పండి..రెయినీ సీజన్‌లో అన్ని వయసుల వారు అమితంగా ఇష్టపడే పాపులర్ స్ట్రీట్‌ఫుడ్ మొక్కజొన్న అనే అందరూ చెప్పేస్తారు. కార్న్‌ను ఉడకబెట్టి లేదా మంటపై వేడి చేసి తినడం ఈ సీజన్‌లో అన్ని చోట్లా చూస్తుంటాం. %వర్షాకాలంలో ఎంతో టేస్టీగా ఉండటమే కాదు మొక్కజొన్నలో అత్యవసర పోషకాలు మెండుగా ఉన్నాయన్నది నిపుణుల మాట. వర్షాకాలంలోనే పండించే మొక్కజొన్న స్థానికంగా లభ్యమవడం ఈ సీజన్‌లో శరీరాన్ని వేడిగా ఉంచడంలో కూడా తోడ్పడుతుంది. మొక్కజొన్నను ప్రిపేర్ చేయడం కూడా ఎంతో ఈజీ. ఈ టేస్టీ డిష్‌లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ, మెగ్నీషియం వంటి అత్యవసర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. తక్కువ కొవ్వు ఉండటంతో పాటు కడుపు నిండిన భావన కలిగించే కార్న్ అన్నింటికంటే మెరుగైన స్నాక్‌గా ఈ సీజన్‌లో ఎంపిక చేసుకోవచ్చు.




# యాలకులతో ఎన్ని లాభాలో..!



హైదరాబాద్ :యాలకులు మన ఆహారానికి మంచి సువాసన అందించడంతో పాటు.. జీర్ణ శక్తి పెంచేందుకు సహాయపడతాయి. సహజంగా శరీరానికి చలువ చేసే గుణం వీటికి ఉంటుంది. అందుకనే.. మసాల దినులతో పాటు వీటిని రకరకాల వంటల్లో ఉపయోగిస్తారు. సేమియా, పరమాన్నం లాంటి వాటిల్లో కూడా యాలకుల పొడి వేస్తుండటం అనాదిగా వస్తుంది. అయితే యాలకులతో ఎన్నోఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవి... -యాలకుల గింజలలో టర్పనైన్, లిమొనెన్, టెర్పినోల్ లాంటి రసాయనాలు ఉంటాయి. వీటిని సంప్రదాయ వైద్యంలో అనేక రుగ్మతలకు మందుగా వాడతారు. -అజీర్తి, మలబద్ధకం, అల్సర్, ఆస్థమా, జలుబు, సైనస్ మొదలైన వ్యాధుల్లోను, తలనొప్పిలతో పాటు నోటి దుర్వాసన మొదలైన వాటి చికిత్సలో యాలకుడ పొడిని వాడతారు.ఈ మధ్య కాలంలో చాలా మంది హార్మోనల్ ఇంబ్యాలెన్స్, ఆకలి కాకపోవడం, అధికంగా దాహం వేయడం లాంటి సమస్యలతో బాధపడుతున్నారు. వీటన్నింటికి ఇలాచీ టీ తో చెక్ పెట్టొచ్చట. అదెలాగో చూద్దాం.. చాలా మందిలో హార్మోన్ల అసమతుల్యత ఉంటుంది. జన్యుపరమైన కారణాలు లేక ఒత్తిడి లాంటి ఇతర కారణాల వల్ల ఈ సమస్య ఏర్పడుతుంది. అలసట, ఆందోళన, సంతానలేమి, అధిక బరువు లాంటివి హార్మోనల్ ఇంబ్యాలెన్స్ లక్షణాలు. వీటన్నింటినీ దూరం చేసేందుకు ఇలాచీ టీ బాగా ఉపయోగపడుతుంది.

## ఎడిటోరియల్

# ట్రోలర్లపై చర్యలేవి?

విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రితో పాటు ఆయన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని జరిగిన ఆన్‌లైన్ దాడులు మన దేశ డిజిటల్ వాతావరణంలో పెరుగుతున్న ప్రమాదకర ధోరణికి నిదర్శనం. స్వాతి చతుర్వేది తన పుస్తకం 'ఐ యామ్ ఏ ట్రోల్' (నేనొక అంతర్జాల పోకిరిని)లో ''భారతదేశంలో సోషల్ మీడియా మితవాద ట్రోలర్స్‌తో నిండిపోయింది. వారు ఆన్‌లైన్‌లో మత విద్వేషాన్ని రెచ్చగొడతారు, జర్నలిస్టులను, ప్రతిపక్ష రాజకీయ నాయకులను దుర్భాషలాడతారు, లైంగికంగా వేధిస్తారు.' అని పేర్కొన్నారు. ఈ విషపూరిత సంస్కృతి గతంలో ప్రముఖులను మాత్రమే లక్ష్యంగా చేసుకునేది. ఇప్పుడు వారి కుటుంబ సభ్యులను, అలాగే జాతీయ విషాద ఘటనల్లో బాధితుల కుటుంబాలను కూడా వదిలిపెట్టకపోవడం గమనార్హం. విదేశాంగ కార్యదర్శిగా ఉన్న విక్రమ్ మిస్రి పహల్గాం ఉగ్రదాడి తరువాత భారత్, పాక్‌ల మధ్య కాల్పుల పర్వం ప్రారంభమైనప్పటి నుండి జరిగిన మీడియా సమావేశాల్లో మరో ఇద్దరు సైనికాధికారులతో కలిసి భారత ప్రభుత్వ వాణిని వినిపించేవారు. ఈ క్రమంలో భాగంగానే కాల్పుల విరమణ గురించి ప్రకటనను భారత ప్రభుత్వం తరపున ఆయన చేశారు. దీంతో ట్రోలర్స్ ఆయన్ను, ఆయన కుమార్తెను లక్ష్యంగా చేసుకున్నారు. రాయలేని భాషల్లో సోషల్ మీడియాలో దూషించారు. మిస్రి కుమార్తె వ్యక్తిగత వివరాలు బయటపెట్టడంతోపాటు, ఆమె దేశభక్తిని ప్రశ్నించారు. ఈ దాడితో వారు తమ సోషల్ మీడియా ఖాతాలను రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఈ వేధింపులు అధికారుల కుటుంబాలకూ పరిమితం కాదు. ఉగ్రవాద దాడుల బాధిత కుటుంబాలు, ఇతర బాధితుల కుటుంబాలు కూడా ట్రోలింగ్, వేధింపులు, బెదిరింపులకు గురయ్యాయి. పహల్గాం ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన లెఫ్టినెంట్ వినరు నర్వాల్ భార్య హిమాంషి నర్వాల్ కూడా ట్రోల్స్ బారిన పడ్డారు. ఈ సంఘటనలో కాశ్మీరీలను, ముస్లింలను లక్ష్యంగా చేసుకోవద్దని, దాడిచేసిన వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరడమే ఆమె చేసిన నేరం! ఉగ్రవాదుల కాల్పుల్లో తండ్రిని కోల్పోయిన ఒక యువతి కాశ్మీర్‌లో తనకు ఇద్దరు సోదరులు లభించారంటూ చేసిన వ్యాఖ్యలు కూడా ట్రోలింగ్‌కు గురయ్యాయి. సమాజం నుండి మద్దతు, సానుభూతి లభించాల్సిన సమయంలో వీరంతా నిందలకు, వేధింపులకు గురికావడం బాధాకరం. గాయకుడు సోనూ నిగమ్, బాలీవుడ్ నటుటు భూమి పెడ్నేకర్, ఆలియా భట్ తదితరులు కూడా తదితరులు కూడా ఇటీవల ట్రోలింగ్ బారిన పడ్డారు.అధికార పార్టీకి చెందిన మంత్రులపైనో, నాయకులపైనో సోషల్ మీడియాలో విమర్శలు పెట్టీ పెట్టగానే రకకరాల కేసులతో చెలరేగిపోయే ప్రభుత్వ యంత్రాంగం ఈ అన్ని సందర్భాల్లోనూ మౌనం వహించడం, నామమాత్రంగా కూడా స్పందించక పోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. విదేశాంగశాఖ కార్యదర్శి మిస్రీ కుమార్తె గతంలో రోహింగ్యా శరణార్థుల కోసం పనిచేయడమే మితవాద ట్రోలర్స్ ఆగ్రహానికి కారణమని చెబుతున్నారు. ఈ కారణంగానే అత్యున్నత స్థాయి అధికారైనప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం కూడా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తోందన్న వార్తలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. అత్యున్నత స్థాయి వ్యక్తులకే ఈ పరిస్థితి తప్పనప్పుడు సామాన్యుల సంగతేమిటన్న ప్రశ్నకు జవాబు లభించడం కష్టం. భారత ప్రభుత్వ గణాంకాల ప్రకారమే 2024లో ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే 66,854 సైబర్ వేధింపుల కేసులు నమోదయ్యాయి. ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక కేసు నమోదైనట్లు చెబుతున్నారు. ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా ఈ తరహా కేసులు భారీగా పెరిగే అవకాశముందని అంచనా!'ట్రోలర్స్ యాదృచ్ఛిక వ్యక్తులు కారు. వీరిలో చాలామంది వ్యవస్థీకత డిజిటల్ ఆర్మీలో భాగంగా ఉంటారు. వారి ఆన్‌లైన్ దాడులకు ప్రోత్సాహం, కొందరికి బహుమతులు కూడా లభిస్తాయి,'' అని చతుర్వేది రాశారు. ''ట్రోలింగ్ అనేది ఉద్దేశపూర్వకమైన, వ్యవస్థీకత చర్య. మౌనంగా ఉండేలా చేయడం, బెదిరించడం, వారి మనోధైర్యాన్ని దెబ్బతీయడం' వీరి లక్ష్యమని సుదీర్ఘ పరిశోధన తరువాత ఆమె నిర్ధారించారు. ఈ తరహా వైఖరి పౌర హక్కులకు, ప్రజాస్వామ్యానికి తీవ్ర హాని కలుగ చేస్తుంది. వాటిని రక్షించుకోవడం ప్రజలందరి బాధ్యత. కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా కఠినచర్యలు తీసుకోవాలి. బాధితులకు, వారి కుటుంబాలకు అండగా నిలవాలి.

# హద్దులు మీరిన సోదరప్రేమ



ఓవైపు మిత్రదేశం, మరో వైపు సోదరదేశం. ఈ రెండింటిలో దేనిని ఎంచుకోవాలనే మీమాంస ఎదురైతేసాధారణంగా సోదర దేశానికే ఓటు వేయడం కద్దు. ప్రస్తుతం టర్కీ చేస్తున్నదదే. 'పాకిస్తాన్ నా రెండో ఇల్లు, పాక్ ప్రజలు నా సోదరులు' అంటూ సందర్భం వచ్చిన ప్రతిసారీ తన ప్రేమాభిమానాలను చాటుకునే ఆ దేశాధ్యక్షుడు ఎర్డోగాన్ భారత్ తో నెలకొన్న ప్రస్తుత సంక్షోభ సమయంలో పాకిస్తాన్ వైపే నిలబడటంలో ఆశ్చర్యమేముంది? ఆయన మాటల్లో చెప్పాలంటే భారత్ తమకు మిత్రదేశమైతే, పాకిస్తాన్ సోదరదేశం. భారత్-పాక్ సంక్షోభంలో పశ్చిమాసియాలో ఏ దేశమూ పాకిస్తాన్ వైపు కన్నెత్తి చూడకపోగా, ఒక్క టర్కీ మాత్రమే ఆ దేశంతో అంటకాగడానికి కారణాలు అనేకం.ఇందులో ప్రధానమైనవి దౌత్య, వాణిజ్య సంబంధాలు. భారత్, టర్కీల మధ్య దౌత్య సంబంధాలు 1948లోనే మొదలైనా, ఇన్నేళ్లలో ఇరు దేశాల మధ్య సాన్నిహిత్యం పెరగకపోగా వాణిజ్య బంధం కూడా అంతంతమాత్రంగానే ఉంది. ప్రచ్ఛన్న యుద్ధ సమయంలో టర్కీ అమెరికా పంచన చేరగా, భారత్ మాత్రం అలీన విధానాన్నే నమ్ముకుంది. 1988లో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ టర్కీలో పర్యటించాక, ఇరు దేశాల మధ్య సంబంధాలు కాస్త బలోపేతమైనా, సాన్నిహిత్యం మాత్రం పెరగలేదు. ఎనిమిదేళ్ల క్రితం టర్కీ అధ్యక్షుడు ఎర్డొగాన్ భారత్ లో పర్యటించిన దరిమిలా, 2019లో ప్రధాని మోడీ టర్కీ పర్యటనకు సిద్ధమయ్యారు.

కానీ, ఐక్యరాజ్య సమితిలో ఎర్డోగాన్ ప్రసంగం భారత్ కు వ్యతిరేకంగా ఉండటంతో మోడీ తన ఆలోచనను విరమించుకున్నారు. రెండేళ్ల క్రితం భారీ భూకంపం టర్కీని కుదిపివేసిన సమయంలో భారత్ స్వచ్ఛందంగా ముందుకొచ్చి 'ఆపరేషన్ దోస్త్' పేరిట ఆ దేశంలో సహాయ, పునరావాస కార్యక్రమాలకు చేయూతనిచ్చింది.ఇందుకు భారత్ లో అప్పటి టర్కీ రాయబారి హర్షం వ్యక్తం చేస్తూ ఇరు దేశాల మధ్య ఉన్న స్నేహ సంబంధాలను ఈ ఆపరేషన్ ప్రతిబింబించిందని, స్నేహితులు ఒకరికొకరు సాయం చేసుకోవడం రివాజేనని వ్యాఖ్యానించారు. కానీ రెండింటిలో ఒకదానిని ఎంచుకోవలసి వస్తే మాత్రం టర్కీ ఓటు పాకిస్తాన్ కే. ఎందుకంటే, ఇరు దేశాల మధ్య వ్యాపార, వాణిజ్య బంధాలు ఏళ్లతరబడి పెనవేసుకుపోయాయి. ముఖ్యంగా టర్కీనుంచి పాకిస్తాన్ భారీయెత్తున ఆయుధాలు కొనుగోలు చేస్తోంది. ఐదేళ్ల క్రితం 1.5 బిలియన్ డాలర్ల విలువైన ఆయుధ సంపత్తి కొనుగోలుకు పాక్ ఒప్పందం కుదుర్చుకుంది. అదే ఏడాది మరో 30 యుద్ధ హెలికాప్టర్ల కొనుగోలుకు కూడా ఒప్పందం ఖరారైనా, అమెరికా జోక్యంతో నిలిచిపోయింది.ఇక గతంలో పాకిస్తాన్ కుటర్కీ ఫాల్కన్ జెట్ విమానాలు, క్రూయిజ్ క్షిపణులను విక్రయించడంతోపాటు అగస్టా 90 జలాంతర్గాముల ఆధునీకరణలో చేయూత అందిస్తోంది. మరోవైపు ఈ రెండు దేశాలూ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కో ఆపరేషన్ లో సభ్య దేశాలు కావడంతో మతపరంగానూ రెండింటిమధ్య విడదీయరాని బంధం పెనవేసుకుంది. టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ సహజంగా భారత్ వ్యతిరేకి. అంతర్జాతీయ వేదికలపై ఆయన కశ్మీర్ విషయంలో దాయాది దేశాన్ని వెనకేసుకు రావడం తెలిసిన విషయమే. తాజా సంక్షోభంలో ఆయన పహల్గాం సంఘటనను ఖండించకపోగా, పాక్ వాదనకే వత్తాసు పలికారు. పాక్ పై భారత్ దాడి చేస్తుందని గ్రహించిన వెంటనే తమ యుద్ధ నౌకను కరాచీ పోర్టుకు పంపడంతోపాటు ఆయుధ సామగ్రిని విమానంలో పాక్ కు చేరవేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో టర్కీ పంపిన డ్రోన్లనే పాకిస్తాన్ ప్రయోగించినట్లు భారత సైన్యం ధ్రువీకరించింది కూడా. యుద్ధ సమయంలో సోదరదేశానికి అండగా నిలబడటంలో తప్పు లేదు గానీ, ఉగ్రవాదానికి ఆజ్యం పోస్తున్న పాకిస్తాన్ వంటి దేశాన్ని వెనకేసుకురావడం ముమ్మాటికీ సహించరాని విషయం.

ఇందుకు ప్రతిగా భారత్ ఆ దేశంతో వాణిజ్య బంధాన్ని తెగతెంపులు చేసుకోవడానికి నిర్ణయించడం ఎంతైనా సముచితం. ప్రభుత్వానికి మద్దతుగా వ్యాపార, వాణిజ్య, విమానయాన సంస్థలన్నీ ఒక్కతాటిపైకి వచ్చి, 'బ్యాన్ టర్కీ' పేరిట ఆ దేశం నుంచి దిగుమతయ్యే వస్తువుల విక్రయానికి నిరాకరించడం విశేషం. పర్యాటకం ప్రధాన వనరైన టర్కీకి భారత పర్యాటకుల ద్వారా అధికాదాయం సమకూరుతోంది. గత ఏడాది టర్కీకి వెళ్లిన భారత పర్యాటకుల సంఖ్య మూడు లక్షల పైచిలుకే. ఉగ్రవాదానికి ఊతమిచ్చే ఏ దేశానికైనా దీటుగా జవాబివ్వాలన్న భారత నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిందే. ఇలాంటి సమయంలో టర్కీకి ప్రత్యామ్నాయంగా మధ్యధరా సముద్ర ప్రాంతంలో గ్రీస్, సైప్రస్ దేశాలతో దౌత్య, వాణిజ్య బంధాలను బలోపేతం చేసుకోవడం ద్వారా భారత్ ముందడుగు వేయాల్సిన అవసరం ఉంది.

# ఎయిడ్స్ టీకా అందని ద్రాక్షేనా?




ఏయిడ్స్ (అక్వైర్డ్ ఇమ్యూనో-డెఫిసియన్సీ సింద్రోమ్) వ్యాధికి కారణమైన హెచ్ఐవి (హూమన్ ఇమ్యూనో వేరస్) వైరస్ బయట పడి 30 ఏండ్లు అయ్యింది. హెచ్ఐవి-ఏయిడ్స్కు కొంత వరకు చికిత్స, నివారణ మార్గాలు ఉన్నప్పటికీ నేటికీ ఒక నిర్దిష్టమైన టీకా అందుబాటులోకి రాలేదు. ఏ క్షణంలోనైనా హెచ్ఐవి-ఏయిడ్స్ టీకా అందుబాటులోకి రావచ్చని పరిశోధకులు, వైద్యులు, వైద్య ఆరోగ్య నిపుణులు వాగ్దానం చేస్తున్నప్పటికీ ఆ టీకా వార్త మాత్రం సత్యదూరంగానే కనిపిస్తున్నది. హెచ్ఐవి-ఏయిడ్స్ నేటికీ ఒక ప్రధాన ప్రజారోగ్య సమస్యగా పౌర సమాజాన్ని పట్టి పీజిస్తున్నది. నేటికీ దక్షిణ ఆఫ్రికాలో 7.7 మిలియన్ల హెచ్ఐవి-ఏయిడ్స్ రోగులు ఉన్నారని, ప్రపంచవ్యాప్తంగా 39.9 మిలియన్ల అభాగ్యులు దీని విషవలయంలో చిక్కి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నారని తెలుసుకోవాలి.నేడు హెచ్ఐవి సోకిన వారికి ఆంటీ-రిట్రో వైరల్ థెరపీ అందుబాటు లో ఉన్నప్పటికీ పూర్తి స్థాయి హెచ్ఐవి-ఏయిడ్స్ టీకా మాత్రం నేటికీ అందుబాటులోకి రాలేదు. హెచ్ఐవి-ఏయిడ్స్ టీకా ప్రాధాన్యాన్ని గుర్తించిన నాటి అమెరికన్ అధ్యక్షుడు బిల్ క్లింటన్ చొరవతో 1998 నుంచి ప్రతి ఏట 18 మే రోజున ప్రపంచ ఏయిడ్స్ టీకా దినం లేదా ప్రపంచ హెచ్ఐవి టీకా అవగాహన దినం పాచించుట ఆనవాయితీగా మారింది. 18 మే ఒక ప్రపంచ ఏయిడ్స్ టీకా దినమా కాదు, హెచ్ఐవి-ఏయిడ్స్ టీకా రూపొందించడానికి మరోసారి పునరంకితం కావలసిన సందర్భమనివతెలుసుకోవాలి. హెచ్ఐవి-ఏయిడ్స్ టీకా సుసాధ్యం కావడానికి పరిశోధకులు, వైద్య వృత్తి నిపుణులు, క్లినికల్ రడపరీక్షల విభాగాలు, పౌర సమాజం సమైక్యంగా నిలువవలసిన అవసరాన్ని గుర్తు చేస్తున్న ప్రపంచ ఏయిడ్స్ టీకా దినం మన సహకారాన్ని కోరుతున్నది.నేటికీ హెచ్ఐవి-ఏయిడ్స్ రోగంతో పాటు క్యాన్సర్, డెమెన్సియా, పార్కిన్సన్, అస్తమా లాంటి పలు వ్యాధులకు నిర్దిష్టమైన చికిత్సలు కాని, టీకాలు కాని అందుబాటులో లేవు, ఉపశమన దక్షత మాత్రమే కలిగించే చికిత్సలు ఉన్నాయి. హెచ్ఐవి-ఏయిడ్స్కు టీకాను రూపొందించడానికి ప్రధాన అడ్డుగా నిలుస్తున్నది హెచ్ఐవి వైరస్ త్వరగా మ్యుటేషన్ కావడమనే లక్షణమే అని గమనించాలి. అయినప్పటికీ ఎంఆర్ఎన్ఎ, బిఎన్ఎబిఎస్, మెసాయిక్, విఆర్సి01, ఎఎంపి ట్రయల్స్ లాంటి పద్ధతుల ద్వారా హెచ్ఐవి-ఏయిడ్స్ ఆరోగ్య సమస్యకు టీకాలను రూపొందించా ప్రయత్నాలు వేగంగా జరుగుతున్నాయి. హెచ్ఐవి-ఏయిడ్స్ టీకా రూపొందించడంలో ప్రతిబంధకాలు నిధుల కొరత, అపోహలు, సమాచార కొరత లాంటివి నిలుస్తున్నాయి.

శాస్త్రజ్ఞుల సమాజం పట్టుదలతో టీకా పరిశోధనలు కొనసాగుతున్నప్పటికీ పౌర సమాజ సంఘీభావం, వ్యాప్తిని అడ్డుకోవడం, అందుబాటులో ఉన్న చికిత్సలను విధిగా తీసుకోవడం, టీకా రూపొందించడానికి అవసర పాలసీలను తీసుకురావడం, హెచ్ఐవి-ఏయిడ్స్ పట్ల నెలకొన్న అపోహలను రూపు మాపడం, రోగులకు భరోసా కల్పించడం, హెచ్ఐవి-ఏయిడ్స్ పరీక్షలు చేయించుకోవడం, టీకా రూపకర్తల కృషిని గుర్తించడం నిరంతరం కొనసాగాలి. హెచ్ఐవి-ఏయిడ్స్కు సరైన నిర్దిష్టమైన చికిత్సలు లేదా టీకాలు లేకపోయినప్పటికీ ఉపశమన లేదా నియంత్రణకు వైద్యం ఇవ్వడం జరుగుతోంది. నేడు శాస్త్రజ్ఞులు, వైద్య నిపుణులు, క్లనికల్ పరీక్షల విభాగాలకు సవాళుగా నిలుస్తున్న హెచ్ఐవి-ఏయిడ్స్ టీకా కలలు త్వరలోనే సుసాధ్యం కావాలని, హెచ్ఐవి-ఏయిడ్స్ మరణాలు లేని ప్రపంచం రావాలని కోరుకుందాం, మన వంతు కర్తవ్యాలను నిర్వహిద్దాం. హెచ్ఐవిని అడ్డుకొని, ఏయిడ్స్కు చరమగీతం పాడే రోజు రావాలని ఆశిద్దాం.హెచ్ఐవి-ఎయిడ్స్‌కు కొంత వరకు చికిత్స, నివారణ మార్గాలు ఉన్నప్పటికీ నేటికీ ఒక నిర్దిష్టమైన టీకా అందుబాటులోకి రాలేదు. ఏ క్షణంలోనైనా హెచ్ఐవి-ఎయిడ్స్ టీకా అందుబాటులోకి రావచ్చని పరిశోధకులు, వైద్యులు, వైద్య ఆరోగ్య నిపుణులు వాగ్దానం చేస్తున్నప్పటికీ ఆ టీకా వార్త మాత్రం వాస్తవ రూపం దాల్చడం లేదు. నేటికీ ఇదొక ప్రధాన ప్రజారోగ్య సమస్యగా పౌర సమాజాన్ని పట్టి పీడిస్తున్నది. ఇవాల్టికీ దక్షిణ ఆఫ్రికాలో 7.7 మిలియన్ల హెచ్ఐవి-ఎయిడ్స్ రోగులు ఉన్నారని, ప్రపంచవ్యాప్తంగా 39.9 మిలియన్ల అభాగ్యులు దీని విష వలయంలో చిక్కి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నారని తెలుసుకోవాలి. నేటికీ హెచ్ఐవి-ఎయిడ్స్ రోగంతో పాటు క్యాన్సర్, డెమెన్షియా, పార్కిన్‌సన్, ఆస్తమా లాంటి పలు వ్యాధులకు నిర్దిష్టమైన చికిత్సలు కాని, టీకాలు కాని అందుబాటులో లేవు. ఉపశమన దక్షత మాత్రమే కలిగించే చికిత్సలు ఉన్నాయి. హెచ్ఐవి-ఎయిడ్స్ టీకా రూపొందించడంలో ప్రతిబంధకాలు నిధుల కొరత, అపోహలు, సమాచార కొరత లాంటివి నిలుస్తున్నాయి. శాస్త్రజ్ఞుల సమాజం పట్టుదలతో టీకా పరిశోధనలు కొనసాగుతున్నప్పటికీ పౌర సమాజ సంఘీభావం, వ్యాప్తిని అడ్డుకోవడం, అందుబాటులో ఉన్న చికిత్సలను విధిగా తీసుకోవడం, టీకా రూపొందించడానికి అవసర పాలసీలను తీసుకురావడం, వ్యాధి పట్ల నెలకొన్న అపోహలను రూపుమాపడం, రోగులకు భరోసా కల్పించడం, పరీక్షలు చేయించుకోవడం, టీకా రూపకర్తల కృషిని గుర్తించడం నిరంతరం కొనసాగాలి. హెచ్ఐవి-ఎయిడ్స్‌కు సరైన నిర్దిష్టమైన చికిత్సలు, టీకాలు లేకపోయినప్పటికీ ఉపశమన లేదా నియంత్రణకు వైద్యం జరుగుతోంది. మన వంతు కర్తవ్యాలను నిర్వహిద్దాం. హెచ్ఐవిని అడ్డుకొని, ఎయిడ్స్‌కు చరమగీతం పాడే రోజు రావాలని ఆశిద్దాం.

# భారత్ కు మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది... కాల్చివేత

భారత్‌లో అనేక ఉగ్రదాడులకు ప్రణాళిక రచించి, వాటిని అమలుపరచడంలో కీలకపాత్ర పోషించిన లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ) సీనియర్ ఉగ్రవాది రజావుల్లా నిజామనీ అలియాస్ అబు సైఫుల్లా పాకిస్థాన్‌లో హతమయ్యాడు. భారత్‌కు మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్న సైఫుల్లాను, పాకిస్థాన్‌లోని సింధ్ ప్రావిన్స్‌లో కొందరు గుర్తుతెలియని సాయుధులు కాల్చి చంపారు. ఈ ఘటన పాకిస్థాన్ ఉగ్రవాదులకు అభయారణ్యంగా మారిందన్న వాదనలకు బలం చేకూరుస్తోంది. అదే సమయంలో అక్కడి ప్రభుత్వ భద్రత ఉన్నప్పటికీ ఇలాంటి హత్యలు జరగడం పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. వివరాల్లోకి వెళితే, పాకిస్థాన్ ప్రభుత్వ వర్గాల నుంచి పరోక్షంగా భద్రత పొందుతున్నట్లు భావిస్తున్న అబు సైఫుల్లా, ఆదివారం మధ్యాహ్నం సింధ్ ప్రావిన్స్‌లోని మట్లీ పట్టణంలో ఉన్న తన నివాసం నుంచి బయటకు వచ్చాడు. సమీపంలోని ఓ కూడలి వద్దకు చేరుకున్న సమయంలో, గుర్తుతెలియని వ్యక్తులు అతడిని లక్ష్యంగా చేసుకుని ఒక్కసారిగా కాల్పులకు తెగబడి హతమార్చినట్లు తెలుస్తోంది. ఈ దాడి పక్కా ప్రణాళికతో జరిగినట్లు ఘటనా స్థలంలోని ఆధారాలు సూచిస్తున్నాయి.

భారత్‌లో జరిగిన పలు భారీ ఉగ్రదాడుల్లో అబు సైఫుల్లా కీలక సూత్రధారిగా వ్యవహరించాడు. ముఖ్యంగా, 2006లో మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఉన్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) ప్రధాన కార్యాలయంపై జరిగిన ఉగ్రదాడికి ఇతడే ప్రధాన కుట్రదారు అని భారత దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఈ దాడి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అంతేకాకుండా, 2001లో ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్‌లో సీఆర్పీఎఫ్ క్యాంపుపై జరిగిన దాడి, 2005లో బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ)పై జరిగిన ఉగ్రదాడి ఘటనల్లోనూ సైఫుల్లా ప్రమేయం ఉన్నట్లు బలమైన ఆరోపణలు ఉన్నాయి. భారత్‌లో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల జాబితాలో ముందువరుసలో ఉన్న సైఫుల్లా, పాకిస్థాన్‌లో స్వేచ్ఛగా తిరుగుతూ, అక్కడి నుంచి భారత్ వ్యతిరేక కార్యకలాపాలకు నిధులు సమకూర్చడం, యువతను ఉగ్రవాదం వైపు మళ్లించడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు భారత నిఘా వర్గాలు చాలాకాలంగా ఆరోపిస్తున్నాయి. ఇతని మరణం, పాకిస్థాన్ గడ్డపై ఉగ్రవాదులకు రక్షణ కల్పిస్తున్నారన్న భారత్ వాదనకు ఈ ఘటన మరింత బలాన్ని చేకూర్చింది. సైఫుల్లా హతం కావడం లష్కరే తయ్యిబా సంస్థకు పెద్ద ఎదురుదెబ్బగా భావిస్తున్నారు. లష్కరే తోయిబా కీలక ఉగ్రవాది సైఫుల్లా ఖలీద్ పాకిస్తాన్‌లో హతమయ్యాడు. సింధ్ ప్రావిన్స్‌లో గుర్తుతెలియని దుండగులు లష్కరే తోయిబా టాప్ కమాండర్ రజౌల్లా నిజామాని అలియాస్ అబూ సైఫుల్లా ఖలీద్‌ను కాల్చిచంపారు. సింధ్ ప్రావిన్స్‌లోని మట్లీ నగరంలోని ఫాల్కారా చౌక్ సమీపంలో అతన్ని చంపినట్లు పాక్ అధికారులు తెలిపారు. పాపం ఊరికే పోదు.. పాకిస్తాన్‌లో లష్కరే తోయిబా ఉగ్రవాది సైఫుల్లా ఖలీద్ హతం.. లష్కరే తోయిబా కీలక ఉగ్రవాది సైఫుల్లా ఖలీద్ పాకిస్తాన్‌లో హతమయ్యాడు. సింధ్ ప్రావిన్స్‌లో గుర్తుతెలియని దుండగులు లష్కరే తోయిబా టాప్ కమాండర్ రజౌల్లా నిజామాని అలియాస్ అబూ సైఫుల్లా ఖలీద్‌ను కాల్చిచంపారు. సింధ్ ప్రావిన్స్‌లోని మట్లీ నగరంలోని ఫాల్కారా చౌక్ సమీపంలో అతన్ని చంపినట్లు పాక్ అధికారులు తెలిపారు. అతను తన ఇంటి నుండి బయటకు రాగానే.. గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు.. దీంతో ఖలీద్ అక్కడికక్కడే చనిపోయాడు.. అబూ సైఫుల్లా ఖలీద్ మలన్ ప్రాంత నివాసి, అతను చాలా కాలంగా కాశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలలో పాల్గొన్నాడని అధికారులు తెలిపారు. భారత్‌లోని నాగ్‌పూర్, రాంపూర్, బెంగళూరు దాడుల్లో ఖలీద్ హస్తం ఉంది. ఫేక్ ఐడీతో నేపాల్‌లో తలదాచుకున్న సైఫుల్లా





ఖలీద్..ఇటీవలే సింధ్ ప్రావిన్స్‌కు మకాం మార్చాడు. పహల్గామ్‌లో దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులు భారత్‌లో చొరబడేందుకు సైఫుల్లా సహకరించినట్టు గుర్తించారు పోలీసులు. ఆపరేషన్ సింధూర్ తర్వాత.. సైఫుల్లా ఖలీద్‌కు భద్రత కల్పించింది పాకిస్తాన్ ప్రభుత్వం.. ఈ క్రమంలో అతన్ని కొందరు కాల్చి చంపడం కలకలం రేపింది. కాగా.. కాశ్మీర్ జిహాద్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత, లష్కరే తోయిబా అతనికి ఘాజీ అబూ సైఫుల్లా అనే బిరుదును ఇచ్చింది. అయితే, ఇటీవల ఆ సంస్థ అతన్ని అప్రమత్తం చేసిందని.. అతని కార్యకలాపాలను పరిమితం చేయాలని కూడా సూచించిందని సమాచారం.. అంతేకాకుండా అతనికి భద్రత కూడా కల్పించారు.. కానీ అతను మట్లి పట్టణంలోని తన ఇంటి నుండి బయటకు అడుగు పెట్టగానే.. కొందరు వ్యక్తులు అతని తల, ఛాతీపై కాల్చి హతమార్చారు..రాంపూర్ %జ్రాఖీ% శిబిరంపై దాడి%ౌ% 2001లో, ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్‌లోని %జ్రాఖీ% గ్రూప్ సెంటర్‌పై ఉగ్రవాద దాడికి రజావుల్లా నిజామాని ప్లాన్ చేశాడు. ఈ దాడిలో, ఉగ్రవాదులు కాల్పులు జరిపారు.. ఇందులో ఏడుగురు సైనికులు అమరులయ్యారు. తరువాత, ఈ దాడి ప్రణాళికకు సంబంధించి దర్యాప్తు సంస్థలు ముందుకు తెచ్చిన పేర్లలో అబూ సైఫుల్లా అగ్రస్థానంలో ఉన్నాడు. బెంగళూరులో వరుస పేలుళ్లు.. 2005లో బెంగళూరులో జరిగిన వరుస పేలుళ్లకు కూడా అబూ సైఫుల్లా కుట్ర పన్నాడు. ఈ పేలుళ్లతో బెంగళూరు నగరం దద్దరిల్లింది. ఐటీ కంపెనీలు, ప్రభుత్వ సంస్థలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిగింది. నాగ్‌పూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. 2006 సంవత్సరంలో, నాగ్‌పూర్‌లోని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని పెద్ద దాడికి ప్రయత్నించారు. భద్రతా దళాలు దాడి చేసిన వారిని సకాలంలో హతమార్చినప్పటికీ, ఈ దాడి వెనుక కూడా అబూ సైఫుల్లా సూత్రధారి అని దర్యాప్తులో స్పష్టమైంది.

# తక్కువ ఖర్చు.. ఎక్కువ లాభం.. లక్షాధికారులను చేసే 7 వ్యాపారాలు

%దీబంఅవం ×ఙు%: నేటి డిజిటల్ యుగంలో బ్లాగింగ్ ఒక శక్తివంతమైన కెరీర్ ఎంపికగా మారింది. మీరు మీ జీవనశైలి, ఆహారం, ఫిట్‌నెస్ లేదా ఏదైనా అభిరుచికి సంబంధించిన బ్లాగును ప్రారంభించి వీడియోలను తయారు చేసి ఇన్‌స్టాగ్రామ్ లేదా యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేయవచ్చు..నేటి మహిళలు ఇంటి పని చేయడమే కాకుండా తమంతట తాముగా సంపాదించుకోవాలని కూడా కోరుకుంటారు. ఆమె తన సొంత నిర్ణయాలు తీసుకునేలా ఆర్థికంగా బలంగా ఉండాలని కోరుకుంటుంది. నేటి యుగంలో ఇంట్లో కూర్చొని కూడా అనేక రకాల చిన్న వ్యాపారాలను ప్రారంభించవచ్చు. అటువంటి వ్యాపారంలో ఎక్కువ డబ్బు పెట్టుబడి పెట్టవలసిన అవసరం లేదు. ఇంటి పనులతో పాటు దీన్ని సులభంగా చేయవచ్చు. వంట, కుట్టుపని, రాయడం, ఆన్‌లైన్ పని వంటి అనేక ఎంపికలు ఉన్నాయి. వీటి ద్వారా మహిళలు ఇంటి నుండి సులభంగా సంపాదించవచ్చు. ఇది వారి ఇంటి బాధ్యతలను నెరవేర్చడంతో పాటు వారి ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేసుకోవడానికి వారికి అవకాశాన్ని ఇస్తుంది.

ఇటువంటి వ్యాపారం ద్వారా మహిళలు డబ్బు సంపాదించడమే కాకుండా వారి నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవచ్చు. మీరు ఇంటి నుండి ప్రారంభించగల కొన్ని సులభమైన, తక్కువ ఖర్చుతో కూడిన వ్యాపారాలు ఉన్నాయి.

1. వంటగది నుండి సంపాదించడం

మీకు వంట చేయడం అంటే ఇష్టమైతే, మీరు టిఫిన్ సర్వీస్, కేక్ బేకింగ్ లేదా ఇంట్లో తయారుచేసిన స్నాక్స్ వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు. మీరు దీన్ని మీ పరిచయస్తుల నుండి ఆర్డర్లు తీసుకోవడం ద్వారా ప్రారంభించవచ్చు. అలాగే తరువాత సోషల్ మీడియా ద్వారా విస్తరించవచ్చు.

2. బోటిక్, కస్టమ్ టైలరింగ్

మీకు కుట్టుపని, ఎంబ్రాయిడరీ తెలిస్తే ఇంటి నుండే ఒక చిన్న బోటిక్ సెటప్ ప్రారంభించవచ్చు. మీరు డిజైనర్ బ్లౌజులు, కుర్తీలు లేదా పిల్లల బట్టలు కుట్టడం ద్వారా మంచి డబ్బు సంపాదించవచ్చు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు మీ డిజైన్‌లను ప్రచారం చేయడంలో సహాయపడతాయి.

3. ఫ్రీలాన్సింగ్, కంటెంట్ రైటింగ్

మీరు రాయడం ఇష్టపడితే కంటెంట్ రైటింగ్ లేదా ఫ్రీలాన్సింగ్ మీకు ఒక సువర్ణావకాశం. మీరు వెబ్‌సైట్‌లు, బ్లాగులు, సోషల్ మీడియా కోసం వ్యాసాలు, కథలు లేదా కవితలు రాసి ఇంట్లో కూర్చొని క్లయింట్ల నుండి డబ్బు సంపాదించవచ్చు.

4. ట్యూషన్, కోచింగ్ తరగతులు

మీరు చదువులో మంచివారైతే ఇంట్లో పిల్లలకు ట్యూషన్ చెప్పడం ద్వారా కూడా డబ్బు సంపాదించవచ్చు. మీరు కళ, చేతిపనులు, నృత్యం లేదా సంగీతం వంటి కార్యకలాపాలను కూడా నేర్పించవచ్చు.



5. ఇంటీరియర్ డెకరేషన్‌లో మీ చేతిని ప్రయత్నించండి

ఇళ్లను అలంకరించడానికి ఇష్టపడే మహిళలు ఇంటీరియర్ డిజైనింగ్‌ను ఒక వృత్తిగా మార్చుకోవచ్చు. మీరు మీ పని చిత్రాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ద్వారా క్లయింట్లను ఆకర్షించవచ్చు.

6. ధూపపు స్టిక్స్, సేంద్రీయ ఉత్పత్తులు

మీరు ఇంట్లో ఎండిన పువ్వులతో సేంద్రీయ ధూపం కర్రలు, అగరబత్తి లేదా మట్టి దీపాలను తయారు చేసి అమ్మవచ్చు. ఇది సాంప్రదాయకమైన కానీ నిరంతరం డిమాండ్ ఉన్న వ్యాపారం.

7. బ్యూటీ పార్లర్ తెరవండి

మీరు బ్యూటీ కోర్సు చేసి ఉంటే ఇంట్లోనే బ్యూటీ పార్లర్ తెరిచి క్రమం తప్పకుండా ఆదాయం సంపాదించవచ్చు. ఫేషియల్, వ్యాక్సింగ్, మేకప్ వంటి సేవలకు ఎల్లప్పుడూ డిమాండ్ ఉంటుంది.

8. బ్లాగింగ్, సోషల్ మీడియా

నేటి డిజిటల్ యుగంలో బ్లాగింగ్ ఒక శక్తివంతమైన కెరీర్ ఎంపికగా మారింది. మీరు మీ జీవనశైలి, ఆహారం, ఫిట్‌నెస్ లేదా ఏదైనా అభిరుచికి సంబంధించిన బ్లాగును ప్రారంభించి వీడియోలను తయారు చేసి ఇన్‌స్టాగ్రామ్ లేదా యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేయవచ్చు. మీ అనుచరులు పెరిగేకొద్దీ, మీకు బ్రాండ్ల నుండి ఆఫర్లు రావడం ప్రారంభమవుతుంది.

# ఆర్థిక రంగంలో జోష్.. రిలయన్స్ నిప్పన్, ముత్తూట్ ఫైనాన్స్ దూకుడు

త ఆర్థిక సంవత్సరం (2024-25) భారతీయ ఆర్థిక రంగానికి ఉత్సాహాన్నిచ్చింది. ముఖ్యంగా బీమా నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ రంగాలు అద్భుతమైన పనితీరు కనబరిచాయి. రిలయన్స్ నిప్పన్ లైఫ్ ఇన్సూరెన్స్ నిలకడైన లాభాలతో దూసుకుపోగా, ముత్తూట్ ఫైనాన్స్ రికార్డు స్థాయి రుణ వృద్ధిని నమోదు చేసింది. ఈ రెండు దిగ్గజ సంస్థలు వినియోగదారుల ప్రాధాన్యత, సమర్థవంతమైన నిర్వహణతో ఎలా రాణించాయో తెలుసుకుందాం.ఆర్థిక సంవత్సరం 2024-25 పలు ఆర్థిక సంస్థలకు కలిసొచ్చింది. ముఖ్యంగా రిలయన్స్ నిప్పన్ లైఫ్ ఇన్సూరెన్స్ (ఆర్ఎన్ఎల్ఐసీ), ముత్తూట్ ఫైనాన్స్ లాభాల్లో దూకుడు చూపించాయి. వినియోగదారులపై దృష్టి సారించడం, సమర్థవంతమైన నిర్వహణతో ఈ సంస్థలు నిలకడైన ఫలితాలు నమోదు చేశాయి. ఆర్థిక సంవత్సరం 2024-25 అనేక ఆర్థిక సంస్థలకు సానుకూల ఫలితాలను అందించింది. వినియోగదారుల ప్రాధాన్యం, సమర్థవంతమైన నిర్వహణ ఈ సంస్థల విజయానికి బాటలు వేశాయి.

ఆర్ఎన్ఎల్ఐసీ గడచిన ఆర్థిక సంవత్సరంలోనూ స్థిరమైన వృద్ధిని కనబరిచింది. పన్నులకు ముందు లాభం ఏకంగా 25 శాతం పెరిగి రూ. 247 కోట్లకు చేరుకోవడం విశేషం. అంతకుముందు ఏడాది ఈ మొత్తం రూ. 198 కోట్లుగా ఉంది. కంపెనీ నిర్వహిస్తున్న ఆస్తుల విలువ 9 శాతం వృద్ధితో రూ. 38,725 కోట్లకు పెరిగింది. కొత్త ప్రీమియంల ద్వారా రూ. 1,245 కోట్లు రాగా, మొత్తం ప్రీమియం ఆదాయం రూ. 5,711 కోట్లుగా నమోదైంది. నిబంధనలకు అనుగుణంగా ఉండాల్సిన దానికంటే మెరుగ్గా సాల్వెన్సీ నిష్పత్తి 235 శాతంగా ఉండటం కంపెనీ ఆర్థిక బలానికి నిదర్శనం. వినియోగదారులకు సేవ చేయడంలోనూ ఆర్ఎన్ఎల్ఐసీ ముందుంది. క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి 98.9 శాతంగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 5.4 లక్షల మంది వినియోగదారులకు రూ. 3,523 కోట్ల ప్రయోజనాలను చెల్లించింది. ఇది అంతకుముందు సంవత్సరం కంటే 8 శాతం అధికం. పాలసీదారులకు ప్రోత్సాహకంగా రూ. 351 కోట్ల బోనస్‌ను పంపిణీ చేసింది.

ముత్తూట్ ఫైనాన్స్ సైతం 2024-25 ఆర్థిక సంవత్సరంలో అద్భుతమైన ఫలితాలు సాధించింది. కంపెనీ మొత్తం రుణాల నిర్వహణ (ఏయూఎం) రికార్డు స్థాయిలో రూ. 1,22,181 కోట్లకు చేరుకుంది. ఇది గత ఏడాదితో పోలిస్తే ఏకంగా 37 శాతం వృద్ధిని సూచిస్తోంది. సంస్థ ఏకీకృత నికర లాభం కూడా 20 శాతం పెరిగి రూ. 5,352 కోట్లకు చేరింది. బంగారు రుణాల విభాగంలోనూ ముత్తూట్ ఫైనాన్స్ తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఈ విభాగంలో రుణాల నిర్వహణ రూ. 1,02,956 కోట్లకు చేరుకుంది. వాటాదారులకు సైతం ముత్తూట్ ఫైనాన్స్ భారీగా డివిడెండ్ ప్రకటించింది. ఒక్కో షేరుపై రూ. 26 డివిడెండ్ ఇవ్వనుంది. గత ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా 850 కొత్త శాఖలను ప్రారంభించడం సంస్థ విస్తరణకు నిదర్శనం. అంతర్జాతీయంగానూ ముత్తూట్ ఫైనాన్స్‌కు గుర్తింపు లభించింది. ఎస్%ఇ%పి గ్లోబల్, మూడీస్ సంస్థలు ముత్తూట్ ఫైనాన్స్ రేటింగ్‌ను పెంచాయి.

పేజ్ ఇండస్ట్రీస్ కూడా 2024-25 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో మంచి ఫలితాలు నమోదు చేసింది. అమ్మకాలు 8.5 శాతం పెరిగి 49.2 మిలియన్ యూనిట్లకు చేరుకున్నాయి. ఆదాయం 10.6 శాతం వృద్ధితో రూ. 10,981 మిలియన్లుగా నమోదైంది.

# ఆ దేశంలో కేవలం 2% హిందువులు మాత్రమే..

# నేటికీ రోజూ రామాయణం పారాయణం..

ముస్లిం మెజారిటీ దేశంలో .. హిందూ పండగలు ఘనంగా జరుపుకుంటారు. ఆ దేశంలోని మొత్తం జనాభాలో దాదాపు 87% మంది ముస్లిం మూలాలున్నాయి. ఈ దేశంలో కేవలం 2% మంది హిందువులు మాత్రమే ఉన్నారు. అయినా సరే అక్కడ రామ్ లీలాను, దీపావళిని ఘనంగా జరుపుకుంటారు. రాముడు, సీత, హనుమంతుడు, శివుడు హిందూ దేవుళ్ళు కనిపిస్తారు. అంతేకాదు ప్రపంచం నలుమూలల నుంచి ప్రజలు ఇక్కడ జరిగే రామాయణ ప్రదర్శనను చూడటానికి వస్తారు. ఇప్పటికే రామాయణ ప్రదర్శనను గిన్నిస్ పుస్తకంలో నమోదు చేయబడింది. ఈ రోజు అది ఏ దేశమో తెలుసుకుందాం..
ప్రపంచంలోని దేశాల్లోని అనేక ముస్లింలు దేశాలున్నాయి. అదే విధంగా ఆ ముస్లింల దేశంకి కేవలం (2%) రెండు శాతం ముస్లిం జనాభా ఉన్నారు. అయితే అక్కడ ఇప్పటికీ రామ భక్తులు ఉన్నారు. అక్కడ రోజూ రామాయణం ప్రదర్శిస్తారు. దీపావళి పండగను కూడా జరుపుకుంటారు. ఈ రోజు ఆ దేశం ఎక్కడ ఉంది? సంస్కృతి వారసత్వం సంపదగా హిందూ రామాయాణం ఎలా మారింది తెలుసుకుందాం..
ఈ దేశం ఇండోనేషియా. ఇది ప్రపంచంలో మూడవ అతిపెద్ద ముస్లిం జనాభా కలిగిన దేశం. అయినప్పటికీ.. ఇక్కడ కొంతమంది ప్రజలు హిందూ మతాన్ని అనుసరిస్తారు. దాదాపు 87 శాతం ముస్లిం జనాభా ఉన్న ఈ దేశంలో రామాయణ బ్యాలెట్ ప్రదర్శనలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. నేటికీ ఇక్కడ హిందూ వేల ఆలయాలు ఉన్నాయి.
ఆ దేశం ఇండోనేషియా. ఇది ముస్లిం దేశం. అయినప్పటికీ ఇక్కడ ప్రతిరోజూ రామాయణం బాలెట్ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఇండోనేషియాలో.. రామ్ లీలా సాంస్కృతిక వారసత్వంగా కనిపిస్తుంది. ఇక్కడ దీపావళి పండగను కూడా ఎంతో వైభవంగా జరుపుకుంటారు. ముఖ్యంగా ఇండోనేషియాలోని బాలి ద్వీపంలో.. రామ్ లీలా కార్యక్రమాన్ని ఎంత వైభవంగా జరుపుకుంటారంటే.. వీధుల్లో జరుపుకునే పండుగను చూడటానికి ఒక అందమైన దృశ్యంగా ఉంటుంది.ఇక్కడి ముస్లిం కళాకారులు రాముడు, సీత, హనుమంతుడి పాత్రలకు ప్రాణం పోస్తారు. ఈ దేశం మొత్తం రామలీల జరుపుకుంటుంది. దీపావళి కూడా ఇక్కడ జరుపుకుంటారు. దీపావళి సమయంలో ఇక్కడ జరిగే ఆడంబరం మరియు ప్రదర్శన చూడటానికి చాలా అందంగా ఉంటుంది.
ఇండోనేషియాలోని జావా ద్వీపంలోని ప్రంబనన్ హిందూ ఆలయ సముదాయం రామాయణ చిత్రణలకు ప్రసిద్ధి చెందింది. రామాయణం చూడటానికి భారతీయులు లేదా స్థానికులు మాత్రమే కాదు ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు ఇక్కడికి వస్తారు. ఇక్కడ ఇండోనేషియా నుంచి వచ్చిన కళాకారులు, ముస్లింలు రామ-సీత పాత్రలను, రామాయణంలోని వివిధ పాత్రలను అద్భుతంగా ప్రదర్శిస్తారు. రామాయణాన్ని శ్రీ వాల్మీకి మహర్షి రచించినప్పటికీ.. రామాయణంకి చెందిన 300 కంటే ఎక్కువ వెర్షన్లు ఉన్నాయి. నగరంలో జరిగే రామాయణ ప్రదర్శనను రామకీన్ అంటారు. రామకీన్ అనేది పూర్తిగా రామాయణం ఆధారంగా రూపొందించబడిన ఒక రకమైన నృత్య నాటకం. అయితే ఇందులో రామాయణంలోని పాత్రల పేర్లు కొద్దిగా మార్చబడ్డాయి.
క్కడి ఆలయ థియేటర్‌లో ప్రతిరోజూ రామాయణం ప్రదర్శించబడుతుంది. రామాయణ






నృత్య నాటకం.. అంటే రామాయణ బ్యాలెట్ 1971 లో ఇక్కడ ప్రారంభించబడింది. ఈ సంప్రదాయం నేటికీ కొనసాగుతోంది. దీని పేరు ప్రపంచంలోనే అతి ఎక్కువ కాలం నడిచిన నృత్య నాటకంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదు చేయబడింది.

నేటికీ ఇక్కడ వేల ఆలయాలు ఉన్నాయి.ాలి, పశ్చిమ పాపువా, సులవేసి, సుమత్రాలలో దీపావళి పండగను గొప్పగా జరుపుకుంటారు. అదేవిధంగా ఇండోనేషియాలో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల ఆలయాలు కూడా ఉన్నాయి. ఇక్కడ ప్రతి ప్రాంతంలో ఒక హిందూ దేవాలయం ఉంది. ఇండోనేషియాలోని దేవాలయాలు దక్షిణ భారతదేశంలోని దేవాలయాల తరహాలో నిర్మించబడ్డాయి. ఇక్కడ దాదాపు ఒకటిన్నర వేల ఆలయాలు ఉన్నాయని చెబుతారు. ఈ దేశంలోని అనేక ప్రాంతాల్లో రామాయణం సంగ్రహావలోకనం కనిపిస్తుంది. ప్రతిచోటా హిందూ మతంలోని ముఖ్యమైన సీతా రాములు కనిపిస్తారు. అది రాతి శిల్పాలలో అయినా లేదా రామాయణంలో అయినా.

# భారత్-పాకిస్తాన్ కాల్పుల విరమణకు చివరి రోజు.. భారత ఆర్మీ సంచలన ప్రకటన!



భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ నేటితో ముగుస్తుందా? మే 14న జరిగిన %ణ+మీా% స్థాయి చర్చల్లో కాల్పుల విరమణను మే 18 వరకు పొడిగించేందుకు ఒప్పందం జరిగిందా? ఈ రోజు మళ్ళీ రెండు దేశాల డీజీఎంఓల మధ్య సమావేశం జరుగుతుందా? ఈ ప్రశ్నలకు సమాధానంగా భారత సైన్యం నుండి సంచలన ప్రకటన వెలువడింది.భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ నేటితో ముగుస్తుందా? మే 14న జరిగిన %ణ+మీా% స్థాయి చర్చల్లో కాల్పుల విరమణను మే 18 వరకు పొడిగించేందుకు ఒప్పందం జరిగిందా? ఈ రోజు మళ్ళీ రెండు దేశాల డీజీఎంఓల మధ్య సమావేశం జరుగుతుందా? ఈ ప్రశ్నలకు సమాధానంగా భారత సైన్యం నుండి సంచలన ప్రకటన వెలువడింది.భారత్-పాకిస్తాన్ కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించిన వార్తలపై భారత సైన్యం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈరోజు ఆదివారం డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (%ణ+మీా%) స్థాయి చర్చలు జరగవని భారత సైన్యం స్పష్టం చేసింది. మే 12న %ణ+మీా% చర్చించిన కాల్పుల విరమణ కొనసాగింపు విషయానికొస్తే, దానికి గడువు తేదీ లేదని తేల్చి చెప్పింది. భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఈరోజు ముగియబోతోందని కొన్ని మీడియాలో వార్తలు వచ్చాయని ఆర్మీ తెలిపింది. ఈ వార్త తర్వాత, చాలా మందిలో గందరగోళం నెలకొంది. ఈ ఊహాగానాలపై భారత సైన్యం స్పష్టమైన ప్రకటన విడుదల చేసింది. భారత్-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ముగిసిన వార్త పూర్తిగా అబద్ధమని పేర్కొంది. భారత ఆర్మీ ప్రకారం, కొన్ని మీడియా సంస్థలు కూడా ఈరోజు %ణ+మీా% స్థాయి చర్చలు జరగనున్నాయని చెబుతున్నాయి. దీనిపై, ఈ రోజు %ణ+మీా% స్థాయి చర్చలు జరగలేదని సైన్యం తెలిపింది. మే 12న భారత్-పాకిస్తాన్ %ణ+మీా%ల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ముగింపు తేదీని నిర్ణయించలేదని సైన్యం స్పష్టం చేసింది. అంటే, ఇది నిరవధికంగా కొనసాగుతుంది.ఇదిలావుంటే, పాకిస్తాన్ ఉప ప్రధాన మంత్రి ఇషాక్ దార్ ఇటీవల సెనేట్‌కు మాట్లాడుతూ, మే 14న భారత్-పాకిస్తాన్ డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (%ణ+మీా%) మధ్య హాట్‌లైన్‌లో సంభాషణ జరిగిందని, దీనిలో కాల్పుల విరమణను పొడిగించడానికి ఒక ఒప్పందం కుదిరిందని చెప్పారు. మే 10న తొలిసారిగా రెండు దేశాల డీజీఎంఓల మధ్య హాట్‌లైన్‌లో సంభాషణ జరిగిందని, కాల్పుల విరమణను మే 12 వరకు పొడిగించామని ఆయన అన్నారు. మే 12న మళ్లీ చర్చలు జరిగి, మే 14 వరకు పొడిగించామని ఆయన అన్నారు. మే 14న జరిగిన చర్చలలో, కాల్పుల విరమణను మే 18 వరకు పొడిగించాలని ఒక ఒప్పందం కుదిరిందని పాక్ తెలిపింది.భారతదేశం-పాకిస్తాన్ మధ్య చాలా కాలంగా ఉన్న సింధు జల ఒప్పంద వివాదాన్ని పరిష్కరించకపోతే, కాల్పుల విరమణ ఒప్పందం ప్రమాదంలో పడవచ్చని ఉప ప్రధాన మంత్రి ఇషాక్ దార్ ఒక ఇంటర్వ్యూలో అన్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్, 1960 సింధు జల ఒప్పందాన్ని నిలిపివేయాలని భారతదేశం తీసుకున్న నిర్ణయాన్ని రెచ్చగొట్టే చర్యగా అభివర్ణించారు. ఈ సమస్యను పరిష్కరించకపోతే, దానిని యుద్ధ చట్టంగా పరిగణించవచ్చని పాక్ ఉప ప్రధాని అన్నారు.ప్రపంచ స్థాయిలో ఉగ్రవాద సమస్యపై పాకిస్తాన్ బహిర్గతమైంది. అందువల్ల, దాంతో పాకిస్తాన్‌పై ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. వ్యూహాత్మక చర్య తీసుకుంటూ, పాకిస్తాన్ అకస్మాత్తుగా కాల్పుల విరమణను ప్రకటించింది. ఈ నిర్ణయం పాకిస్తాన్ ప్రస్తుతం మరొక బహిరంగ యుద్ధాన్ని నివారించాలని కోరుకుంటుందని సూచిస్తుంది. ముఖ్యంగా దాని అంతర్గత పరిస్థితి కూడా అస్థిరంగా ఉంది. మరోవైపు బలుచిస్తాన్ రూపంలో అంతర్గత వేర్పాటువాదం ఊపందుకుంది. మరోవైపు, ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ ఏవిధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని.. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని పలు ఆధారాల ద్వారా ప్రపంచదేశాలకు ఈ ఏడు బృందాలు వివరించనున్నాయి.భారత, పాకిస్థాన్ దేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో)ల మధ్య ప్రస్తుతం ఎలాంటి చర్చలు ఖరారు కాలేదని భారత సైన్యం ఆదివారం స్పష్టం చేసింది. సరిహద్దుల్లో ఘర్షణలు నిలిపివేయాలని మే 12న ఇరుదేశాల డీజీఎంవోల మధ్య జరిగిన చర్చల్లో తీసుకున్న నిర్ణయానికి ఎలాంటి ఎక్స్ పైరీ డేట్ (తుది గడువు) లేదని కూడా సైన్యం తేల్చి చెప్పింది. ఆ ఒప్పందం యథాతథంగా కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం మే 18తో ముగిసిపోనుందంటూ కొన్ని మీడియా మాధ్యమాల్లో వచ్చిన కథనాల నేపథ్యంలో ఈ వివరణ ప్రాధాన్యత సంతరించుకుంది."ఈరోజు డీజీఎంవోల మధ్య ఎలాంటి చర్చలు జరగడం లేదు. మే 12న డీజీఎంవోల మధ్య జరిగిన చర్చల్లో అంగీకరించిన విధంగా ఘర్షణల నిలిపివేత కొనసాగింపునకు సంబంధించి ఎలాంటి గడువు తేదీ లేదు" అని భారత ఆర్మీకి చెందిన ఒక అధికారి వెల్లడించారు.మే 12న జరిగిన చర్చల్లో, ఇరు పక్షాలు కాల్పులు జరపకూడదని, ఎలాంటి దూకుడు చర్యలకు పాల్పడకూడదనే నిబద్ధతను కొనసాగించాలని అంగీకరించాయి. సరిహద్దులు, ఫార్వర్డ్ ఏరియాల్లో బలగాలను తక్షణమే తగ్గించుకోవడానికి కూడా రెండు దేశాలు సమ్మతించాయి. మే 10న పాకిస్థాన్ డీజీఎంవో, భారత డీజీఎంవో లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్‌కు ఫోన్ చేసి, ఘర్షణలు నిలిపివేయాలని సూచించిన తర్వాతే ఈ కాల్పుల విరమణ, సైనిక చర్యల నిలిపివేత ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ మే 11న జరిగిన ఒక సంయుక్త మీడియా సమావేశంలో ప్రస్తావించారు. తమ మధ్య జరిగిన సంభాషణలో పాకిస్థాన్ ఆర్మీ అధికారి "మనం ఘర్షణలు ఆపేద్దాం" అని ప్రతిపాదించినట్లు ఆయన తెలిపారు.గత నెలలో జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనకు ప్రతిస్పందనగా, భారత్ మే 7న 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్ మరియు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద సంబంధిత స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. ఈ పరిణామాల నేపథ్యంలోనే డీజీఎంవోల మధ్య చర్చలు, కాల్పుల విరమణ ఒప్పందం జరిగాయి.